www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
21- 7 - 2024
సంపుటి : 20 సంచిక : 311
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

- అత్యతంత సుందరగా ఆలయ అలంకరణ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- సిసి కెమెరాల ఏర్పాటు..పటిష్ట బందోబస్తు



**హైదరాబాద్:** ఆదివారం జరగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి ---2---

## మాటిమాటికి పరీక్షల వాయిదా
# మంచిదికాదు



### టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం

- నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు
- అధికారంలోకి వచ్చిన వెంటనే నోటిఫికేషన్స్ ఇచ్చాం
- సివిల్స్ అందుకునే వారి కోసం చేయూత
- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ప్రారంభం
- సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా
- ఇకనుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్
- డిసెంబర్ కల్లా అపాయింట్‌మెంట్లు
- నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడ మే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించా మన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరపున సాయం చేస్తున్నాం. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది. నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేదైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా.. వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ➤ 2 లో..

# అధికారులు అలర్ట్‌గా ఉండాలి

### వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు



- భారీ వర్షాలతో కృష్ణ, గోదావరి నదుల్లో వరద ఉధృతి
- ప్రాజెక్టులకు భారీగా వచ్చి చేరుతున్న నీరు
- పలు ప్రాంతాల్లో సింగరేణి బోగ్గు ఉత్పత్తికి అంతరాయం
- పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం

**హైదరాబాద్:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం తీరం వైపునకు కదులుతోంది. పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రకృతమైందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఒడిశా- ఛత్తీస్ గఢ్ మధ్య ➤ మిగతా 2వ పేజిలో..

# మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

- రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడు జరుగుతోంది
- నిరుద్యోగ హామిలను తుంగలో తొక్కారు
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం



*మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయ పెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు.*

**హైదరాబాద్:** కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగు తానని చెప్పారు. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపాం. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని.. స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని ఆయనకు వివరించాం. ప్రొటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివరించాం అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారాస అండగా అండగా ఉంటుందని.. ➤ 2వ పేజిలో..

## నిరుద్యోగ భృతిపై మోసం

### జాబ్ క్యాలెండర్ ఊసే లేదు - యువమోర్చా ధర్నాలో కిషన్ రెడ్డి



**హైదరాబాద్:** నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రజా ➤ 2 లో..

## 23 నుంచి బడ్జెట్ సమావేశాలకు ప్రారంభం

### అధికారులతో సిఎస్ శాంతికుమారి సమీక్ష



**హైదరాబాద్:** ఈ నెల 23 నుంచి బడ్జెట్ సమావేశాలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ సీఎస్ శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు లేవనెత్తే అన్ని ప్రశ్నలకు త్వరితగతి న పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని అధికారులకు తెలిపారు. బ్జడెట్ సెషన్‌లో గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ➤ 2 లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను హాజరు పర్చండి
- నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టుఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని ➤ 2 లో..

# పెరగని జీతం... ఎదుగులేని జీవితం



- సకాలంలో అందని వేతనాలు
- గొర్రెతోక బెత్తెడులా జీతం
- పీఆర్సీ జీవో జారీ ఉత్తదే
- సాంస్కృతిక సారథి కళాకారుల ఆవేదన

**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం):** తెలంగాణ సాధన కోసం పాటలు రాశాం గొంతెత్తి పాడాం. కాళ్లకు గజ్జ కట్టి ఆడాం. తెలంగాణ వచ్చాక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేందుకు ఆడిపాడుతున్నాం. గొర్రె తోక బెత్తెడు లాంటి జీతం. ఎదుగు బొదుగు లేని జీవితం. పేరుకే ఉద్యోగులం.. కానీ నిరాశ నిస్పృహలతో కాలం వెల్లదీస్తున్నామంటూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా వారేమన్నారంటే.. మాకు మూడు నెలలుగా వేతనాలు రాలేదు. మరో పది రోజులు గడిస్తే నాలుగు నెలలు అవుతుంది. మేము ఉద్యోగులమో కాదో మాకే అర్థం కావడం లేదు. ప్రభుత్వం మాకు నెలకు రూ. 24,514లు వేతనం ప్రకటించింది. టీఏ, డీఏలు, ఇతర అలవెన్సులేవీ ఇవ్వడం లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారానికి వెళ్ళినప్పుడు మాకంటూ సౌండ్ సిస్టం ఉండదు. ఎవరో ఏర్పాటు చేస్తే మేము ఆడి పాడాలి. కనీస గౌరవం ఉండదు. అనారోగ్యమో, ప్రమాదంతోనో చనిపోతే ప్రభుత్వం నుంచి రూపాయి అందదు. కళాకారులమే చందాలు వసూలు చేసి సాయం అందించిన సందర్భాలున్నాయి. జీతం తప్ప ఇతర ప్రయోజనాలేవి అందడం లేదు. ప్రభుత్వం మాకు నెలకు రూ. 24514 లు గుత్తకు మాట్లాడుకున్నట్లు ఉందని కళాకారులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. పీఆర్సీ కోసం జీవో ఇస్తామని రెండేళ్ల క్రితం అప్పటి మంత్రి శ్రీనివాస్ గౌడ్ రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకటించి చప్పట్లు కొట్టించుకున్నారే గానీ అదేది ఆచరణకు నోచుకోలేదని కొందరు కళాకారులు తెలిపారు. కళాకారులు అంతా పేదలమే ఉన్నాం.. ➤ మిగతా 2వ పేజిలో..

## 'కగార్ ఆపరేషన్'ను
# ఓడిద్దాం

- జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు జరుపుదాం
- మావోయిస్టుపార్టీ బికెఏఎస్ఆర్ కమిటీ పిలుపు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** ప్రజలపై కొనసాగుతున్న విప్లవ ప్రతిఘాతుక కగార్ ఆపరేషన్‌ని ప్రజా ఉద్యమాల ద్వారా ఓడిద్దామని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు (బికెఏఎస్ఆర్) డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పిలుపునిచ్చారు. ఆ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. జూలై 28 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు మావోయిస్టు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుందామని ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో నక్సల్బరీ సాయుధ రైతాంగ తిరుగుబాటు మొదలుకొని నేటివరకు నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం 50 ఏళ్ళుగా ప్రజాయుద్ధం కొనసాగుతోందని, ఈ ఉద్యమంలో కీలక నాయకులు కామ్రేడ్ చారుమజుందార్ (1972) కామ్రేడ్ కనాయ్ చట్టర్జీ (1982) అమరులైనారని, వీరి నేతృత్వంలో విప్లవోద్యమం పురోగమిస్తూ, అనేక మంది ప్రజలు ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. గత ఏడాది 194 ➤ మిగతా 2వ పేజిలో..

## పర్యాటక ప్రాంతాలను గుర్తించాలి



- ప్రజలు వెళ్లేలాగా ప్రమోట్ చేయాలి
- పర్యాటక ఆదాయంపైనా దృష్టి పెట్టాలి
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సూచన

**హైదరాబాద్:** రాష్ట్రంలో అదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ వంటి జిల్లాల్లో పచ్చని, దట్టమైన అడవులు.. జలపాతాలు ఉన్నాయి. వాటిని గుర్తించి ఐటీ ఉద్యోగులు, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించి ఆదాయాన్ని పెంచుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఆయన సచివాలయంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పర్యాటక, సాంస్కృతిక, క్రీడా, ఎన్సీసీపై బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. సాంస్కృతిక సారధి కళాకారులు గత ఏడు నెలలుగా ఏ విధులు నిర్వహిస్తున్నారని డిప్యూటీ సీఎం ఆరా తీశారు. ➤ మిగతా 2వ పేజిలో..



నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం | తెలంగాణ
21 . 7 . 2024
www.ninadam.co.in

# పెరగని జీతం.. ఎదుగులేని జీవితం

ఎదుగు బొదుగు లేని జీతంతో తమ జీవితాలు మారేది ఎప్పుడన్నారు.

**పదేళ్లయినా పెరగని వేతనం...** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సాంస్కృతిక కళాకారులకు గుర్తింపును, ఉపాధిని కల్పించేందుకు గత ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక సారథిని 2014 సెప్టెంబరు 30న ఏర్పాటు చేసింది. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన 583 మంది కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించింది. వీరిలో కొంతమంది మృతిచెందగా, మరి కొంత మందిని వివిధ కారణాలతో తొలగించారు. ఇదిలా ఉంటే సాంస్కృతిక సారథి కళాకారులు బృందాలుగా ఏర్పడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సాంఘిక దురాచారాలు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. అయితే దశాబ్ద కాలం గడుస్తున్నా వీరికి వేతనాలు పెరగలేదు. ఏప్రిల్ నుంచి జీతాలు చెల్లించక ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకులు, ఇతర ప్రైవేటు రుణాల నెలసరి వాయిదాలు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నది. పిల్లల స్కూలు ఫీజులు, నిత్యావసర సరుకులు, కుటుంబాల పోషణకు అప్పులు చేయాల్సి వస్తుందని కళాకారులు తెలిపారు. ఇక అనారోగ్యం ఏర్పడితే ఆర్థిక ఇబ్బందులతో సతమవుతూ దిక్కుతోచకుండా ఉన్నామని కళాకారులు తెలిపారు. తమకు ఉద్యోగ భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పరిస్థితి ఎలా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమ పట్ల ఆదరణ చూపి తమ ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని కోరారు. ప్రతి నెల సకాలంలో వేతనాలు ఇవ్వాలని కోరారు.

# నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.తెలంగాణ దశాబ్ది బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10 శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజ నర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జిమండి నల్లపోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహా కాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహాకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని నిర్వాహకులు ఆహ్వానించారు. మహాకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ శుక్రవారం తెలిపారు. సుమారు 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 400 సీసీ కెమెరాలతో పాటు మహాకాళి ఠాణాలో ప్రత్యేక జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు గ్రేటర్ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆది, సోమవారాల్లో 24 డిపోల నుంచి సికింద్రాబాద్‌కు మొత్తం 175 బస్సులను నడుపుతున్నట్టు వెల్లడించింది. భక్తుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ – 99592 26147, జేబీఎస్ – 99592 26143, ఎంజీబీఎస్ – 99592 26130 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని వివరించారు.సికింద్రాబాద్‌లో ఈ నెల 21న బోనాల వేడుకల్లో పాల్గొనాలని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆహ్వానించారు.ఈ మేరకు ఆయన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో ప్రణీత్ రావు ఏ2గా, తిరుపతన్న ఏ3గా, భుజంగరావు ఏ4గా, రాధాకిషన్ రావు ఏ5గా ఉన్నారు. ఈ నలుగురు ఇటీవల దాఖలు చేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి క్రిమినల్ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. లాగే ఈ కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలులో ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు అయ్యింది. నాంపల్లి కోర్టులో పీటీ వారెంట్‌పై పోలీసులు రిమాండ్ చేశారు. యజమానిని కిడ్నాప్ చేసి క్రియా హెల్త్ కేర్ సంస్థలో కోట్ల విలువైన షేర్లను నలుగురు డైరెక్టర్ల మీదకు బలవంతంగా బదిలీ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు చెన్నుపాటి వేణుమాధవ్ ఫిర్యాదుతో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో రాధాకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై కేసు నమోదు అయ్యింది. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.

# మాటిమాటికి పరీక్షల వాయిదా మంచిదికాదు

డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్–2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చ్‌లోగా అన్ని శాఖలలో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామన్నారు. జూన్ 2 లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక పక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ తరపున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నాం. మరోవైపు, తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ వర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల విభాగం ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్శిటీలను పరిశీలించి.. స్కిల్ వర్శిటీ నమూనా ముసాయిదా తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఫార్మా, కన్‌స్ట్రక్షన్స్, బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్.. తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులు ప్రవేశపెడతారని అన్నారు. తొలి ఏడాది 2 వేల మందితో ప్రారంభించి క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారని వివరించారు.

# మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝులిపిస్తూ.. భయానక వాతావరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రకటనలు ఇచ్చారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కేసీఆర్ హయాంలో జారీ అయిన గ్రూప్–1, 2, 3 నోటిఫికేషన్లు రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేశామన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గవర్నర్‌కు చెప్పామని కేటీఆర్ తెలిపారు. మెగా డీఎస్సీ అని చెప్పారు కానీ వేయలేదు. నిరుద్యోగ భృతి 4 వేలు ఇవ్వలేదు. అన్నింటికి మించి సిటీ సెంట్రల్ లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను బయటకు ఈడ్చుకొచ్చి హింసించారు. ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ ఉన్న విద్యార్థులపై దాడులు చేసి అప్రజస్వామికంగా వ్యవహరించారని వివరించి చెప్పామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి.. కాంగ్రెస్ టికెట్‌పై పార్లమెంట్‌కు పోటీ చేశారు. మ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రోటోకాల్ విషయంలో జరుగుతన్న అగౌరవాన్ని కూడా వివరించాం. ఈ విషయంలో ప్రభుత్వానికి లేఖ రాస్తానని గవర్నర్ చెప్పారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా చూస్తానని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని గవర్నర్ చెప్పారు. ఇక్కడితో ఆగకుండా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండే పెద్దలను కలిసి కాంగ్రెస్ పార్టీ నిర్వాకాన్ని వివరిస్తాం. రాష్ట్రపతిని కూడా కలిసి చెబుతాం. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే వరకు, గ్రూప్–2, 3 పోస్టులు పెంచేదాకా, నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, నిరుద్యోగులకు అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని, కాలె వెంకటేశ్,గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఉన్నారు.

# అధికారులు అలర్ట్‌గా ఉండాలి

తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల తో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి పెరుగుతూ వస్తోంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాణహిత నది వరద ప్రమాద స్థాయిని దాటి ప్రవాహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గోదావరి వద్ద నీటమట్టం 30.5 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీరాంసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులుకాగా ప్రస్తుతం 1066 అడుగుల వరకు నీరు చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారా యి. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాం తంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. రెండ్రో జుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిం చారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపో యింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపు రంలో అత్యధికంగా 109 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్లలో 96.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, మహబూ బాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంన గర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 40 నుంచి 80 మి.మీ. వర్షపాతం నమోదైంది. వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాబోయే 18 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. ఉత్తర తెలంగాణా లోని 11 జిల్లాలలో ఈనెల 20 , 21 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. జూలై 20, 21 తేదీలలో 11 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి, కరీంనగర్, ములుగు, కొమురం భీం ఆసిఫాబాద్, మంచి ర్యాల, హన్మకొండ, జగిత్యాల, ఖమ్మం,కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ జిల్లాల కలెక్టర్లు ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలసి ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. ప్రధానంగా వాగుల వద్ద తగు బందోబస్తును ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ప్రవహించే వాగులను ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ 11 జిల్లాల కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏ విధమైన సహాయం కావాలన్న రాష్ట్ర రాజధానికి ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చునని ఆమె అన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాకలో బానరి రాజు అనే వ్యక్తి వాగులో చేపల వేటకు వెళ్లి గల్లంతైనట్లు తెలుస్తోంది. పడవల సహాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పలుచోట్ల పత్తి, వరి చేళ్లు మునిగిపోయాయి. వరంగల్, హన్మకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలో చెరువులు, కుంటలు వర్షపు నీటితో నిండిపోతున్నాయి. భారీ వర్షాలతో పెద్దపల్లి జిల్లా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. రామగుండం రీజియన్ లో నాలుగు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో రోజుకు 80 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి బ్రేక్ పడింది. మంచిర్యాలలోని ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులలో ఉత్పత్తి నిలిచిపోయింది. శ్రీరాంపూర్, ఇందారం, ఆర్కేపీ, మందమర్రి, ఖైరీగూడ గనుల్లోకి వర్షపు నీరు చేరడంతో 60వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి కి విఘాతం ఏర్పడింది.

# పర్యాటక ప్రాంతాలను గుర్తించాలి



కళాకారులను సమాజ అభివృద్ధికి పూర్తిగా వాడుకోవడం లేదు.. వారి సేవలు వినియోగించుకునేందుకు ఓ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో అనేక నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో వదిలేసింది.. ఫలితంగా వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం నిరుపయోగమైంది.. గతంలో ప్రారంభించి 90 శాతం పూర్తి చేసిన భవనాలను గుర్తించి నిర్మాణాలు పూర్తి చేయండి, మిగిలిన భవనాలు దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో క్రీడా మైదానాలు ఉన్నాయి.. వాటిని నిరుపయోగంగా ఉంచడం మూలంగా ఆక్రమణలు జరుగుతున్నాయి.. అధికారులు వెంటనే స్పందించి.. నిత్యం క్రీడలు నిర్వహించి? మైదానాలను ఉపయోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యార్థులకు క్రీడా మైదానాల్లో క్రీడలు నిర్వహించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొన్నిచోట్ల క్రీడా మైదానాలు ఆక్రమణలకు గురైనట్టుగా సమాచారం ఉంది.. వెంటనే ఆ విషయాలపై దృష్టి సారించి ఆక్రమణ దారులను ఖాళీ చేయించండి.. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఏడాది మొత్తంగా ప్రభుత్వ క్రీడా మైదానాల్లో యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. పర్యాటక శాఖ సొంత ఆస్తులు, లీజ్‌లో ఉన్న ఆస్తుల వివరాలపై ఒక సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, అడవులను పర్యాటక సాంస్కృతిక శాఖలు పెద్ద సంఖ్యలో వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. కల్చర్ అంటే ఆటలు, పాటలు అనుకుంటున్నారు.. కానీ కల్చర్ అంటే జీవన విధానం అని చాలా మందికి తెలియదని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కళాకారులు ప్రజల జీవన విధానంలో మెరుగైన మార్పులు తెచ్చేందుకు.. తీసుకునే ఆహారం, వేసుకునే దుస్తులు ఇలా అన్ని అంశాల పైన గ్రామీణ ప్రజానీకాన్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న చెక్ పోస్టులను పూర్తిస్థాయిలో ఆధునికీకరించేందుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని అధికారులను మంత్రి జూపల్లి ఆదేశించారు. రాష్ట్రంలో సంస్కృతి, వారసత్వ సంపదలు ఘనంగా ఉన్నా.. ఆ మేరకు వాటిని వినియోగించుకుని పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించలేకపోతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆకర్షించేందుకు దృష్టి సారించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు.

# నిరుద్యోగ భృతిపై మోసం



వ్యతిరేకతను కూడగట్టుకుంటోందని.. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. 'కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో విస్తారంగా అవినీతి కొనసాగుతోంది. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే రాష్ట్రంలో మార్పు వచ్చింది. హామీలన్నీ వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను భారాసలో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారింది. ప్రజావాణి వినిపించడంలో భాజపా కృషి చేస్తుంది. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలి. 1365 గ్రూప్ 3 పోస్టులను 3000కు పెంచాలి. హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పక్రియను వెంటనే చేపట్టాలి. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలి' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# 23 నుంచి బడ్జెట్ సమావేశాలకు ప్రారంభం



వార్షిక బ్జడెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. నోట్ ఆన్ డిమాండ్ రూపొందించి బ్జడెట్‌ను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, కార్యదర్శులు రఘునందన్‌రావు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, వి కరుణ, లోకేష్ కుమార్, సిఐపిఆర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ నెల 23న ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రారంభం కానుంది. సభ ప్రారంభమైన వెంటనే ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రసంగిస్తారు. మరోవైపు మండలి సమావేశాలు ఈ నెల 24న ప్రారంభం కానున్నాయి.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం రీ డిజైన్

## మేడిగడ్డ కెసిఆర్ హయాంలోనే కూలింది - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ : కేసీఆర్ అధికారంలో ఉండగానే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అప్పట్లో కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. ప్రపంచమంతా ఈ వింత చూసిందని అన్నారు. విమర్శలు వచ్చినా దానిని పక్కన పెట్టారని మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ మీటింగ్ కు హాజరైన ఉత్తమ్.. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై చర్చించామని చెప్పారు. సోమవారం ఇంజినీర్ల స్థాయిలో చర్చలు ఉంటాయన్నారు. ఎన్డీఎస్ ఏలో కాళేశ్వరంపై చర్చించామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును నీళ్లు లేవనే కారణంతో మేడిగడ్డ దగ్గర కట్టారన్నారు ఉత్తమ్. తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు కట్టి ఉంటే ఇంకోలా ఉండేదని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను ప్రతిపాదించిందన్న ఉత్తమ్.. కమీషన్ల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి కాళేశ్వరం నిర్మించిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా కాళేశ్వరం నిర్మించింది..అందుకోసం హై క్లాస్ లోన్స్ తీసుకొచ్చారని తెలిపారు. కాళేశ్వరం కట్టింది కమీషన్ల కోసమేనని మొదటి నుంచి చెబుతున్నామన్నారు. కాళేశ్వరంతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా అయ్యిందన్నారు. ఏటా 10 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని చెప్పారు. ఆ ప్రాజెక్టు కింద కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా రాలేదన్నారు ఉత్తమ్.

# 'కగార్ ఆపరేషన్'ను ఓడిద్దాం

మంది కామ్రేడ్స్ ప్రభుత్వ ప్రతిఘాతక చర్యల్లో అమరులైనట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం జులై 28న అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని, అయితే ఈ సంవత్సరం బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ప్రభుత్వాల క్రూరమైన ఆపరేషన్ల మధ్య జరుపుకుంటున్నట్లు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం – అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ వీర యోధులు, వీర వనితలకు జోహార్లు అర్పిస్తూ, వారి ఆశయ సాధనకు పునరంకితమవుతోందని తెలిపారు. మోడీ నాయకత్వంలోని బీజేపీ 2047 వరకు బ్రాహ్మణీయ హిందు రాజ్యం నిర్మించే లక్ష్యంతో సామ్రాజ్యవాదుల, కార్పొరేట్ల ప్రయోజనాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. మేకిన్ ఇండియా, 'డిజిటల్ ఇండియా ప్రచారాలతో విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు నిబంధనలను సరళతరం చేసిందని పేర్కొన్నారు. అపార వనరులు, చౌక శ్రమ మార్కెట్‌ని వినియోగించి లాభాలు పొందడానికి అంబానీ, అదానీలతో అనేక ఒప్పందాలు కుదుర్చుకొని దేశ సంపదను దోచుకునేలా వందకు పైగా చట్టాలను సవరించిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాల పోరాటం తర్వాత సాధించిన రాష్ట్రంలో నేడు కనీస ప్రజాస్వామిక హక్కులు కూడా లేవని, నయవంచనకు గురిచేసిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు అధికారంలో నుంచి దింపి, ఆరు గ్యారెంటీలతోపాటు ప్రజాస్వామ్యం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఆరు నెలల్లోనే ప్రజాసమస్యలు, అవినీతి, ఆక్రమాలు, బ్రాహ్మణీయ హిందుత్వంపై పోరాడుతున్న వారిపై దాడులు చేసిందని ఆరోపించారు. సభలు, సమావేశాలు నిషేధించి మావోయిస్టు పార్టీని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఎన్‌కౌంటర్లు చేస్తూ అక్రమ కేసులతో అమాయకులను అరెస్టు చేస్తోందని పేర్కొన్నారు బ్రాహ్మణీయ హిందుత్వరాజ్య నిర్మాణం కోసం, మావోయిస్టు పార్టీని నిర్మూలించడానికి అనేక పథకాలను రూపొందించినట్లు పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం, మావోయిస్టు పార్టీని దేశ భద్రతకు ప్రమాదకరంగా భావించి రకరకాల వ్యూహాత్మక దాడులు చేస్తోందని పేర్కొన్నారు. 2017లో సమాధాన్, 2022లో సూరజ్ కుండ్ వ్యూహాలు విఫలమయ్యాయని, 2024 జనవరి నుంచి "కగార్ ఆపరేషన్' పేరుతో అత్యంత క్రూరమైన దాడులు ప్రారంభించారని పేర్కొన్నారు. హిందుత్వ ఫాసిజం రెచ్చిపోయి దళితులు, ఆదివాసులు, ముస్లింలు, క్రిస్టియన్లపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. దేశం ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ఫాసిజం. రాజ్యమేలుతోందని, ప్రగతిశీల శక్తులపై, హేతువాదులపై దాడులు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి బడ్జెట్లో రక్షణ, పోలీసుశాఖలకు విపరీత నిధులు కేటాయిస్తూ, ఆధునిక ఆయుధాలతో అణచివేత యంత్రాలను తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మూడు కిలోమీటర్లకు ఒక పోలీసు క్యాంపును ఏర్పాటు చేసి, డ్రోన్లతో గ్రామాలపై బాంబులు వేస్తున్నారని ఈ ఏడాది నరేంద్రమోడీ 3.0 ప్రభుత్వం మరింత దోపిడి, అణచివేతలను పెంచిందని, ఈ దాడులను ఎదుర్కొంటూ అమరులైన వీర పుత్రికలను, పుత్రులను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. కొమరం భీం మంచిర్యాల డివిజన్ కమిటీ సభ్యులు కామ్రేడ్ వర్గేష్, కామ్రేడ్ మంగు, కామ్రేడ్ రాజు, కామ్రేడ్ బుద్రామ్ మార్చి 19న గడచిరోలి జిల్లాలోని సీ60 కమాండో పోలీసుల చేతిలో అమరులయ్యారని పేర్కొన్నారు. పిట్టపాడ వద్ద గ్రేహౌండ్స్ పోలీసుల కాల్పుల్లో కామ్రేడ్ సాగర్, కామ్రేడ్ మణిరాం, కామ్రేడ్ లక్ష్మణ్, ఏప్రిల్ 16న కల్పర్ అపటోల ఎన్కౌంటర్లో 29 మంది అమరులయ్యారని పేర్కొన్నారు. ఏప్రిల్ 30న కాకుర్ ఎన్కౌంటర్లో కామ్రేడ్ జోగన్న, కామ్రేడ్ వినయ్ సహా 10 మంది అమరులైనారని, కస్తూరిపాడ్లో కామ్రేడ్ పాలీ అనారోగ్యంతో, సెప్టెంబర్ 23న నదిలో మునిగి కామ్రేడ్ రామ దార అమరులైనారని, ధర్మారం క్యాంపుపై పీఎల్‌జీఏ రెయిడ్లో కామ్రేడ్ దేవాల్, కామ్రేడ్ విక్రమ్, కామ్రేడ్ దేవా, డిసెంబర్లో బీజాపూర్లో కామ్రేడ్ నాగేష్ అమరులైనట్లు వెల్లడించారు. ఈ సంవత్సర కాలంలో 194 మంది పైగా కామ్రేడ్స్, ప్రజలు ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. అమరుల స్మృతిలో ప్రజలను పెద్ద ఎత్తున కదిలిద్దామని, పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లు, పత్రిక ప్రకటన రూపాలలో అమరుల ఆదర్శాలను ఎత్తిపట్టండని, గ్రామాలలో, బస్తీలలో, కాలనీలలో అమరవీరుల స్థూపాలు నిర్మించి, వారి త్యాగాలను ప్రచారం చేయండని, సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించి, ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ అమరుల బాటలో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

# రుణమాఫీ మీద అడ్డగోలు ఆరోపణలు మానుకోవాలి

- రైతుల జోలికి వస్తే బిజెపి నేతలకు బుద్ధి చెప్తాం
- జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



**కరీంనగర్, జులై 20(నినాదం న్యూస్ )** నిన్న బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీపై, మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన ఆరోపణలను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించినారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి నేడు కరీం నగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,బీజేపీ నాయకులు కొడిగుడ్డుపై ఈకలు పీకాలని చూస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట ల్లో తప్పులు వెతుకుతున్నారు.ఆయన మాట తప్పని వ్యక్తి.. విద్యార్థి దశ నుండి కష్టపడి ఎదిగి నాయకుడయ్యాడు. అబద్ధాలు ప్రచారం చేయటంలో బిజెపి దిట్ట వాట్సప్ యూనివ ర్సిటీ నుంచి గ్లోబెల్స్ ప్రచారంరుణమాఫీ మీద అడ్డగోలు ఆరోపణలు మానుకోవాలి రైతుల జోలికి వస్తే బిజెపి నేతలకు బుద్ధి చెప్తాం.ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీతో 75% రైతులు లబ్ధి పొందను న్నారని పొన్నం ప్రభాకర్ అన్న మాటలను వక్రీకరిస్తున్నారు.రుణమాఫీ చేస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారా రైతుల కళ్ళలో ఆనందాన్ని చూడలేకపోతున్నారా మీలాగా నల్ల చట్టాలు తేనందుకు కడుపుమంటగా ఉందా నల్ల చట్టాలను తెచ్చి ఎనిమిది వందల మంది రైతులను పొట్టన పెట్టుకున్న మీరా రైతుల గురించి మాట్లాడేది.అప్పుడు రైతుల కాళ్లకు పెంకులు కుచ్చి ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్న బిజెపి నేతలను ప్రజలు నమ్మరు. గతం నుండి నేటి వరకు కేంద్రంలో 18 రాష్ట్రాలలో అధికా రంలో ఉన్న బిజెపి ఒక్క రాష్ట్రంలోనైనా రుణమాఫీ చేయ కుండా వేల కోట్లు అప్పులు చేసిన వారిని ఈ దేశం నుండి సాగనంపినారు.రైతుల ఆశీర్వాదంతో రాబోయే కాలంలో మా నాయకులు రాహుల్ గాంధీ ప్రధాని కానున్నారు.ఉచిత బస్సు, ఉచిత కరెంటు 500 లకే సిలిండర్ అందిస్తామన్న గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేస్తున్నాము.రైతుల ముఖాల్లో సంతోషం చూస్తుంటే తట్టుకోలేక దృష్టి మరలించే ప్రయత్నం చేస్తున్నారు. 9 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా ఉన్న బండి సంజయ్ కేవలం రైల్వే బ్రిడ్జి నిర్మానానికే పరిమితమ య్యారు.ఎన్ని కష్టాలు ఎదురైనా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం మీతోనే ముక్కు నేలకు రాయిస్తాం.రుణమాఫీకి నిన్న మొదటి అడుగు పడింది ఆగస్టు 15 లోపు రెండు లక్షలు చేసి చూపిస్తాం.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు సంక్షేమం కోరుకునే పార్టీ, కమలం కండువా తీసి చూస్తే రైతుల సంబరాలు కనిపిస్తాయి.6000 కోట్ల పైచిలుకు రైతుల అకౌంట్లో వేస్తే కనీసం కృతజ్ఞత చెప్పే తెలివి లేదా రైతులకు మీరు గడిచిన 10 ఏళ్లలో 100 కోట్లయినా ఇచ్చారా చావు తప్పి కన్ను లొట్ట పోయిన చందంగా కేంద్రంలో బిజెపి సర్కార్ కేసిఆర్ డ్రామా కంపెనీ చేసిన నిర్వాకం వల్ల ప్రతినెలా రాష్ట్ర ప్రభుత్వం 7000 కోట్ల మిత్తి చెల్లిస్తుంది.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, నూనె గోపాల్ రెడ్డి, కుంభాల రాజు కుమార్, కనకా రెడ్డి, జూపాక సుదర్శన్, చింతల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో100కు డయల్ చేయండి



**మల్హర్ రావు, జులై 20 (నినాదం న్యూస్):** మండల వ్యాప్తంగా గడచిన రెండు రోజులు నుండి తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షం నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో 100కు డయల్ చేయా లని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రజలు ఎవరు బయటికి రాకూడదని,పాత శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకూడదని,మానేరు వాగులు, చెరువులలో చేపల వేటకు వెళ్లడం, ఉధృతంగా ప్రవ హిస్తున్న ప్రవాహాన్ని దాటడం లాంటి చర్యలు చేయకూ డదని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు.

## బోనాల జాతరకు రావాలని డిప్యూటీ మేయర్ దంపతులకు ఆహ్వానం



**మల్హర్ రావు, జులై 20 (నినాదం న్యూస్):**రేపు, ఎల్లుండి సికింద్రాబాద్ లో జరిగే శ్రీఉజ్జయిని మహంకాళి బోనాల జాతరకు రావాలని జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులకు ఆహ్వానం అందించారు. అనంతరం మహంకాళి ఆలయ అర్చకులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

## సిఐటియూలో ట్రాలీ అసోసియేషన్ డ్రైవర్ల చేరిక

**జిల్లా అధ్యక్షుని సమక్షంలో 200 మంది చేరిక**



**జమ్మికుంట,జూలై 20( నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని ట్రాలీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ 200మంది సిఐటియు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి సమక్షంలో చేరగా వారికి సిఐటియు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ ట్రాలీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ కి ఓనర్స్ అభివృద్ధికి సిఐటియు తోడు ఉంటుందని భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం నుండి రోడ్డు టాక్సీ మినహాయింపులో ఇతర ట్రాన్స్పోర్ట్ టాక్సీ మినహాయింపులు పొందే విదంగా కలిసి పనిచేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట ట్రాలీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు మౌటమ్ రఘు, ఉప అధ్యక్షులు బత్తుల సతీష్, కుక్కల సతీష్,ప్రధాన కార్యదర్శి పులవేని కుమార్,క్యాషియర్ పర్లపల్లి పవన్, మాజీ అధ్యక్షుడు బండ మల్లయ్య, సలహాదారులు మాచినపల్లి రాజు,తిరుపతి, పోనగంటి విజయ్,పుదారి శ్రీధర్ లతో పాటు 200మంది డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు..

## పలిమేల మండలంలో ఎస్పీ, కలెక్టర్ పర్యటన



**పలిమేల, జులై 20 (నినాదం న్యూస్):** శనివారం కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి వరద ప్రభావిత ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పర్యటించారు. ఈ సందర్భంగా మహాదేవ్ పూర్ మండలం పెద్దంపేట వాగు వంతెనను, పరిశీలించి, అక్కడి నుంచి విపత్తు నివారణ కు 10 మంది సుశిక్షితులచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విపత్తు నిర్వహణ బృందం పనితీరును కలెక్టర్ తో కలిసి ఎస్పి కిరణ్ ఖరే పరిశీలించారు. ఎస్పి వరదల సమయంలో ప్రజలను రక్షించే స్పీడ్ బోట్ ను స్వయంగా నడిపి, గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం పలిమల మండలం దమ్మూరులో ప్రజలతో మమేకమై వారి సమస్యలను కలెక్టర్, ఎస్పి అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లా డుతూ గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచు కొని జిల్లాలో వరదలు సంభవించినప్పుడు, ఈ బృందం వెంటనే స్పందించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడుతుందని, పదిమంది శిక్షణా పొందిన సిబ్బందితో పాటు ఒక వాటర్ బోటు, వివిధ రక్షణ పరికరాల ద్వారా అత్యవసర సమయంలో వరదలు సంబంధించినప్పుడు రక్షణ చర్యలు చేపట్టేందుకు వాటర్ బోట్ ను ఉపయోగిం చడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి ఆపత్కాల సమయంలోనైనా ప్రజలను త్వరగా కాపాడే విధంగా, ప్రాణ నష్టం వాటిల్లకుండా జిల్లాలో సొంతంగా డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయడం సంతోషకరం అని పేర్కొన్నారు. జిల్లాలో డి డి ఆర్ ఎఫ్ నిర్వహిస్తున్న 10 మంది పోలీసు సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేశారు. ప్రమాదాల నుండి ప్రజలను కాపాడటమే మీ లక్ష్యంగా విధులను నిర్వర్తించా లని అదేవిధంగా మీ ప్రాణాలను కాపాడుకుంటూ ప్రజల ప్రాణాలను కాపాడాలని సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తూ, చాకచక్యంగా ఆలోచిస్తూ, బృందంలో ఒకరితో ఒకరు కలిసికట్టుగా విధులను నిర్వర్తిస్తూ విపత్తులలో శిక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రత్యేక చొరవ ద్వారా ఈ జిల్లా విపత్తు నిర్వహణ బృందం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు.ప్రాణనష్టం జరిగిన తర్వాత నష్టపరిహారం ఇవ్వడం కన్నా ప్రాణా నష్టం జరగకుండా కాపాడటం చాలా గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రాం మోహన్ రెడ్డి, తహసిల్దార్ హేమ, ఎంపిడిఒ శ్రీనివాస్, పంచాయితి రాజ్ డి.ఈ సాయిలు, రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ ఎస్.ఐ లు పవన్ ,తమాషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏరియా హాస్పిటల్
# వైద్యుల బదిలీతో ప్రజల ఆందోళన

**ఆరుగురు డాక్టర్లు బదిలీ ముగ్గురు డాక్టర్ల చేరిక**

**డాక్టర్ల బదిలీతో ప్రభుత్వ హాస్పిటల్పై నమ్మకం కోల్పోతున్న ప్రజలు**

**హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి వైద్యుల బదిలీలతో ప్రజల ల్లో అభద్రత భావం పెరుగుతుంది. ప్రభుత్వ హాస్పిటల్స్ పై ఇప్పుడిప్పుడే నమ్మకం పెంచుకుంటున్న ప్రజలకు ఇప్పుడు డాక్టర్ల బదిలీలతో ఆ నమ్మకం కాస్త సన్నగిల్లినట్లు కనిపిస్తుంది. తెలంగాణలో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న ఒకే ఒక పెద్ద హాస్పటల్ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్.**

**- జమ్మికుంట, జూలై 20 (నినాదం న్యూస్)**



టిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాయంలో అప్పటి శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ హాస్పిటల్ నియోజకవర్గం లోనే కాకుండా చుట్టుపక్కల 100 గ్రామాల నుండి రోగులు ఈహాస్పిటల్కి వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. ఇప్పటికే అరకొర సౌకర్యాల మధ్య నడుస్తున్న ఈ హాస్పిటల్ లో సరిపడా వైద్యులు లేకపోగా ఉన్న వైద్యులను బదిలీపై పంపడం స్థానిక ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. కార్పొరేట్ స్థాయి ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోలేక ప్రభుత్వ హాస్పిటల్ పై నమ్మకంతో ఈహాస్పిటల్కు వందలాదిమంది రోగులు నిత్యం వస్తు పోతూ ఉంటారు. ఇలాంటి ఈ హాస్పిటల్ లో పనిచేస్తున్న ఆరుగురు వైద్యులను వైద్యశాఖ అధికారులు శనివారం బదిలీ చేయడంతో స్థానికంగా ప్రజల నుండి నిరసన వ్యక్తం అవుతుంది. హుజురాబాద్ ప్రాంతానికే పెద్దదిక్కుగా ఉన్న ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిం చే ఆరుగురు వైద్యులు బదిలీ కాగా వారి స్థానంలో తిరిగి ముగ్గురిని నియమించడం అధికారుల తీరును విమర్శలకు దారి తీస్తుంది. హుజురాబాద్ నుండి బదిలీ అయిన వారిలో డాక్టర్ వాణి లత కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి బదిలీ కాగా, డాక్టర్ పల్లవి మాత శిశు సంరక్షణ కేంద్రం కరీంనగర్ కు బదిలీ అయ్యారు. అలాగే డాక్టర్ శ్రీనివాస్ జిల్లా ఆసుపత్రి కరీంనగర్ కు బదిలీ కాగా, డాక్టర్ ప్రత్యూష పరకాల ఏరియా ఆసుపత్రికి బదిలీ అయ్యారు. డాక్టర్ అర్చన వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్ కు బదిలీ కాగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి బదిలీ అయ్యారు. వీరి స్థానంలో కరీంనగర్ నుండి డాక్టర్ నిశ్చల గైనకాలజిస్ట్, డాక్టర్ సుభాంగిని పీడియాట్రీషియన్, డాక్టర్ రాజేష్ జనరల్ మెడిసిన్ వైద్యులు హుజురాబాద్ కు బదిలీ పై రానున్నారు. అయితే హుజురాబాద్ నియోజకవ ర్గంలోని సుమారు 110 గ్రామాలకు పెద్దదిక్కుగా ఉన్న ఏరియా ఆసుపత్రిలో అసలే అర కోరగా ఉన్న వైద్యులతో ఇన్ని రోజులు రోగులకు మధ్య సేవలు ఇప్పుడు ఉన్నవారి నుండి ఆరుగురు వైద్యులను బదిలీ చేయగా వారి స్థానంలో కేవలం ముగ్గురు వైద్యులను మాత్రమే తిరిగి నియమించడం పలు విమర్శ లకు దారితీస్తుంది. అసలే అరకొరగా అందుతున్న వైద్య సేవల పట్ల ప్రజల నుండి అనేక విమర్శలు వస్తుండగా, ఏలాంటి చిన్న విషయమైనా వరంగల్, కరీంనగర్, హైదరాబాద్, ఇతర ప్రైవేటు హాస్పిటల్కు రెఫర్ చేస్తున్న వైద్యులతో ప్రజలు సతమతం అవుతున్నారు. ఉన్న వైద్యుల లో ఆరుగురిని బదిలీ చేసి అందులో సగం మందిని మాత్రమే తిరిగి నియమించడం ప్రజలకు వైద్య సేవలపై నమ్మకం సన్న గిల్లేలా చేస్తుంది. ఇప్పటికైనా హుజురాబాద్ ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికారులు హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి పెట్టి సరిపడా వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత..

## ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**కోదాడ,జూలై 20(నినాదం న్యూస్):** పాలకులు మారినా.. ప్రభుత్వాలు మారినా.. సర్కారు బడుల తీరులో మార్పు రావడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కరవ-య్యాయి. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ఠం చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా.. సర్కారు, అధికారులు ఆచరణలో మాత్రం చూపడం లేదు.

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థినీలు..**




కోదాడ పట్టణంలోని కట్టు శ్రీ సాయి భవాని మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థినిల అవస్థలు వర్ణాతీతం. పాఠశాల భవనంలో 650 మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారు. కానీ కేవలం రెండు బాత్రూంలే ఉండడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న రెండు బాత్రూములు కూడా సరిగ్గా ఉండవని విద్యార్థినిల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఉదయం పూట టిఫిన్ కూడా సరిగ్గా పెట్టడం లేదని వారు ఆరోపిస్తున్నారు. వాటర్ సదుపాయం కూడా అరకొర గానే ఉందని దీంతో బాలికలు చాలా ఇబ్బంది పడుతున్నారని తక్షణమే అధికారులు ప్రభుత్వం స్పందించి పాఠశాలలో తగిన మౌలిక వసతులు కల్పించాలని శనివారం జరిగిన పేరెంట్స్ మీటింగ్లో విద్యార్థినిల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లారు..

**అమర గాని కృష్ణ ,పేరెంట్**



మా పాప ఇదే పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. మౌలిక వసతులు కల్పించక పోవడంతో బాలికలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలి.

## జమ్మికుంట మున్సిపల్ చైర్మన్పై కేసు నమోదు




**జమ్మికుంట, జూలై 20 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు పై జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. వివరాల్లోకి వెళితే జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన బాసని పాపిరెడ్డి వద్ద కెనాల్ కాంట్రాక్ట్ వర్క్ లో పార్ట్నర్ షిప్ ఇస్తానని 82 లక్షల రూపాయలు తీసుకొని తనకు ఎలాంటి కాంట్రాక్టు ఇవ్వకుండా ఇచ్చిన పైసలు అడుగుతే చంపేస్తానని బెదిరించినట్లు పాపిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## పాషా ఖాద్రి కుటుంబాన్ని పరామర్శించిన గులాం అహ్మద్ హుస్సేన్



**కరీంనగర్, జులై 20(నినాదం న్యూస్ ):** ఏఐఎంఐఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రి సతీమణి గురువారం రాత్రి అకాల మరణం చెందడంతో హైదరాబా ద్లోని కిషన్ బాగ్ లో ఆయన నివాసంలో పాష ఖాద్రి ని పరామర్శించిన ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, పాష ఖాద్రి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అల్లాహ్ పాషా ఖాద్రి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు.

## మిర్యాలగూడకు సమీకృత ఆశ్రమ పాఠశాల మంజూరు

**ఆర్డిఓ జి శ్రీనివాసరావు**



**మిర్యాలగూడ, జూలై 20 (నినాదం న్యూస్ )** మిర్యాలగూడలో సమీకృత ఆశ్రమ పాఠశాల మంజూరు అయినట్టు స్థానిక ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు తెలిపారు. శనివారం కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి జిల్లాకు సమీకృత ఆశ్రమ పాఠశాల మంజూరు చేయాలని నిర్ణయించగా నల్లగొండ జిల్లాకు మంజూరైన పాఠశాలను మిర్యాలగూడలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఆయన తెలిపారు. ఇందుకు గాను సుమారు 20 ఎకరాల భూమిని సేకరించాలని కోరారని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 284లో సుమారు 20 ఎకరాలు ఉన్నట్టు సర్వే నిర్వహించి నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ ను కోరినట్టు ఆయన చెప్పారు. ప్రభుత్వం ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థిని విద్యార్థులకు ఈ పాఠశాలలో ప్రవేశం ఉంటుందని ఆయన అన్నారు.

**చెరువులన్నింటికి హద్దులు పెట్టాలి... ఆక్రమణలు తొలగించాలి**

మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి కాకుండా హద్దులు పెట్టాలని ఆర్డీఓ శ్రీనివాస్ రావు కోరారు. శనివారం కార్యాలయంలో జరిగిన నీటిపారుదల శాఖ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని చెరువులను సర్వే నిర్వహించామని, హద్దులు నిర్ణయించామని ఇక రాళ్లు గాని కంచె ఏర్పాటు చేసుకోవాల్సి బాధ్యత నీటిపారుదల శాఖ అధికారులదని ఆయన అన్నారు. ఆక్రమణలను తొలగించాలని ఆయన కోరారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, నీటిపారుదలశాఖ డిఇఇలు, ఏఈలు పాల్గొన్నారు.

## పరిహారం చెక్కు అందజేత..



**నూతనకల్ జూలై 20నినాదం న్యూస్:** మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి చెందిన రైతుల పాడి గేదెలు ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించాయి. శనివారం బాధిత కుటుంబానికి దుండిగాల లింగరాజు కుటుంబానికి 1,20,000 వేలు, మల్లె పోయిన కాటమయ్యకు 40,వేల రూపాయల చెక్కును తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సంబంధిత అధికారులతో కలిసి అందజేశారు. ఈనాటి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పశువుల అశోక్ యాదవ్, సంజీవరెడ్డి, వాసు, బద్రి, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఉన్నారు.

## రాఘవరెడ్డిని సన్మానించిన హనుమకొండ టీఎన్జీ ఓస్



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 20 (నినాదం న్యూస్):** హైదరాబాద్లోని తెలంగాణ స్టేట్ ఆయిల్ సీడ్స్ మరియు గ్రోవర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ జంగా రాఘవరెడ్డిని హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్య క్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీఓస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియ జేశారు. జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగా నికి అండగా నిలబడమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్గా అవకాశం ఇచ్చారు.దేశానికి అన్నం పెట్టే రైతన్నల రుణం తీర్చుకునేం దుకు రైతు బిడ్డగా నాకు సేవా చేసే అవకాశం వచ్చింది అని అన్నారు.ఉద్యోగులకు ఎలాంటి సమస్యా వచ్చిన తన దృష్టికి తీసుకురా వాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అనునిత్యం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ఆకుల రాజేందర్ మాట్లాడుతూ రైత్బిడ్డ జంగా రాఘవ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ అభివృద్ధి పథంలో నడుస్తూ రైతులకు సరైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, మొయిజ్,లక్ష్మి ప్రసాద్,రాజేష్ ఖన్నా,రియాజ్,నాగరాజు, సదయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలో అప్రమత్తత అవసరం



**నూతనకల్ జూలై 20నినాదం న్యూస్):** ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు సమావేశం నిర్వహించడం జరిగింది .గ్రామాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసర సమయంలో అయితేనే బయటికి రావాలని ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని శిధిల వ్యవస్థలో ఉన్న ఇంట్లో ప్రజలు ఉండకూడదని అధికారులు కోరారు. తదనంతరం తాళ్ళసింగారం రామసముద్రం చెరువును ఇరిగేషన్ డిఈ హరికృష్ణ ,ఏఈ శ్రీకాంత్ సందర్శించడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ నాయక్, ఆర్ ఐ ప్రసాద్, సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## వరద నీటితో పరవళ్ళు తొక్కుతున్న చెక్ డ్యాం



**జమ్మికుంట, జూలై 20 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారులో నిర్మించిన చెక్ డ్యామ్ పైనుండి నేరు పరవాళ్ళు తొక్కుతుండడంతో సందర్శకుల తాకిడి పెరిగింది.గత 3రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెక్ డ్యామ్ నుండి నీటి ప్రవాహం జాలువారుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత 2సంవత్సరాలుగా పూర్తిగా ఎండిపో యిన చెక్ డ్యామ్ వాతావరణంలో వచ్చిన మార్పుల ఫలితంగా కురుస్తున్న వర్షాలతో నీటి ప్రవాహంతో కనువిందు చేస్తుంది.

**CHANGE OF NAME**


I, MEREDDY SRINIVAS REDDY, S/o. SUDHAKAR REDDY, R/o. 1-148/1, Thungapahad Village, Miryalaguda Mandal, Nalgonda District, TS - 508 207. Have changed me and My Family Member's Names SRINIVAS REDDY, S/o. SUDHAKAR REDDY, Father Name: MAREDDY SUDHAKAR REDDY, Mother Name: MAREDDY VENKATAMMA, Spouse Name: MAREDDY KEERTHY.

# సంపాదకీయం

## బడ్జెట్ సమావేశాలు ఆదర్శంగా సాగాలి !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. బడ్జెట్ కేటాయింపులు ఎలా ఉండబోతున్నాయన్న ఆసక్తి నెలకొంది. అయితే గతంలో కన్నా ఇప్పుడు ఏకపక్ష నిర్ణయాలకు ఆస్కారం ఉండకపోవచ్చు. ఇకపోతే ఎన్‌డిఎ భాగస్వాములుగా ఉన్న టిడిపి, బీహార్ జనతాదళ్ వంటి పార్టీలు ప్రజల సంక్షేమం దృష్ట్యా తమ ప్రభావం చూపగలగాలి. మోడీ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోగలగాలి. ఈ క్రమంలో ఈ సారయినా ప్రజా సమస్యలపై చర్చిస్తారా అన్నది చూడాలి. విపక్షాలు కూడా ఏ మేరకు ప్రతిభావంతంగా సమస్యలపై చర్చకు అవకాశం వచ్చేలా చేస్తాయో చూడాలి. ఇందిరాగాంధీ,పివి నరసింహా రావు, వాజ్‌పేయి హయాంలో సమస్యలపై చర్చించే వారు. గత పదేళ్లుగా ఆ ఆనవాయితీని మోడీ దెబ్బ తీసారు. సమగ్ర చర్చ అన్నదానికి అవకాశం లేకుండా పోయింది. బయట పెద్దపెద్ద మాటలు మాట్లాడు తున్న ప్రధాని మోడీ కూడా మణిపూర్ తదితర అంశాలపై చర్చించాలి. మణిపూర్ దారుణాలతో పాటు,అధిక ధరలు, జిఎస్టీ, రూపాయి పతనంపై చర్చించాలి. నిజానికి ప్రభుత్వాలు చేయాల్సిన పనులు సక్రమంగా చేస్తే సమస్యలు రావు. అలాంటి పనులు చేయడం లేదు. ప్రజల గురించి ఆలోచించడం నేర్చుకోవాలి. ధరల పట్టికలను ముందరేసుకుని, దానిపై పడుతున్న జిఎస్టీ భారాలను చంద్రబాబు, నితీశ్ తదిత రులు చర్చించాలి. సమస్యలను చూస్తే విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారాలి. ఏం చేస్తే దేశం బాగుపడుతుందో ఆలోచించే నేతలు లేకుండా పోయారు.పాలకుల్లో చిత్తశుద్ది లోపించింది. రాజకీయంగా తమకు అనుకూలంగా ఉండే నిర్ణయాలు తీసుకోవడంలో చూపించే శ్రద్ద ప్రజల బాగు గురించి ఆలోచన చేయడం లేదు. గత పార్లమెంట్ సమావేశాల తీరు ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. కనీసం ఇప్పుడైనా సమస్యలపై చర్చించాలి. మరింత పట్టుదలగా పనిచేస్తానంటున్న మోడీ ఇప్పుడు సహచర మిత్రులు సలహాలతో ముందుకు సాగాలి. ఏకపక్ష నిర్ణయాలు పక్కన పెట్టాలి. గతంలో కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా సమస్యలపై సమగ్ర చర్చ జరిగేది. సమస్య తీవ్రత దేశానికి తెలిసి వచ్చేది. కానీ గత దశాబ్ద కాలంలో అలాంటి అవకాశం రాకుండా ప్రభుత్వం నిరంకుశంగా ముందుకు సాగింది. బడ్జెట్ కేటాయింపులు మొదలు, చర్చల్లోనూ నిరంకుశంగానే వ్యవహరించారు. ఈ క్రమంలో నిర్మలా సీతారామన్ రాష్ట్రాల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్నారా లేదా అన్నది బడ్జట్ పద్దుల్లో తేలనుంది. విపక్షాలు వివిధ అంశాలపై ఆందోళనకు దిగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉభయ సభలు వాయిదా పడుతూ వస్తున్న ఆనవాయితీని ఈ సారైనా పక్కన పెడతారా అన్నది చూడాలి. ప్రభుత్వం అన్ని సమస్యలను చర్చిస్తామని అంటున్నందున చర్చలకు అవకాశం ఇవ్వాలి. ప్రధానంగా ధరల పెరుగుదల,జిఎస్టీ వడ్డింపులు,ద్రవ్యోల్బణం పై చర్చకు అవకాశం ఇవ్వాలి. అయితే పార్లమెంట్ రూల్స్ మేరకు ఏ సమస్య అయినా ఓ ఆర్డర్‌లో చర్చించాల్సి ఉంటుంది. ఏదో ఒక రూల్ కింద మాత్రమే సమస్యను ప్రస్తావించాలి. అయితే విపక్షాలు ఆ పనిచేయకుండా గందరగోళంతో బయటకు రావాలని, ఆ పూటకు తమ డ్యూటీ అయిపోయిం దన్న రీతిలో ప్రవర్తించరాదు. విపక్షాలు కూడా రాజకీయ విన్యాసాలు పక్కన పెట్టి సమస్యలపై చర్చకు సహకరించాలి. ప్రభుత్వం కూడా అత్యవసర సమస్యలను గుర్తించి చర్చకు సహకరించడం అలవాటు చేసుకోవాలి. లేకపోతే ప్రభుత్వమే చర్చకు ముందుకు రావాలి. నిర్ణయం ఏదైనా చర్చించి ఎందుకు ఈ నిర్ణయాలు తీసుకున్నామో ప్రజలకు చెప్పాలి. ప్రధానంగా జిఎస్టీతో కలుగుతున్న దుష్పరిణా మాలను సమగ్రంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలు చర్చకు సన్నద్దంగా ఉండాలి. ఆదాయం కోసం ఇబ్బడిముబ్బడిగా వసూళ్లకు తెగించిన మోడీ సర్కార్ సామాన్యుల గురించి, పేదల గురించి, దేశం గురించి ఆలోచించడం లేదు. నిజంగా సమస్యలను చర్చించి అమలు చేయాలన్న సదాశయం కూడా మోడీలో కానరావడం లేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో కేంద్రం ఘోరంగా విఫలం అయ్యిందనడం లో ఎలాంటి సందేహం అక్కర్లేదు. దీని కారణంగా దేశ ప్రజల జీవితాలు అస్తవ్యస్తం అవుతోంది. మోడీ ప్రభుత్వ అసమర్థత నిర్ణయాల కారణంగా దేశంలో నిత్యవసర వస్తువుల ధరలకు రెక్కలు వచ్చాయి. బ్లాక్ మార్కెట్ పెరగింది. బ్యాంకులు దివాళా తీస్తున్నాయి. ఆర్థికరంగం దివాళతో సామాన్యులు సతమతమవు తున్నారు. బ్యాంకుల తీరు కారణంగా సామాన్యులకు సక్రమమైన సేవలు అందడం లేదు. ఎగవేతదారులకు పెద్దపీట వేస్తున్నారు. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు డబ్బుల పందేరంతో ఖజానాలను దివాళా తీయిస్తున్నారు. దేశంలో ఆహారాధాన్యాల ధరలు పెరుగుతుంటే.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలోనూ మోడీ ప్రభుత్వం చిత్తశుద్దితో వ్యవహరించడం లేదు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నిరంకుశంగా వ్యవహరించడం ఏరకమైన పాలన అంటరో తెలియ చేయాలి. ఉత్తరాది రాష్ట్రాల్లో వరదలు ముంచెత్తాయి. యుమునా నది ఉప్పొంగి ఢిల్లీ నగరం వరదలో మునిగి పోయింది. ఇలాంటి సమస్యలను గుర్తించి చర్చించ డం ద్వారా ప్రత్యామ్నాయం ఆలోచన చేయాలి.పెట్రోల్, డీజెల్ ధరలను అదేపనిగా పెంచేయడం ద్వారా సాధారణ ప్రజల జీవితాలను దుర్భరం చేసిన ప్రధాని మోడీ ప్రభుత్వం బియ్యం,పెరుగు వంటి పదార్థాల పైనా వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) ను విధించి వారిపై అసాధారణమైన జీవన భారాన్ని మోపింది. ఇవన్నీ చర్చనీయ అంశాలే. తాము అద్భుత పాలన అందిస్తున్నామని ప్రకటించు కుంటున్న మోడీ గణం ఇవన్నీ చర్చకు వచ్చేలా చేయాలి. పార్లమెంట్ సమావేశాల ప్రారంభంతో విపక్షాలు సమస్యలపై గళమెత్తడం మొదలెట్టాయి. మోడీ సర్కార్‌కు నిజాయితీ ఉంటే, ఉభయసభల్లో విపక్షాలకు చర్చించే అవకాశం ఇవ్వాలి. కేంద్రం ప్రతిపక్షాల సమస్యలు విని పరిష్కరించడం అలవాటు చేసుకోవాలి. ఎవరు అధికారంలో ఉన్నా చేయాల్సింది ఇదే.

# డాలర్ దూకుడును అడ్డుకునే చర్యలేవీ



### రూపాయ విలువ పతనం అవుతున్నా పట్టింపు ఏదీ

### దిద్దుబాటు చర్యలపై కానరాని ఆసక్తి

న్యూఢిల్లీ,జూలై20 : ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి తీవ్ర ఒడిదుడుకుల్లోనే ట్రేడ్ అవుతున్నది. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దేశీయ కరెన్సీ.. ఒకానొక దశలో మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 83.72 స్థాయిని తాకింది. దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరిగిన మద్దతు రూపాయిని ముంచేస్తున్నది. రూపాయి మారకం విలువ డాలర్‌తో చూస్తే 83.72 దాటింది. రానున్న రోజుల్లో మరింత పతనం కావచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఎగుమతుల కంటే దేశ దిగుమతులు ఎక్కువగా ఉండటం, దేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ పెట్టుబడులు క్షీణిస్తుండటమే ఇప్పుడు ప్రధానంగా రూపాయి విలువను వేగంగా దిగజార్చుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీనిని అడ్డుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అలాగే నిపుణుల సలహాలు తీసుకోవడం లేదు. దేశంలో చర్చ చేయడం లేదు. పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం లేదు. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతుండటం కూడా రూపాయిని ఒత్తిడికి లోనుచేస్తున్నాయని అంటున్నారు. అయితే దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగుస్తుండటం రూపాయికి కొంత జోష్‌ను తెస్తున్నదని ఫారెక్స్ మార్కెట్ ట్రేడర్లు తాజా సరళిని అభివర్ణిస్తున్నారు. పది సంవత్సరాల పాలనలో నరేంద్ర మోడీ సాధించిన ఘనతలు లేదా విజయాలు అంటూ నిత్యం వండి వారుస్తున్న కథనాలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదు. రూపాయిని పట్టుకుంటే తెలిసిపోతుంది. మన దేశం కొనుగోలు చేస్తున్న ముడి చమురు ధర పదేండ్ల నాటి స్థాయికి పెరిగిందన్న వార్తలను కొట్టిపారేయలేం. మంచి రోజుల పేరుతో అధికారాన్ని పొంది బాదిన తీరును, చమురు మీద పెంచిన పన్నులను పక్కన పెడితే రూపాయి విలువ పతనాన్ని అరికట్టలేని అసమర్థత కారణంగా ఈ రోజు మనం ప్రతి పీపాకు పదేండ్ల నాటి కంటే అదనంగా చెల్లిస్తున్నాము. అందువలన పదేండ్ల క్రితం, ఇప్పుడు ముడి చమురు ధర ఒకే విధంగా ఉన్నప్పటికీ మనం చెల్లించే మొత్తం భారీగా పెరిగింది. రూపాయి విలువను కాపాడలేదంటూ నరేంద్ర మోడీతో సహా బిజెపి నేతలందరూ మన్మోహన్ సింగ్ సర్కార్‌ను దులిపి వేశారు. మోడీ సర్కార్ నిర్వాకానికి ఇప్పుడు దేశ ప్రజలందరూ మూల్యం చెల్లించాల్సి వస్తోంది.ఇప్పటికే ఎనిమిది సంవత్సరాల ద్రవ్యోల్బణ రికార్డును మోడీ సర్కార్ అధిగమించింది. పెట్రోలు, డీజిలుకు కూరగాయల సాగుకు నేరుగా సంబంధం లేకున్నా రవాణా,సాగు, ఇతర ఖర్చు పెరిగి వాటి ధరలు కూడా పెరుగుతాయి. చమురు దిగుమతులను తగ్గించి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తానని చెప్పిన నరేంద్ర మోడీ గత ఎనిమిదేండ్లలో ఉన్న ఉత్పత్తిని కూడా కొనసాగించలేని స్థితిలోకి చమురు సంస్థలను నెట్టారు. దేశంలో జనం ధరల పెరుగుదలతో అల్లాడిపోతుంటే రష్యా నుంచి చవకగా దిగుమతి చేసుకున్న ముడి చమురును శుద్ధి చేసి ఐరోపా దేశాల కోసం ఎగుమతి చేస్తున్నారంటే దీని వలన లబ్ది పొందేది ఎవరన్నది ఆలోచించాలి. ఐరోపా దేశాల నుంచి వాటికి ప్రతిగా నరేంద్ర మోడీ పలుకుబడితో తక్కువ ధరలకు సరకులను దిగుమతి చేసుకుంటున్నామా అంటే అదీ లేదు. మొత్తంగా కార్యదక్షత లేని నాయకుడి నిర్ణయాల కారణంగా మనం నష్టపోతున్నాం.

# కార్పోరేటీకరణతో ఆర్థిక వ్యవస్థకు దెబ్బ

### మోడీ తీరుపై మండిపడ్డ సిపిఎం

విజయవాడ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. జిఎస్టీ వడ్డింపులపై ఎందుకు చర్చించరని అన్నారు. పార్లమెంట్ ఉన్నదే చర్చలకు కదా అని అన్నారు. ఒకే పన్ను, ఒకే మతం, ఒకే విద్య అమలు చేసేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో దేశంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నిటికీ బీజేపీ ప్రైవేటీకరణ చేసిందన్నారు. అదాని, అంబానీలకు అనుకూలంగా చట్టాలను సవరించిందని విమర్శించారు. రాబోయే కాలంలో రైతులు, వ్యవసాయ కూలీలు కనుమరుగయ్యేలా చట్టాలను సవరిస్తోందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, నిత్యావసర వస్తువుల విక్రయానికి కార్పొరేటర్లు మాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి రుణాలు ఇప్పించి సహకరిస్తోందని దుయ్యబట్టారు. కార్మిక హక్కులను కాలరాసేందుకు చట్టాలను అమలు చేస్తోందన్నారు. నూతన జలవిధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేస్తోందని గగ్గోలు పెట్టినా వైసీపీ, టీడీపీలు నేడు మోదీ పంచన చేరి ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వామపక్ష కార్యకర్తలు గుర్తించి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎపిలో ఎడతెరిపి లేకుండా వర్షం

### పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు

### పలు జిల్లాల్లో ప్రత్యక్ష చర్యల్లో కలెక్టర్లు

అమరావతి : గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఏపీలోని పలు జిల్లాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తాయి. విశాఖ జిల్లాలో భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లాలో కల్యాణపులోవ జలాశయం నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. తాండవ జలాశయం ప్రస్తుత నీటిమట్టం 365 అడుగులుగా ఉంది. మరోవైపు తాడిగిరి వంతెన పైనుంచి వరద ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షానికి అనకాపల్లి జిల్లాలో వరినాట్లు కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. సహాయ చర్యలకు ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలోని విద్యా సంస్థలన్నింటికి సెలవు ప్రకటించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రామరాజుపాలెం వద్ద వంతెనపై వరద ప్రవహిస్తోంది. దీంతో కేడీపేట-చింతపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వరద ఉధృతి పెరిగింది. మరోవైపు వట్టిగెడ్డ జలాశయం పొర్లుకాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. చింతూరు-కుయుగురు మధ్య వంతెన పై నుంచి వాగు ప్రవహిస్తుండటంతో..ఏపీ, ఒడిశా మధ్య రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద పోటెత్తింది. బ్యారేజ్ నుంచి కాల్వల ద్వారా 3 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వర్షాల కారణంగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పులిచింతల ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం వంద అడుగులకు చేరుకుంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరి పంట నీటిలోనే నానుతోంది. కోనసీమ, కాకినాడ జిల్లాల్లో 12 వేల హెక్టార్లకుపైగా వరి నాట్లు నీటమునిగాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో వరద ప్రవాహం నిలకడగా ఉంది. ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట వద్ద 7.8 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాల్వలకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి 3 లక్షల 9 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని గండి పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. అమ్మవారి ఆలయం గోపురం వరకు వరద నీరు చేరింది. అమ్మవారి ఆలయం వద్ద ఇళ్లు పూర్తిగా నీట మునిగాయి. వరద పెరుగుతున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనాలు పూర్తిగా నిలిపివేశారు.

# క్రమంగా పెరుగుతున్న గోదావరి

### ఎగవ నుంచి భారీగా వస్తోన్న వరదనీరు

### లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తం

భద్రాద్రి కొత్తగూడెం : రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. పలు ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. ఈ క్రమంలో ఆయా ప్రాజెక్టుల పరిధిలోని లోతట్టు ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుపోతోంది. ప్రస్తుతం గోదావరి నీటిమట్టం 31.5 గా ఉంది. దీంతో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అలర్ట్ చేశారు. మరోవైపు తాళిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66,900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాలైన తాళి పేరు ప్రాజెక్టు, పెరూరు వైపు నుంచి వరద నీరు రావడంతో నది నీటిమట్టం ఇంకా పెరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు జాలారులు నదివైపు వెళ్లొద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాతో పాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి వరద పోటెత్తింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. వరద ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తుంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వచ్చే నాలుగు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం హెచ్చరించింది.


# జంగటనగరాల్లో ముసురు

### అధికారలను అప్రమత్తం చేసిన మేయర్

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్‌లో గత రెండు రోజులుగా వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌కు అతి భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అప్రమత్తమైంది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్‌ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో డీఆర్‌ఎఫ్‌టీంలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న భవనాలలో ఉన్న వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న చోట ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం అయితేనే బయటకు వెళ్లాలని నగర వాసులకు విజ్ఞప్తి చేశారు. వర్షాల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ డీఆర్‌ఎఫ్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారు.

# మంట కలుస్తున్న కుటుంబ బంధం !

తిరుమల : కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో పాటు, నేను, నా భార్య అన్న కుటుంబం మాత్రమే స్థిరపడుతోంది. బంధాలు, బంధుత్వాలకు విలువలేని కాలం ఇది. ఆస్తుల పంపకాల విషయంలో బంధుత్వాలకు విలువ దక్కడం లేదు. ఆస్తులే పరమావధి అనుకుంటున్న వారు ఎంతకైనా తెగిస్తున్నారు. కొన్ని బంధాలు మనిషి పెరిగి పెద్దయ్యాక ఏర్పరుచుకుంటాడు. స్నేహితులు, జీవిత భాగస్వామి ఇవన్నీ ఈ కోవకే చెందుతాయి. అయితే, ఏ బంధం ఎప్పుడు, ఎందుకు ఏర్పడుతుందో ఊహించలేం. ఒకసారి ముడిపడిన బంధాన్ని తుంచు కోకుండా ఉండటం మన ప్రవర్తనలోనే ఉంటుంది. ఆస్తి కోసం సోదర బంధాన్ని వదులుకోవడానికి సిద్ధపడతారు కొందరు. అదే ఆస్తిపాస్తులకు ఎక్కడ ఎసరు పెడుతుందో అని ఆప్యాయంగా పలకరించే సోదరికి కనిపించకుండా ముఖం చాటేసే వాళ్లూ ఉన్నారు. అవసాన దశలో ఉన్న తల్లిదండ్రులను భారంగా భావించి పేగుబంధాన్ని మరచి వారిని వృద్ధాశ్రమాల్లో పడదోసే ప్రబుద్ధులూ కోకొల్లలు. తన,పర అన్న భేదాలు పక్కన పెట్టి తల్లిదండ్రులతో తలపడడం, అన్నదమ్ములతో ఘర్షణ పడడం, అక్కా చెల్లెళ్లలతో గొడవలు పడడం అన్నది చూస్తున్నాం. కేవలం ఆస్తుల కోసమే ఇలా చేయడం దారుణం. బంధుత్వాలు పుట్టుకతో ఏర్పడతాయి. పుట్టగానే తల్లిదండ్రులనే బంధం కలుగుతుంది. ఆ ఇంట్లో వాళ్లతో రక్త సంబంధం ఏర్పడుతుంది. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, చిన్నమ్మ, పెద్దమ్మ, పెద్దనాన్న, మామయ్య ఇలాంటి బంధుత్వాలు పుట్టుకతో సహజంగా ఏర్పడతాయి. ఏ బంధ మూ శాశ్వతం కాకపోవచ్చు. కానీ, భౌతికంగా జీవించి ఉన్నంత కాలం వాటిని కాపాడుకోవడం మానవ ధర్మం.పసితనంలో అమ్మ తప్ప మరో బంధం తెలియదు. కాస్త పెద్దయ్యాక నాన్న, అన్నదమ్ములు అన్న స్పృహ కలిగి వారితో అనుబంధం పెరుగుతుంది.వాటిని నిలుపుకోవడం అంత కష్టం. లౌకిక ప్రపంచంలో అందరూ తోడు కోరుకునేవారే! కానీ, ఒకానొక దశలో ఏ బంధం కోసం అంతగా ఎదురుచూశారో, అదే బంధాన్ని ప్రతిబంధ కంగా భావిస్తుంటారు. అవసరార్థం ఏర్పరుచుకున్న బంధాల్లో ఇలాంటి కప్పదాటు వైఖరులు కనిపిస్తుంటాయి.



ఆధ్యాత్మికం



## కొడంగల్‌లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**కొడంగల్ జులై20 నినాదం న్యూస్**
వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కొడంగల్ పట్టణంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పట్టణం లోని వడ్డెర కాలనీలో ప్రజలతో మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలైన గృహజ్యోతి, పై ఆరా తీయగా ఉచిత విద్యుత్ లో భాగంగా తమకు జీరో బిల్లు వర్తిస్తుందని చెప్పారు. గ్యాస్ సబ్సిడీ కి సంబంధించి తమకు ఖాతా ఉన్న బ్యాంకు లో అడిగి తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు.పట్టణ కేంద్రంలో నిర్మించిన, రోడ్లు, మురుగు కాలువల ను పరిశీలించారు. వర్షాకాలం కారణంగా ఎక్కడ కూడా మురుగు నీరు నిలిచి ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవనాన్ని పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తిచేసి,అన్ని రకాల సదుపాయలతో వాడుకలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత ఇంజనీయర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంబడి కడ అధికారి వెంకట్ రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితోనే విద్య, వైద్యం సాధ్యం

**- ఎమ్మెల్యే వంశీకృష్ణ**



**మహేశ్వరం, జులై 20 (నినాదం న్యూస్)**
వైద్య విద్య ఆరోగ్య అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమని డాక్టర్ చిక్కుడు అనురాధ ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో మెగా కార్డియాక్ క్యాంపు కార్యాలయంలో ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో ప్రారంభించారు. డాక్టర్ చిక్కుడు అనురాధ సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నల్లమల్ల ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఈ మెగా కార్డియా క్యాంపును కేర్ హాస్పిటల్ వారి సారాధ్యంలో ఏర్పాటు చేయడమైందన్నారు. ఎవరికైనా గుండె ఎముకలు న్యూరో సంబంధిత అటువంటి వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ క్యాంపును ఉన్నటువంటి డాక్టర్లచే చూపించుకొని అత్యవసరమైన చికిత్సలు ఉంటే కూడా కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ప్రభు, డాక్టర్ మహేష్, కేర్ హాస్పిటల్ సిబ్బంది సాహితీ పారామెడికల్
విద్యార్థులు పాల్గొన్నారు.

## పబ్లిక్ వాయిస్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 20 నినాదం న్యూస్ :**
పబ్లిక్ వాయిస్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేణు జన్మదినం సందర్భంగా వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు శనివారం పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పడిగళ్ల అశోక్ మాట్లాడుతూ వేణు ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి స్వతగా కష్టపడి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ఉన్నత స్థాయికి ఎదిగి గత 13 సంవత్సరాలుగా హైదరాబాద్ సూరారం మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జిగా పని చేస్తూ ఇటు పబ్లిక్ వాయిస్ ఫోరంలోనూ అటు సామాజిక ఉద్యమాలలోనూ కుటుంబ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారని అన్నారు. మెడికల్ పరంగా వందలాది మందికి తన సేవలు అందించాడు అటుతన వృత్తికి ఇటు సమాజ సేవకు పబ్లిక్ వాయిస్ పోరం కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వాడని ఆయన లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. సమాజంలో ఆదర్శవంతంగా నడుచుకున్నటువంటి వేణు మరణము వారి కుటుంబానికి, పబ్లిక్ వాయిస్ పోరానికి తీరని లోటు అన్నారు. వేణు మా మధ్యలో లేకపోయినా ఆయన మాతో గడిపిన జ్ఞాపకాలను స్మరించుకుంటూ టీం సభ్యులందరము ఆయన అడుగుజాడల్లో నడవడానికి ప్రయత్నిస్తూ తమ వంతు కృషి భవిష్యత్తులో కొనసాగిస్తామని అన్నారు.

## వన మహోత్సవం
## మానవ మనుగడకు నవనోత్సావం

**- కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్, జులై 20 (నినాదం న్యూస్)**
వనమహోత్సవం చేపట్టడం వాటిని సంరక్షించడం మానవ మనుగడకు నవనవోత్సవమని, పచ్చని చెట్లు భవిష్యత్తు తరాలకు మంచి భరోసా ఇవ్వడమేనని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్లో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, చెట్లను పెంచడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే భాధ్యతను స్వీకరించాలని, నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. అనంతరం సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి వ్యక్తి తమ విద్యుత్ ధర్మాన్ని పాటించి మొక్కలు నాటి వాటి సంరక్షించే బాధ్యతను విధిగా పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు రషీద్ బేగ్, లాల్ మహమ్మద్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నకిలీ నోట్ల ముఠా గుట్టు రట్టు

**జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 20 నినాదం న్యూస్:**
నకిలీ నోట్ల చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు గుట్టు రట్టు చేశారు. ఈ మేరకు శనివారం నాడు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నాడు 19.07.2024 నాడు ఉదయం 8:00 గంటలకు తాండూర్ పట్టణంలోనీ రైల్వే స్టేషన్ సమీపంలో నమ్మదగిన సమాచారం మేరకు మండిగి చంద్రయ్య అలియాస్ చంద్రప్ప తండ్రి దుర్గప్ప, (51) వృత్తి బండల వ్యాపారం కులం ముదిరాజ్, నివాసం అయ్యప్ప నగర్, తాండూర్ వికారాబాద్ జిల్లాను అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద 500 రూపాయల నకిలీ నోట్లు 90 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. చంద్రప్ప సమాచారం మేరకు మిగతా నిందితులు అయిన 1. ఇచ్చాపురం జగదీష్, 2. బడుగంటి వీర వెంకట రమణ, 3. ప్రగల్లపాటి శివకుమార్‌లను ఇచ్చాపురం జగదీష్ నివాసం ఉండే మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లంపేటలోని ఎస్ఆర్ఎస్ వృషభాద్రి అపార్ట్మెంట్లో ఉండగా అదుపులోకి తీసుకొని జరిగిందన్నారు. వారి వద్దనుండి నకిలీ 500 రుపాయల నోట్లు 1500 విలువ మొత్తం 7,50,000 రూపాయలు, నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించిన కంప్యూటర్ మానిటర్, సి పి యూ , ప్రింటర్, పేపర్లు, రిబ్బన్ మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోడం జరిగిందని తెలియజేశారు.

**నిందితుల వివరాలు ఇలా..**
మండిగి చంద్రయ్య చంద్రప్ప తండ్రి దుర్గప్ప, 51 సం, వృత్తి బండల వ్యాపారం, కులం ముదిరాజ్, నివాసం ఇంధర్ చెడ్, బషీరాబాద్ మండలం ప్రస్తుత నివాసం అయ్యప్ప నగర్, తాండూర్ వికారాబాద్ జిల్లా. ఇచ్చాపురం జగదీష్ తండ్రి లక్ష్మయ్య, వయస్సు 42 సం, కులము చాకలి, వృత్తి మాజీ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, మార్కెటింగ్ నివాసం సుంకరిపేట విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత నివాసం మల్లంపేట బాచుపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.గత నేర చరిత్ర గతంలో ఇతను బ్యాంక్ ఆఫ్ బరోడా జహీరాబాద్ బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేస్తున్నపుడు బ్యాంక్ నిధులను దుర్వినియోగం చేసినందుకు ఇతనిపై సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు కాగా ఒక నెల సంగారెడ్డి జిల్లా కంది జైలులో ఉన్నాడు. బడుగంటి వీర వెంకటరమణ వెంకీ తండ్రి కనకరాజు వయస్సు 27 సం, వృత్తి వెల్డర్ కులము పద్మశాలి నివాసము నరసాపురపుపేట గ్రామం, రామచంద్రాపురం మండలం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్. గత నేర చరిత్ర గతంలో ఇతను నకిలీ నోట్లు చలామణి చేసినందుకు రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నందు కేసు నమోదు అయ్యింది. అలాగే గంజాయి అక్రమ రవాణా చేసినందుకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ నందు కేసు కాగా మూడు నెలలు సంగారెడ్డి జిల్లా కంది జైలులో ఉన్నాడు. అప్పుడు ఇతనికి జైలులో ఇచ్చాపురం జగదీష్ తో పరిచయం ఏర్పడింది. అలాగె వద్యాది మాడుగుల పోలీస్ స్టేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా నందు కూడా గంజాయి అక్రమ రవాణా చేసినందుకు కేసు నమోదు అయింది . ప్రగల్లపాటి శివకుమార్ తండ్రి రంగారావు వయస్సు 43 వృత్తి ఫోటోగ్రాఫర్ కులము వైశ్య నివాసము తమరాడ గ్రామము కిర్లంపూడి మండలం తూర్పుగోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్. స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు:- 1590 నకిలీ 500 రూపాయల నోట్లు విలువ రూ.7,95,000, కంప్యూటర్, ప్రింటర్, పేపర్, రిబ్బన్ 3. మొబైల్ ఫోన్లు 5. నకిలీ నోట్ల చలామణి పైన చట్టరీత్యా కటినమైన చర్యలు ఉంటాయి.

నిరక్షరాస్యులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, రద్దీగా ఉండే వ్యాపార సముదాయాలను, లక్ష్యంగా చేసుకొని నేరస్తులు దొంగ నోట్లను చలామణి చేస్తుంటారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. దొంగ నోట్లకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించాలన్నారు.

నాలుగురు నిందితులను గౌరవ న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరుగుతుంది ఎస్పీ తెలియజేశారు. బాలకృష్ణ రెడ్డి డిఎస్పి తాండూరు అధ్వర్యంలో జి.సంతోష్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, తాండూర్ టౌన్ పిఎస్ రాములు, ఎస్సై అంజద్, సి హెచ్ శివ కుమార్ పీసీ, జి సాయప్ప, పీసీ షబీల్ పీసీ , మరియు ప్రభులింగం పోలీసులు నిందితులను మరియు నకిలీ కరెన్సీ పెట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించినారు. వారికి తగిన ప్రోత్సాహకాలు అందించబడతాయి ఎస్పీ తెలియజేశారు.

# సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**మహేశ్వరం, జులై 20( నినాదం న్యూస్)**
సుల్తాన్ బజార్ డివిజన్ పరిధిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసిపి సంపత్ కుమార్, సీఐ రాంబాబు ఆదేశం మేరకు సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆర్ ఎస్ ఐ నిరంజన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ డ్రైవ్లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులు కలిగిస్తున్న లోడ్ బండ్లు, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలను విధించినట్టు తెలిపారు. రోడ్డుపైనే ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్టయితే వాహన యజమానికి మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ. 2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. లైసెన్స్, ఎలిమెంట్, సీట్ బెల్ట్ 10 ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను పట్టుకున్నారు. బాలురు తల్లిదండ్రులతో పాటు వారికి వాహనాలు ఇచ్చి యజమానులను కౌన్సిలింగ్




హాజరు కావాల్సి ఉంటుందని ఎస్ఐ చెప్పారు. ఆ తర్వాత న్యాయస్థానం ముందు హాజరై జరిమానా కూడా చెల్లించాలన్నారు. తల్లిదండ్రులు యజమానులు ఎట్టి పరిస్థితులలో మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. దాడులు కొనసాగిస్తామని చెప్పారు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫారంను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**మహేశ్వరం, జులై 20 (నినాదం న్యూస్)**
కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి మైసమ్మ దేవాలయంలో గల కొత్త కరెంటు ట్రాన్స్ ఫారంను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. మైసిగండి మైసమ్మ గుడి దగ్గర ఆశ్రమ పాఠశాలతో పాటు మైసమ్మ దగ్గర ఉన్న నివాసితులకు, షాప్ యజమానులకు కరెంట్ తో శతమతమవుతున్న సందర్భంగా నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి అందరికి కరెంట్ సమస్యలు తీర్చిన ఎమ్మెల్యేకు స్థానిక నివాసులతో పాటు షాప్ యజమానులు, హాస్టల్ విద్యార్థులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ కరెంట్ విషయంలో కాంగ్రెస్ పార్టీ తగు చిద్ద శుద్ధితో ఉందని వినియోగదారులకు ఇప్పటికే 200 యూనిట్స్ వారికీ ఫ్రీ కరెంట్ అందిస్తుంది అని వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని వారికి ప్రజా ప్రభుత్వంలో తగు న్యాయం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ రైతుల ప్రభుత్వం అని ఇప్పటికే రైతు రుణ మాఫీ చేసి మాట నిలుపుకుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. అధికారులు సహితం ప్రజల సమస్యలు వెను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతగా చెట్లను నాటి రక్షించాలి

**శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి**

**మహేశ్వరం, జులై 20 (నినాదం న్యూస్)**
మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారంఅయన ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గేటు సమీపంలో ఉన్న వెంచర్ ప్రాంతంలో సీఐ ప్రమోద్ కుమార్, ఎంపీడీవో మాధురి, ఎస్సై వెంకటేష్, ఫారెస్ట్ అధికారి దేవేందర్‌లతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు, వర్షాలు అధికంగా కురిసేందుకు మొక్కలు దోహదం చేస్తాయని, అడవులు ఎక్కువగా ఉన్నచోటనే వర్షాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కాలుష్యం వల్ల కలిగే పరిణామాలు, ఇటీవల కరోనా ఉదంతం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. మొక్కలు నాటే బాధ్యత ఒక్క ప్రభుత్వానిది మాత్రమే కాదని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ మొక్కలు నాటాలనికోరారు. ప్రత్యేకించి రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని చెప్పారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఈ సంవత్సరం 66 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ,మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్క సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని, మొక్కలు నాటే కార్యక్రమం మన భవిష్యత్తుకు సంబంధించిందని, ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అన్ని స్థలాలలో అలాగే రహదారులకు ఇరువైపులా అన్నిచోట్ల మొక్కలు నాటాలని కోరారు. వనమహోత్సవం లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో. కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా మాజీ ఎంపీపీఅనిత విజయ్, ఆమనగల్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వసుపుల మానయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్, కృష్ణా నాయక్, విజయ్ రాథోడ్, కాలేమల్లయ్య, పర్వతాలు, రాఘవేందర్, ఎంగలి ప్రసాద్, ఖాదర్, శ్రీనివాస్ రెడ్డి, మైసయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం

**• కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 20 నినాదం న్యూస్:**



కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారని, ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్పీజీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

## మాజీ మంత్రిని సన్మానించిన వడ్ల




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 20 నినాదం న్యూస్ :**
వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి విజయరామారావును జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డితో కలిసి వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధారూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, రొంపల్లి మాజీ ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ రైతుబంధు అధ్యక్షులు పులుమద్ది వెంకటయ్య, రుద్రారం వెంకటయ్య, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పరమేష్, శ్రీను, ఆనంద్, ఉప సర్పంచ్ యాదయ్య, యువ నాయకులు రాజు, మొల్లప్ప, కృష్ణ, జనార్ధన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ సర్టిఫికేట్స్ అందజేత



**కోడంగల్ జులై 20 నినాదం న్యూస్**
కోడంగల్ పట్టణంలోని విబిఆర్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్లో శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు కోచింగ్ సెంటర్ నిర్వాహకులు వి.భీమరాజు సర్టిఫికేట్‌లు శనివారం అందజేశారు. తమ కంప్యూటర్ సెంటర్లో మూడు నుండి ఆరు నెలల కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.నేటి కాలంలో కంప్యూటర్ వాడకం పెరిగిపోయిందనీ, ప్రతి పనికి కంప్యూటర్ వాడవలసి వస్తుందనీ, కంప్యూటర్ ఆవశ్యకతను తెలిపారు. తమ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం

**- కౌన్సిలర్ శంకర్ నాయక్**



**కోడంగల్ జులై20 నినాదం న్యూస్**
కోడంగల్ మున్సిపల్ పట్టణంలోని మూడవ వార్డుకు చెందిన ముచ్చే ఈశ్వరయ్య మరణించడంతో విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ శంకర్ నాయక్ శనివారం నాడు మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియలు నిర్వహించడానికి తనవంతుగా ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో శంకర్ నాయక్ తోపాటు వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

**కొడంగల్ జులై 20 నినాదం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్,కొడంగల్ మాజీ ఎమ్మెల్యే,ఆర్ గురునాథ్ రెడ్డి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. శనివారం కోడంగల్ పట్టణంలో ఆకస్మికంగా తనిఖీ చేయడానికి వెళ్ళిన కలెక్టర్‌ను స్థానికంగా ఉన్న గురునాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణం లోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో సమావేశమయ్యి స్థానిక పరిస్థితులను కలెక్టర్‌కు వివరించారు. గురునాథ్ రెడ్డి తనయుడు, మున్సిపల్ చైర్మన్ ఆర్. జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన, ఎమ్మెల్యే కాలే

**చేవెళ్ల జులై 20( నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూల బొకే అందచేసి శాలువ తో సత్కరించారు. చేవెళ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలి

**- ప్లకార్డులతో ఉపాధ్యాయులు నిరసన**




**చేవెళ్ల జులై 20(నినాదం న్యూస్):-**
ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని చేవెళ్ళ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో జీతాల కోసం ఉపాధ్యాయులు ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టేనవతి మాట్లాడుతూ 20వ తారీకు వచ్చినప్పుడుకి ఇంతవరకు జీతాలు రాలేదని ప్రతి నెల ఈ విధంగానే జరుగుతుందని, దీనివలన బ్యాంకు ఈఎంఐలు, ఇంటి అద్దె చెల్లించలేక కుటుంబ ఆర్థిక పరిస్థితి భారంగా ఔతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వెంటనే స్పందించి 010 ట్రెజరీ ద్వారా ఒకటో తారీకు జీతాలు చెల్లించాలని అన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 11 సంవత్సరాలు గడిచిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే ప్రమోషన్స్ బదిలీలు చేపట్టాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, డిమాండ్ చేశారు. అంతే కాకుండా 3 నెలల నుండి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, వంశీధర్ రెడ్డి లక్ష్మీప్రసాద్ గౌడ్ ,రుక్మిణి,శ్రీదేవి,మల్లీశ్వరి,ఆస్మా ఆమీర్ ,అనంత , యశోద, సుధీర,ఆంజనేయులు శ్రీనివాస్, శివ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యం శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి : సిఐ



**మహేశ్వరం, జులై 20 (నినాదం న్యూస్)**
ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తిలు అన్నారు. శనివారం కల్వకుర్తి నియోజకవర్గం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రడ్డి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వైద్యుల రెండవ రోజు కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సభ్యులు నరేందర్ గౌడ్, మల్లయ్య, రమేష్ నాయక్, కొండల్, యూసుఫ్, గణేష్, హుస్సేన్, రఘు, శ్రీపతి, శేఖర్, శ్రీను, కళ్యాణ్, మహేష్ నేతృత్వంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరాన్ని చేపట్టారు. ఉచిత వైద్య సేవలు సౌజన్యతో వెల్దండ పరిధిలోని ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ,ఎస్ఐ, ఫౌండేషన్ సభ్యులు వైద్య అధికారుల చే శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో స్థానిక ప్రజలు కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించి తదితర, పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగానే ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని వాగులో నీట మునిగి ఎద్దు మృతి

**ఆళ్లపల్లి జులై 20 నినాదం న్యూస్**
మండల పరిధిలోని అనంతోగు గ్రామానికి చెందిన గొగ్గెల సమ్మయ్య చెందిన సుమారు 40,000 వేల విలువగల ఎద్దు వాగులో నీట మునిగి మృతి చెందింది. సమ్మయ్య రోజువారీగా వాగు వడ్డున మేత మేయడం కోసం ఉదయం కొయ్యకి కట్టేసి ఇంటికి వచ్చి సాయంత్రం సమయంలో ఇంటికి తోలుకొద్దామని వెళ్లి ఎద్దును ఇప్పి తీసుకొచ్చే క్రమంలో ఎద్దు మెడలో తాడు ఉన్నది రైతు గమనించకపోవడంతో వాగు దాటే క్రమంలో వంతెన పిల్లర్స్ కు తాడు చిక్కుకొని నీట మునిగి మృతి చెందిందని బాధిత రైతు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## అమ్మవారిని దర్శించుకున్న భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ చౌహాన్

**మహేశ్వరం, జులై 20 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం కుర్మల్ గూడ పరిధిలోని శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో టైగర్ పాండు ఆధ్వర్యంలో భక్తులు, భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, సబ్ రిజిస్టర్ పూర్యి నాయక్, బంధువు మిత్రులు స్నేహితులు, గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్, స్థానిక భక్తులు టిక్ లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాక్ పతి నాయక్, బిజెపి నాయకులు



రాములు నాయక్, జనసేన ఆర్గనైజేషన్ సెక్రటరీ రూప్ సింగ్, సీనియర్ నాయకులు సుదీర్ నాయక్, సీతారాం నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి బంగారు మైసమ్మ దేవాలయాన్ని శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతో షాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టుగా చైర్మన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం నిర్వహించిన అమ్మవారిని పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలి పారు. ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో జరుగుతుందన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో నిత్యం పూజ పునస్కారాలు జరుగుతునే ఉంటాయన్నారు. అనంతరం స్థానిక భక్తులు వారికి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్ స్థానిక భక్తులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జల దిగ్భధంలో వినాయక నగర్

- ఇళ్లు మునిగి ప్రజలు అవస్థలు
- ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న అధికారులు

**మణుగూరు జూలై 20( నినాదం న్యూస్) :**
గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో మణుగూరు పట్టణంలో తట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో మునిగిపోయాయి. ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మణుగూరులో లోతట్టు ప్రాంతాలైన వినాయక్ నగర్ సుందరయ్య నగర్ శివలింగాపురం బాపన కుంట తదితర గ్రామాల్లో భారీ వర్షాలకు వరద నీరు ఇళ్లల్లోకి వచ్చి చేరడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వరద నీరు అంతా ఈ గ్రామాల్లో చేరడంతో నీరంతా ఇళ్లల్లోకి చేరి జనం అంత నానా అవస్థలు పడుతున్నారు. భారీ వర్షాలు తగ్గకపోవడంతో ముంపు ప్రాంత వాసులు అందరికీ పునరావస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇళ్లల్లో సామాన్లు సదురుకునే సమయం లేకపోవడంతో ఇళ్లలోకి నీరు వచ్చి చేరడంతో నీళ్లలో పురుగు పుట్ట పాములు సైతం ఇళ్లల్లో తిరుగుతున్నట్లు బాధితులు పేర్కొన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల తవ్వకాల్లో పోసిన మట్టి దిబ్బలతో నీరంతా గ్రామాలు వైపు రావడంతో ఈ లోతట్టు ప్రాంతాలన్నీ మునుగుతున్నట్టు బాధితులు పేర్కొంటున్నారు. మూడు వైపులా వర్షపు నీరు వెళ్లే అవకాశం లేకపోవడంతో ఆ నీరంతా గ్రామాల్లో చేరి

మణుగూరు పట్టణంలో జలదిగ్బంధంలో ఉన్న వినాయక నగర్ దృశ్యం



ముంపు గురవుతున్నట్లు గ్రామస్తులు బాధితులు పేర్కొంటున్నారు. బాధితుల విజ్ఞప్తి మేరకు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో స్థానిక తహసీల్దార్ రాఘవరెడ్డి మున్సిపల్ కమిషనర్ శివరామ ప్రసాద్ ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని జిల్లా అధికారులకు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తామని వారు పేర్కొన్నారు. సింగరేణి మట్టి తవ్వకాల ప్రాంతాల్లో నుంచి వచ్చే నీరును కాలువలు ద్వారా చెరువులోకి మళ్ళించే విధంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. వర్షపు నీరు అంతా పల్లపు ప్రాంతాల్లోకివచ్చి చేరడంతో ముంపు ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులను మైదాన ప్రాంతంలో తరలి వెళ్లాలని అధికారులు సూచించారు. వరద బాధితులంతా ముంపు గురైన ఇళ్లల్లో ఉంటూ నరకయాతన పడుతున్న అధికారులు మాత్రం పునరావస్ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటగంటకు వరద నీరు పెరగడంతో ఎటువైపు వెళ్లాలో అర్థం కాని స్థితిలో వరద బాధితులు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు పునరావస్ కేంద్రాలను ఏర్పాటు చేసి మమ్మల్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


ఇళ్లలో నీరు చేరడంతో నీళ్లలోనే తిరుగుతున్న మహిళల దృశ్యం

## భారీ వర్షాలకు ముందస్తు చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 20(నినాదం న్యూస్)**
భారీ వర్షాల నేపథ్యంలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ, మునిసిపల్, పంచాయతీ రాజ్, ఇర్రిగేషన్ అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డ్రెయిన్స్‌లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు కలగకుండా ప్రతి డ్రెయిన్ నుండి వర్షపు నీరు ఆటంకం లేకుండా ప్రవహించేలా చూడాలన్నారు. జిల్లాలోని నీటి వనరుల నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రిజర్వాయర్, చెరువుల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన తెలిపారు. పొంగుతున్న వాగులు, నిండివున్న చెరువుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకువాలన్నారు.నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టుల వద్ద రాకపోకలు నిలిపి,



బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటుచేయాలని, బాధ్యత గల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కూలిపోయే ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పాఠశాల, గ్రామ పంచాయతీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.

వ్ు న రా వా న కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ వైర్లు తెగిపోతే వెంటనే మరమ్మత్తులు చేయాలని, వ్రేలాడే విద్యుత్ తీగలు, ఇండ్ల పై నుండి వెళ్లే తీగలు, రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్ల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ షాక్ లతో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వలు ఉండకుండా, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యుత్, మునిసిపల్, ఇర్రిగేషన్ తదితర శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, విద్యుత్ ఎస్ఇ సురేందర్, ఆర్డీవోలు, ఎంపిడిఓ లు, తహాశీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయంలోనూ పట్టించుకోరా ?

- పాము కరిచి వచ్చిన ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్యం కరువు
- ముచ్చట్లకు పరిమితమైన డాక్టర్లు

ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో నిర్లక్ష్యంపై ప్రజలు అసంతృప్తి

**ఖమ్మం జిల్లా, జూలై 20 (నినాదం న్యూస్)**
పాము కరిచిన డాక్టర్లు పట్టించు కోకుండా ముచ్చట్లకు పరిమితమైన ఘటన ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా.. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన బి.వెంకటమ్మ (70) కూలి పనిలో భాగంగా శనివారం నాడు పొలంలో పనికి వెళితే పాము కాటు వేసింది. దీంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ఒపి రాయడానికి సుమారు 15 నిమిషాలు ఆ తరువాత మళ్ళీ లోపలికి వెళితే టెస్టు చేయించుకొని రండి అంటూ ఆ తరువాత ఫైల్ తీసుకొని రండి అంటూ టైం వేస్ట్ చేసిన డాక్టర్లు ముగ్గురు డాక్టర్లు ఒకే చోట కూర్చొని నవ్వుతూ ముచ్చట్లు పెట్టుకుంటూ జోకులు వేసుకుంటూ సమాధానం చెప్పడంతో కనీసం పాము కరిచి నడవలేని స్థితిలో ఉన్న మహిళను కుర్చీ లోంచి లేచి వచ్చి చూడరా మేడం అని అడిగితే అరవకండి అంటూ దురుసుగా వ్యవహరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మంచి వైద్యం అందించాల్సిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నిరుపేద ప్రజలకు వైద్యం అందే పరిస్థితులు కనిపించడం లేదు. నిర్ణీత సమయానికి ఉదయం రావాల్సిన వైద్య సిబ్బంది తమకు నచ్చిన సమయానికి వస్తూ మధ్యాహ్నం లోపే ఇంటిదారి పడుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా బాధితురాలు వెంకటమ్మ మాట్లాడుతూ ముగ్గురు మంత్రులు ఉన్న ఇలాకలో ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్య సిబ్బంది పేషెంట్లపై వ్యవహరిస్తున్న తీరు నిర్లక్ష్యం సరైనది కాదని ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ వైద్యం కోసం వచ్చిన ప్రజలను బానిసలుగా చూడటం సరైనది కాదని దీనిపై జిల్లా వైద్యశాఖ తక్షణమే చర్యలు తీసుకొని పేషంట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. తన లాగా వేరొక పేషెంట్‌కు ఇబ్బంది కలగకుండా చూడాలని జిల్లా అధికా రులను, ముగ్గురు మంత్రులను సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.





## చెట్టు ఢీకొట్టిన స్కూలు బస్సు

**- తప్పిన ప్రమాదం**

**- స్వల్ప గాయాలతో బయటపడ్డ పాఠశాల విద్యార్థులు**

**కాప్రా /జవహర్ నగర్, జులై 20:నినాదం న్యూస్,**
ప్రైవేటు పాఠశాలకు చెందిన స్కూలు బస్సు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి చెట్టును ఢీకొట్టాడు. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని డంపింగ్ యార్డ్ సమీపంలో స్వామి నారాయణ గురుకుల పాఠశాలకు చెందిన బస్సు వెలుతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని డ్రైవర్ తప్పించబోయి చెట్టును ఢీకొట్టగా విద్యర్థులకు స్వల్ప గాయలు అయ్యాయి. విద్యార్థులను సమీపంలోని హాస్పిటల్ కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా ప్రమాదమేమి లేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై జవహర్ నగర్ పోలీసులను వివరణ అడుగగా ఫిర్యాదు అందలేదని తెలిపారు.



## చదరంగంతో మెదడుకు పదును

**- ప్రిన్సిపాల్ వంశీ**

**కోడంగల్ జులై 20 నినాదం న్యూస్**
కోడంగల్ పట్టణంలోని శ్రీనేతాజీ విద్యాభవన్ పాఠశాలలో అంతర్జాతీయ చెస్ డే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ మాట్లాడుతూ అంతర్జాతీయ చెస్ సమాఖ్య 20 జూలై 1924న స్థాపించబడిందని,ఈ క్రమంలోనే జూలై 20ని అంతర్జాతీయ చదరంగ దినోత్సవంగా జరుపుకోవాలనే యునెస్కో సూచనలతో అప్పటి నుంచి జులై 20న అంతర్జాతీయ చదరంగ దినోత్సవం జరుపుకుంటున్నారనీ వివరించారు. 1966లో జూలై 20న మొదటి అంతర్జాతీయ చెస్ దినోత్సవం జరుపుకున్నారనీ, అప్పటి నుండి ప్రతి సంవత్సరం చందరంగం ప్రియులు ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. ఈ రోజు అంతర్జాతీయ చదరంగ దినోత్సవం సంధర్భంగా చాలా చోట్ల చదరంగం పోటీలు నిర్వహిస్తారనీ, చదరంగం ఆడాలంటే మెదడుకు పని పెట్టాల్సిందే అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రతిఒక్కరూ మొక్కలను పెంచాలి

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**- శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 20(నినాదం న్యూస్)**
పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నేడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల లో స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ తో కలసి పోలీస్ కమిషనర్ స్కూల్ మైదానంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, నగరాలు, గ్రామీణప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందిస్తే జీవ వైవిధ్యంలో సమతుల్యత సాధించవచ్చని అన్నారు. వాతావరణంలో ఆక్సిజన్ స్థాయి పెంచే మొక్కలను నాటే బాధ్యతను ప్రతి ఒక్కరూ స్వీకరించాని అన్నారు. ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు, వన మహోత్సవ కార్యక్రమ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# పిచ్చి మొక్కల్లో.. పార్కు

**- పట్టింపులేని పట్టణ మున్సిపల్ అధికారులు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 20 నినాదం న్యూస్:**
అందరి ఆరోగ్యం, ఆహ్లాదం వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఆరోగ్యం ఆహ్లాదానికి దూరమవుతున్నారు. మున్సిపల్ కేంద్రం కాలనీలో ఉన్న పార్కుల నిర్వహణను పట్టించుకోకపోవడంతో అధ్వానం గా మారాయి. పట్టణంలోని 15వ వార్డు పార్కులో అసలే వర్షాకాలం కాబట్టి పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి. జిమ్ పరికరాల చుట్టూ విపరీతంగా పిచ్చి మొక్కలు పెరగడంతో కాలనీవాసులు జిమ్ చేయడానికి వీలు లేకుండా పోయింది. పార్కులో వేసిన మ్యాట్ పరికరాలు ఊడిపోయిన కూడా పట్టించుకునే నాధుడే కరువయ్యారని కాలనీవాసులు వాపోతున్నారు. జిమ్ పరికరాల చుట్టూ వర్షపు నీరు నిలిచి వినియోగానికి పనికి రాకుండా పోతున్నాయి. వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో 33 వార్డుల్లో సుమారు 70 వేల నుంచి లక్ష జనాభా ఉంటుంది. మున్సిపల్ అధికారులు మున్సిపల్ కార్యాలయ పనులు తప్ప క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్కులో పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు విరిగిపోయాయి. పార్కులలో జిమ్ వద్ద అడుగులు వేసి మ్యాటలు గుంతల మయమైనాయి. కాలనీవాసులు క్రీడా ప్రాంగణంలో వ్యాయమం చేయాలంటే ఎక్కడ నుండి ఏమి వస్తుందో అనే భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ వ్యాయామం



చేస్తున్నారు. మున్సిపల్ కేంద్రంలోని పార్కులలో పూల మొక్కలకు బదులుగా పిచ్చి మొక్కలు పెరిగాయి. పిచ్చి మొక్కలు పెరగడంతో పాములు వస్తాయని స్థానికులు వాపోతున్నారు. వృద్ధులు వాకింగ్ అనంతరం కూర్చోవడానికి పార్కులలో కనీసం బెంచ్ లు కూడా కరువయ్యా అని గుసగుసలు వినిపిస్తున్నాయి.పార్కులలో చిన్నపిల్లలు ఆడుకునే పరికరాలు విరిగిపోవడంతో పిల్లలు ఆడేందుకు ఇక్కట్లు పడుతున్నారు.

**పార్కులు ఉన్న అభివృద్ధిలో శూన్యం**

మున్సిపల్ కేంద్రంలో 33 వార్డులు ఉండగా కొన్ని వార్డులలో పార్కులు కనిపిస్తుంటాయి. ఎక్కువగా మున్సిపల్ పట్టణంలోని పలు కాలనీలలో ముందు చూపుతో పార్కుల కోసం స్థలాల కేటాయించడంతో అవినీటి ప్రజానీకానికి ఎంత ఉపయోగకరంగా ఉన్నాయి. పట్టణం నడి బొడ్డున విలువైన స్థలాలను పార్కుల కోసం కేటాయించిన నేటి పాలకులు మాత్రం వాటి అభివృద్ధి కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మున్సిపల్ కేంద్రంలో కొన్ని పార్కులను మాత్రమే పూర్తిస్థాయిగా అభివృద్ధి చేశారు. మిగిలిన పార్కులకు కేవలం ప్రహరి మాత్రమే నిర్మించి వదిలేశారు. మున్సిపల్ అధికారులు పాలకులను అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని స్థానికులు వాపోతున్నారు. దీంతో పార్కులన్నీ పచ్చటి ప్రకృతి లేక వేలవేల పోతున్నాయి. కేవలం యువకులు క్రికెట్ కబడ్డీ వంటి ఆటలాడుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతు న్నాయి. కనీసం పార్కులలో వాకింగ్ ట్రాకులు నిర్మించకపోవడంతో ఉదయం సాయం సమయాలలో వాకింగ్ చేయడానికి చాలామంది ప్రజలు ప్రధాన రహదారుల వెంట నడక సాగిస్తున్నారు. అభివృద్ధి చేసిన పార్కులలో సైతం సమయపాలన పాటించకపోవడంతో కాలనీవాసులు అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సి పల్ అధికారులు పార్కులపై పర్యవేక్షణ పెంచి పార్కుల అభివృద్ధికి స్పందించి పార్కులలోని పిచ్చి మొక్కలను తొలగించి పూల మొక్కలు నాటాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# నాణ్యతతో కోర్టు భవన నిర్మాణాన్ని నిర్మించాలి

- భవన నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలి
- కోదాడ కోర్టులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి
- నూతన బిల్డింగ్ పనులను పర్యవేక్షించిన జిల్లా జడ్జి
- జిల్లా జడ్జి యస్.గోవర్ధన్ రెడ్డి



**కోదాడ,జూలై 20 (నినాదం న్యూస్):** కోదాడలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవన నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని సూర్యాపేట జిల్లా జడ్జి గోవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించి శనివారం కోదాడలో కోర్టులను సందర్శించేందుకు మొదట సారిగా వచ్చిన సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలు వారికి పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కోర్టు పరిసర ప్రాంతాలతో పాటు నూతనంగా నిర్మించే కోర్టు స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. బార్ అసోసియేషన్ సభ్యులు నూతన భవన నిర్మాణంలో నాణ్యత లోపించకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కోదాడ కోర్టులో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దుకు కృషి చేస్తానన్నారు. బార్ అసోసియేషన్ నాయకులు వారిని శాలువా, పూలబొకేతో ఘనంగా సన్మానించారు.సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల. నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి,కోదాడ పట్టణ సీఐ రాము, ఎస్ఐ.మల్లేష్,న్యాయవాదులు వెజేల్ల. రంగారావు,ఎడ్లపల్లి.వెంకటేశ్వర్లు,అబ్దుల్ రహీం, బండి. వీరభద్రం, కోదూరు. వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, శరత్ కుమార్, మురళి,బండారు. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు..

## అనాథాశ్రమంలో జన్మదిన వేడుకలు



**కోదాడ,జూలై 20(నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రానికి చెందిన దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ గొల్ల వీరబాబు కుమార్తె గోళ్ళ పూజిత పుట్టినరోజు సందర్భంగా కోదాడ పట్టణంలోని అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా అనాధ పిల్లలకు అన్నదానాన్ని నిర్వహించి తన దాతృతను చాటుకున్నారు.

## త్రినిటి పాఠశాలలో ఇంటర్నేషనల్ మూన్ డే

**ఆకట్టుకున్న నీలి రంగు దుస్తులతో విద్యార్థుల ప్రదర్శన**



**చౌటుప్పల్, జుల్కై 20(నినాదం న్యూస్):** మొట్టమొదట జాబిల్లి (చందమామ)పై అడుగుపెట్టిన నీల్ ఆర్మ్స్ట్రాంగ్, హెడ్విన్ బస్ ఆల్డ్రిన్ జుల్కై 20వ తారీకు 1969 సందర్భంగా త్రినిటీ విద్యా సంస్థలో ప్రపంచ చందమామ(జాబిల్లీ) ఇంటర్నేషనల్ మూన్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అంతరిక్ష ప్రయాణ దుస్తులలో కాస్ట్యూమ్స్ అందరినీ ఆహ్లాదపరిచారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఉపాధ్యాయులందరూ నీలి రంగు దుస్తులలో వచ్చి నీలిరంగు గాలిబుడగలు నీలి రంగులలో (ఆకాశం) పాఠశాల ఆవరణను అలంకరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చందమామనే కాక అన్ని గ్రహాలను విహరించాలని ఆ దిశగా ప్రయోగాలు జరగాలని ఆశిస్తూ నీలిరంగు ప్రశాంతతకు ప్రేరణ విశాలమైన ఆకాశం లాంటి హృదయము కలిగి ఉండాలని జీవకోటి మనుగడ ఆకాశం వర్షిస్తేనే జరుగుతుందని ఉద్బోధించారు. కార్యక్రమాన్ని సంస్థల చైర్మన్ కెవిబి కృష్ణా రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు లోవ కుమారి,భార్గవి, సుమలత కరుణ,మౌనిక,వనజ తదితరులు పాల్గొన్నారు.

## అర్చక బదిలీల నిలిపివేత పట్ల హర్షం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 20 ( నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగుల బదిలీలను నిలిపివేయడం పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చకుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

**వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 20 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు అన్నారు.శనివారం హసన్ పర్తి ఎంపీడీవో ఆఫీస్ పక్కన ఉన్న ట్రైనింగ్ సెంటర్లో లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు హనుమకొండ, కాజీపేట హసన్ పర్తి, 55,56,65,66 డివిజన్ల పరిధిలో అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 80 మంది బాధితులకు మంజూరైన 28 లక్షల రూపాయల చెక్కులను లబ్బిదారులకు అందచేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్‌రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరామ్ నరసింహారెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, కార్పొరేటర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, అజయ్, శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు కొంక హరిబాబు, కనపర్తి కిరణ్, అయ్యాల రాంరెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, పోలేపాక అశోక్, మాజీ సర్పంచ్ విజయ్, మండల, గ్రామస్థాయిల నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, డివిజన్ల సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్ వాడీలో చేర్పించాలి



**నూతనకల్, జూలై 20 (నినాదం న్యూస్):** ఐదేళ్ల లోపు చిన్నారులను అంగన్ వాడీలో చేర్పించాలని మండల కేంద్రంలోని రేగిడితండా లో టీచర్ కమల శనివారం అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి రెండున్నర నుంచి ఐదేళ్ల వయసులోపు పిల్లలను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించి వారి ఆరోగ్యం విద్యపై దృష్టి సాధించాలని గ్రామీణ స్థాయి విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. తదనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈనాటి కార్యక్రమంలో సంఘ బంధం అధ్యక్షురాలు జాటోత్ సుభాని,టీచర్లు శ్రీదేవి, వెంకటేశ్వర్లు, భారతి, సుజాత, ఆయాలు లక్ష్మి ,బిబి, సుకన్య, చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా 117 వ వారోత్సవాలు

**బ్రాంచ్ మేనేజర్ గుగులోతూ శంకర్ నాయక్**





**గరిడేపల్లి జూలై 20 (నినాదం ):** సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండలం కీతవారిగూడెం శాఖ యందు ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా 117 వ వారోత్సవాలు నిర్వహించినట్లు బ్రాంచ్ మేనేజర్ గుగులోతూ శంకర్ నాయక్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ దేశంలోనే రెండో అతిపెద్ద బ్యాంకుగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఉండటం గర్వకారణం.బ్యాంక్ఆఫ్‌బరోడా లిమిటెడ్ బరోడా మహారాజు, సాయాజీరావు గైక్వాడ్ గుజరాత్‌లోని బరోడా రాచరిక రాష్ట్రంలో 20 జూలై 1908న బ్యాంకును స్థాపించి ఇప్పటివరకు తమ కస్టమర్లకు దిగ్విజయంగా సేవలందించడం గర్వకారణం అన్నారు.116 సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకొని 117వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న బ్యాంక్ ఆఫ్ బరోడా భవిష్యత్తులో మొదటి స్థానంలోకి రావాలని కోరు కుంటున్నామన్నారు. ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీఓబీ) ఇటీవల కాలంలో రెండు కొత్త డిపాజిట్ స్కీమ్లను ప్రకటించింది.బీఓబీ మాన్‌సూన్ ధమాకా డిపాజిట్ స్కీమ్ పేరుతో ఈరెండు కొత్త ఎఫ్‌డీ పథకాలను ప్రారంభించి,ఈ పథకాల్లో వడ్డీరేట్లుఅధికంగా అందించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలోఅసిస్టెంట్ మేయర్ నిగిడాలఉదయ్‌కుమార్,హిమబిందు, శోభారాణి, వికాస్,విజయ్,గోల్డ్ అప్రైజర్ ముత్తినేని కిరణ్,గన్న మట్టయ్య, అమరావరపు బాబు, ఖాతాదారులు పాల్గొన్నారు.


# లిస్టులో పేరు రానివారు ఆందోళన...?

**రుణమాఫీ తమకు వర్తిస్తుందా లేదా అనే గందరగోళం.. అధికారుల వద్దకు పరుగులు పెడుతున్న రైతులు...**

**కోదాడ,జూలై 20(నినాదం న్యూస్):** ప్రతిపక్షాల అంచనాలను తలకిందులు చేస్తూ సచివాలయంలో గురువారం సాయంత్రం రుణమాఫీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యా ప్తంగా మొత్తం 10.83 లక్షల మంది రైతులకు చెందిన 11.50 ఖాతాల్లో రూ.6,098 కోట్ల మేర నిధులను ప్రభుత్వం బ్యాంకుల ద్వారా జమచేసింది. నెల రోజుల వ్యవధిలోనే మూడు ఫేజ్లో స్కీమ్ అమలును కంప్లీట్ చేయాలని షెడ్యూలు రూపొందించుకున్న ప్రభుత్వం... తొలి విడతగా రూ.లక్ష లోపు రుణం ఉన్న రైతులకు మాఫీ చేసింది. గత ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీని నాలుగు విడతల్లో అసంపూర్ణంగా అమలు చేయగా ప్రస్తుతం ఒకే విడతలో మాఫీ చేయడంపై రైతుల తీవ్ర సంతోషం వ్యక్తం అవుతుంది...

**లిస్టులో పేరు రాకపోవడంతో రైతుల ఆందోళన...?**

లక్షలోపు ఉన్న రైతులకు మాఫీ ప్రక్రియ ప్రారంభించింది. అందులో భాగంగానే చాలామంది రైతులు అనంతగిరి మండలంలో 50నుండి 90 వేల మధ్యలో లోన్ తీసుకున్నవారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వాట్సప్ గ్రూప్లలో చక్కర్లు కొడుతున్న లిస్టులో రైతుల పేర్లు కనిపించకపోవడంతో ఆంధోళన చెందుతున్నారు. మాకు రుణమాఫీ అవుతుందో లేదో అనే సందిగ్ధంలో రైతులు ఆలోచనలో పడ్డారు. అనంతగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న రైతులు 2020-22 సంవత్సరంలో తీసుకున్న రుణాలు తీసుకున్న చాలామంది రైతుల పేర్లు వాట్సప్ గ్రూపులలో చక్కర్లు కొడుతున్న లిస్టులలో పేర్లు లేకపోవడంతో ఎవరిని ఆశ్రయించాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు,రైతులు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన ఓ రైతు తన పేరు మీద 25,000 తన భార్య పేరు మీద 15000, తన కుమారుడి పేరు మీద 10,000 సమీపంలోని కోఆపరేటివ్ బ్యాంకు నందు లోన్ తీసుకు న్నారు. కానీ వారి ముగ్గురి పేర్లలో ఏ ఒక్కరి పేరు కూడా లిస్టులో రాలేదని. అలాగే అదే గ్రామానికి చెందిన మరొక మహిళా రైతుకు కూడా తాను 25 వేల రూపాయల తీసుకున్నానని నాకు కూడా రుణమాఫీ వర్తించలేదని వారు ఆందోళన చెందుతున్నారు. ఇలా ప్రతి గ్రామంలో రుణమాఫీ కానీ వారి సంఖ్య రేషన్ కార్డు ఉన్న ప్పటికీ రుణమాఫీ కాకపోవడంపై కారణాలు అధికారులు చెప్పలేక పోతున్నారు. అసలు ఈ రైతులకు రుణమాఫీ వర్తిస్తుందా లేదా అనే విషయాన్ని ఏ అధికారి క్లారిటీ ఇవ్వడం లేదని రైతులు పేర్కొంటున్నారు.



**ఫిర్యాదులు తీసుకుంటున్న అధికారులు..**

రైతుల నుంచి వచ్చిన వినతులను మండల, జిల్లాస్థాయిలలో అధికారులు తీసుకుంటున్నా రు. అర్హతలు ఉండి రుణమాఫీ జరగని రైతులు భూమి పాస్ బుక్, బ్యాంకు ఖాతా బుక్, ఆధార్, ఉంటే రేషన్ కార్డుతో వెళ్లి అధికారులకు ఫిర్య దు చేసుకుని తీసుకున్న రుణం వివరాలను ఆయా మండలాలలో అధికారులకు రాతపూర్వ కంగా తెలియజేయాల్సి ఉంటుంది.

**సమస్యలు ఇవి..**

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా చాలామంది రైతులకు రుణమాఫీ జరగలేదు. రేషన్ కార్డు ప్రామాణికంగా ఉండడం, కొంతమంది రైతుల అకౌంట్లలకు ఆధార్ కార్డులు లింకు కాకపో వడం, మరికొంతమంది రైతుల ఆధార్ నంబర్లు తప్పుగా ఉండడం, పలు బ్యాంకులలో సంబందిత రైతుల అకౌంట్లు క్లోజ్అయి ఉండడం తదితర కార ణాలతో పలువురు రైతులకు రుణమాఫీ డబ్బు జమ కాలేదు. మరికొంతమంది రైతులు ఏ సంవత్సరం నుంచి ఏ సంవత్సరం వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నారనే విషయం తెలియకుండా ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ముందు.. తర్వాత తీసుకున్న రైతులు తమకు రుణమాఫీ ఎందుకు కావడం లేదు అంటూ అధికారులను నిలదీస్తున్నారు. రైతుల సమస్యలు విన్న అధికారులు వారికి నచ్చజెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది రైతులు అర్థం చేసుకుంటూ వెళ్ళిపోతుండగా.. చాలామంది స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ తమకు ఎందుకు రుణమాఫీ కావడం లేదంటూ అధికారులను గట్టిగా నిలదీస్తున్నారు.

## స్కూళ్లలో శానిటేషన్ పనులు పరిశీలన



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 20 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల లో మున్సిపల్ సిబ్బంది తో పారిశుధ్య పనులు నిర్వహించడం జరిగినది.అట్టి పనుల పురోగతి పాఠశాలలో నెలకొన్న స్థానిక సమస్యల పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బందితో చర్చించి పనులు త్వరగా పూర్తయ్యేలా విద్యాశాఖ అధికారులతో మాట్లాడిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్.అనంతరం అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన అమ్మ మాట, అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పాఠశాలలో పారిశుధ్య పనులు వారంలో ప్రతి శుక్రవారం చేపట్టాలని మున్సిపల్ జవాన్ కు సూచించారు.

## ప్రతి ఒక్కరు వన మహోత్సవంలో విధిగా పాల్గొని పండ్ల మొక్కలు నాటాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 20 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని తమ ఇండ్లతో పాటు పరిసరాల్లల్లో పండ్ల చెట్ల మొక్కలు నాటి సంరక్షించాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రజలను కోరినారు. వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 900 పండ్ల మొక్కలు, పువ్వులు, ఔషధ మొక్కలను ప్రజలకు పంపిణీ చేసినారు. మనం నాటిన మొక్కలను కాపాడుకున్నట్లయితే మన ఇంటి అవసరాలతో పాటు, ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. కొందరికి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఔషధ మొక్కలను ఉపయోగించుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలుగుతున్నారన్నారు.చెట్లు మొక్కలు ఉన్నచోట్ల పచ్చతనంతో నిండి ఉండటం వల్ల ఆ ప్రాంతమంతా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. చెట్లు ఎక్కువగా ఉన్న చోట్ల వర్షం కురవడం వల్ల మనకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతుందన్నారు. చెట్ల వలన మనకు స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, హార్టికల్చర్ అసిస్టెంట్ అనుహ, మరుపల్ల గౌతం, జవాన్ ప్రశాంత్, ఆర్పీలు మాధవి, రాధిక, సంధ్య, రజిత, కవిత, లావణ్య, సౌజన్య, శోభ, రాజేశ్వరి, శారద, హార్టికల్చర్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రుణమాఫీ అమలుపై అధికారులతో టిఎస్‌సిఎబి చైర్మన్ సమీక్ష సమావేశం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 20 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ అమలు తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచనల మేరకు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సహకార సంఘాల అధికారులతో, బ్యాంక్ మేనేజర్లతో, సూపర్ వైజర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు. వారు మాట్లాడుతూ తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థికస్థితిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ కార్యకలాపాలకు స్థిరంగా ఉండే విదంగా ప్రభుత్వం రైతుల కోసం ఋణ మాఫీ అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు.రుణ మాఫీ ద్వారా రైతులకు చేరినటువంటి డబ్బులను త్వరగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతుల బ్యాంకు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ అయ్యాక రైతుల నుండి ఇతర అప్పులకింద డబ్బులను తీసుకోవద్దు. రుణ మాఫీ కాని రైతుల ఎవరైతే ఉన్నారో వారికి ఎందుకు కాలేదు అనే కారణం తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించి రుణ మాఫీ అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి. ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాంక్ సిబ్బంది రైతులకు సహకరించాలని అన్నారు.ఋణం మంజూరు చేయు క్రమంలో రైతులకు లబ్ధి చేకూరే విధంగా సోషల్ సెక్యూరిటీ స్కీం అయినా పి ఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి వై (%ెవీజీజీడీ్రామీడీ%) నందు నమోదు అయ్యేలా చూడా లన్నారు.ఈ రుణ మాఫీ ప్రక్రియ పూర్తి స్థాయిలో రైతులకు చేరేలా అధికారులు ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ వజీర్ సుల్తాన్, జీఎం ఉషా శ్రీ, డిజీఎం అశోక్, ఎజీఎం లు మధు, స్రవంతి, కృష్ణమోహన్,గంప స్రవంతి,రాజు పాల్గొన్నారు.

## హాస్టల్‌కు సడెన్‌గా వచ్చి పరిశీలించిన తహసిల్దార్



**నూతనకల్ జూలై 20నినాదం న్యూస్:** మండల పరిధిలోని బాయ్స్ హాస్టల్లో తాసిల్దార్ శ్రీనివాసరావు శనివారం అకస్మిక తనిఖీచేపెట్టారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యత మైన విద్య భోజనం అందాలని విద్యార్థులకు కనీస మౌలిక వసతులు మెనూ అమలు చేసే విషయంలో వసతి గృహ వార్డెన్ ని అడిగి తెలుసుకున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హాస్టల్లో స్టోర్ రూమ్,వంటశాల ,విద్యార్థులు డైనింగ్ రూమ్, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈనాటి కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాద్, సంబంధిత అధికారులు, ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



**చింతపల్లి, జూలై 20 (నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని సాయిబాబా నగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్రంలో శనివారం అక్షరాభ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు గోవిందు అంజలి చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు .అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో హెల్పర్ సల్మా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు



**చింతపల్లి ,జూలై 20 (నినాదం న్యూస్)** మండలంలోని హొమంతాలపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం అక్షరాభ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఎం. జయమ్మ చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు పద్మావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. రమేష్, ఉపాధ్యాయులు నాగరాజు, ప్రేమలత, జయశ్రీ, ఆశా వర్కర్ జే .పార్వతి, వివో ఏ. శ్రీరామదాసు కవిత, వివో ఎం. దుర్గమ్మ, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

- మైనర్లకు వాహనాలు ఇచ్చి తల్లిదండ్రులు శిక్షలకు గురికావద్దు
- జిల్లా జడ్జి సునీత కుంచాల
- పంద్రాగస్టు తర్వాత హెల్మెట్ నిబంధనను తప్పనిసరి చేస్తాం : సీ.పీ వెల్లడి




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 20 (నినాదం న్యూస్) :** నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం 'మైనర్ డ్రైవింగ్ - డ్రంకెన్ డ్రైవింగ్' అంశంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా జడ్జి సునీత కుంచాల ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారని, వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం చేకూరుస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులు కూడా నేరస్థులుగా పరిగణించబడతారని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారితో పాటు తల్లిదండ్రులకు కూడా చట్ట ప్రకారం మూడేళ్ళ కారాగార శిక్ష, రూ. 25 వేల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు నడిపేందుకు అనుమతించకూడదని, లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలని జిల్లా జడ్జి హితవు పలికారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం అనర్ధదాయకమని జాగ్రత్తలు సూచించారు. ఇకపై మైనర్లు వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా చట్ట ప్రకారం కఠిన శిక్షలు అమలయ్యేలా చూస్తామన్నారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ టేక్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సామర్థ్యానికి మించి ఎక్కించుకో వడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో గడిచిన ఏడాదిన్నర కాలంలోనే రోడ్డు ప్రమాదాలలో 550 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. దేశవ్యాప్తంగా చూస్తే, 2018 నుండి 2022 వరకు ఐదేళ్ల వ్యవధిలో 22.15 లక్షల వరకు రోడ్డు ప్రమాద ఘటనలు చోటుచేసుకుని, 8 లక్షల మంది అకాలమరణం చెందారని సీ.పీ ఆవేదన వెలిబుచ్చారు. ద్విచక్రవాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. వచ్చే ఆగస్టు 15 తరువాత హెల్మెట్ నిబంధనను తప్పనిసరి చేస్తామని, హెల్మెట్ ధరించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో టీ.జీ.ఎస్.పీ 7వ బెటాలియన్ కమాండెంట్ రోహిణీ ప్రియదర్శిని, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ఆర్మూర్ ఏ.సీ.పీ బస్వారెడ్డి, బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఆయా కళాశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రుణాల మాఫీ పట్ల
# రైతుల ఆనందం



**చింతపల్లి, జూలై 20 (నినాదం న్యూస్)** రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంట రుణాలను మాఫీ చేయడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీలక్ష్మి అన్నారు. మండలంలోని పోలేపల్లి రామ్ నగర్ లో శనివారం రైతుల రుణమాఫీ పట్ల రైతుల అభిప్రాయాలను ఆమె తెలుసుకున్నారు . రుణమాఫీ చేయడం పట్ల రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారని అమె అన్నారు. రుణమాఫీకి సంబంధించిన వివరాల కోసం సంబంధిత రైతు వేదిక వద్ద ఏఈఓ లను సంప్రదించాలని ఆమె రైతులకు సూచించారు. రుణమాఫీ కి సంబంధించిన ఫిర్యాదులను మండల వ్యవసాయ అధికారికి అందించాలని ఆమె అన్నారు. అదేవిధంగా రైతులు తమ ఫిర్యాదులకు సంబంధించి ప్రతి సోమవారం ప్రజావాణిలో ధరఖాస్తు చేసుకోవచ్చని అమె చెప్పారు. ఏది ఏమైనా పంట రుణాల మాఫీ పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖాధికారి శ్రావణ కుమారి, ఏ ఇ ఓ. శ్రీలత, మాజీ ఎంపిటిసి మునుకుంట్ల శేఖర్ గౌడ్,పడకంటి లతీఫ్, దుబ్బాకుల మహేందర్,తదితరులు పాల్గొన్నారు

## ఎడ తెలిపి లేని వర్షాలకు
# తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 20 (నినాదం న్యూస్):** ఎడతెరపి లేని వర్షాల వల్ల ఇబ్బందులు, రైతు రుణమాఫీ కి సంబంధించిన సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ నేడొక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు 08545 - 220351, 08545-233525. జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నాయి. కాబట్టి ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సమస్యలు ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సూచించారు. అదేవిధంగా రైతు రుణ మాఫీ లో రైతులకు ఏమైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడం జరిగిందని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్గాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్లో పరిష్కరించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కంట్రోల్ రూం నెంబర్ వారం మొత్తంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడంతో మట్టి మిద్దెలు తడిచి కూలిపోయే ప్రమాదం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాతబడి, శిధిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అదేసమయంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఎల్ఐసి ఏజెంట్ ప్రశాంత్ మృతి

## లియాఫీ నాయకుల ఆర్థిక సహాయం

**వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 20 (నినాదం న్యూస్):** వనపర్తి బ్రాంచ్‌కి చెందిన ఎల్ఐసి ఏజెంట్ ప్రమాదవశాస్తూ కరెంటు షాక్‌తో మృతి చెందడంతో వనపర్తి బ్రాంచ్ యూనియన్ నాయకులు మృతుడు ఎల్ఐసి ఏజెంట్ ప్రశాంత్ కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ ప్రశాంత్ ప్రమాదవ శాస్తూ కరెంటు షాక్‌తో మృతిచెందడంతో లియాఫీ యూనియన్ నాయ కులు మృతుడు కుటుంబాన్ని పరామ ర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు ఈ సందర్భంగా లియాఫీ వనపర్తి బ్రాంచ్ అధ్యక్షులు మన్నెం మాట్లాడుతూ లియాఫీ యూనియన్‌లో సభ్యత్వం కలిగి ఉన్న వారికి అకాల మరణం చెందుతే యూనియన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లి మృతుడి కుటుంబ సభ్యులకు యూనియన్ నాయకులు తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి ఆదుకొని భరోసా



కల్పిస్తుందని తెలిపారు కార్యక్రమంలో వనపర్తి బ్రాంచ్ జోనల్ నాయకులు డివిజన్ నాయకులు ఇందిరా మన్యం కృష్ణ నరసింహ స్వామి నరేందర్ రెడ్డి డివో గోవింద నాయక్ బాలీశ్వర్ రెడ్డి రాజేందర్రెడ్డి నరోత్తం రెడ్డి రాముడు పెంచికలపాడు కృష్ణ ఆర్ జె ప్రభాకర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సామూహిక అక్షర అభ్యాసం

**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 20 (నినాదం న్యూస్)** వడ్డేపల్లి మండలం శాంతినగర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ యందు శనివారం చిన్నారులకు సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమన్ని నిర్వహించారు. చిన్నారులతో స్నేహపూరిత స్వభావాన్ని కలిగి ఉండి విద్యను బోధించడం ద్వారా పిల్లలు సులభంగా నేర్చుకొని ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు, టీచర్స్ విద్యార్థులతో తెలుగు అక్షరాలు రాయించారు.కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వెంకటేశ్వరి,అంగన్వాడి టీచర్స్ నాగమణి, లక్ష్మీదేవమ్మ,శ్రీదేవి, సునీత ,జయలక్ష్మి ,రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సిబ్బంది సోషల్ మబిలైజర్ వడ్డే లత పాల్గొన్నారని కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్



చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

# లాస్య పాఠశాలలో గోరింటాకు ఉత్సవం





**మల్యాల, జూలై 20 (నినాదం న్యూస్)** మల్యాల ఎక్స్ రోడ్డులోని లాస్య పాఠశాలలో శనివారం గోరింటాకు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జోగిని పెల్లి రాజు మాట్లాడుతూ ఆషాడ మాసం వచ్చేసరికి వేసవికాలం పూర్తిగా వెళ్లి వర్షాకాలం వస్తుంది. ఈ సందర్భంగా వాతావరణం చల్లబడుతుంది కనుక ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం పూర్వకాలం నుండి అనవాతిగా వస్తున్నదన్నారు. అలాగే గోరింటాకులో వేడిని తగ్గించే గుణం ఉండడంతో పాటు రోగ నిరోధక శక్తి ఉంటుందని అందుకే మన పూర్వీకులు ఆషాడమాసం రాగానే గోరింటాకు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లలు గోరింటాకు రోట్లో వేసి దంచి గోరింటాకును పెట్టుకొని ఉత్సాహంగా గడిపారు.

# దేశ భక్తిని పెంపొందించడమే ఐవీవో లక్ష్యం

**కోదాడ,జూలై 20(నినాదం న్యూస్ ):** కోదాడలో ఇండియన్స్ వెటరన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 100అడుగుల భారత త్రివర్ణ పతాక నిర్మాణం ఆగస్టు 15న జాతికి అంకితం చేస్తున్నట్లు ఐవీవో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి మధుసూధన్ చౌదరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో యూత్‌వింగ్ కోఆర్డినేటర్ గొట్టిపర్తి శ్రీకాంత్, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజు, సిబ్బంది, టీటీడబ్లూఆర్బీసీ ఉమెన్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రవళికలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే మాజీ



సైనికులతో 100 అడుగుల జాతీయ జెండాను నిర్మాణం చేపట్టడం హర్షించతగ్గ విషయం అన్నారు. ప్రజల్లో జాతీయ భావం, సమైక్యత, దేశ భక్తిని పెంపొందించాలనే ఉన్నత ఆశయంతో చేస్తున్న ఈ యజ్ఞంలో ప్రతి ఒక్క భారతీయుని ప్రేమ, ప్రమేయం ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి నిర్మాణానికి 324 రూపాయల పైన ఎంతైనా ఆర్థిక సాయం అందించవచ్చు న్నారు. ఫోన్ పె నెంబరు 7893813 768కు పంపాలని కోరారు. జిల్లా పీఆర్ఓఎస్ రమేష్ మాట్లాడుతూ సూర్యా పేట జిల్లా కేంద్రంలో కూడా జనవరి 26 నాటికి 100అడుగుల జాతీయ జెండా నిర్మాణం చేయుటకు ఐవీఓ ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ వెటరన్ జంపాల వెంకన్న, ఈసీ మెంబర్ బీ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ జానకి

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 20(నినాదం న్యూస్):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ సూచించారు.జిల్లా ప్రజల సంక్షేమం కోసం పోలీస్‌శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు.జిల్లా పరిధిలోని పలు బ్రిడ్జిలు, వాగుల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కొన్ని గ్రామాలలో ప్రజలు బయటకు రాకుండా దప్పు చాటింపు చేయించి తగు సూచనలు చేశామన్నారు. రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎవరు కూడా అనవసరంగా బయటికి రాకూడదని హెచ్చరించారు. వాగులు వంకలు నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంటుందని ఎవరు కూడా వాటి దగ్గరికి వెళ్ళవద్దు అన్నారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను కానీ వైర్లను కానీ చేతులతో తాకరాదని సలహా ఇచ్చారు. జలాశయాలుల, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు కానీ, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్ళరాదన్నారు. వర్షం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంటుంది కాబట్టి వాహనాలు ఎవరు కూడా అతివేగంతో నడపరాదని. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. పిల్లలు యువకులు నది దగ్గరకు మరియు ఎత్తైన జలాశయాల వద్దకు సెల్ఫీలు తీసుకోవడానికి కానీ ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. ఎవరైనా ప్రమాదంలో చిక్కుకుంటే వెంటనే డయల్ 100 కానీ, జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360కు లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించవచ్చని అన్నారు.జిల్లాలో వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి డిజాస్టర్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, కాబట్టి ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే పోలీసులను సంప్రదించి సహాయం పొందాలని ఆమె సూచించారు.



## ఏకరూప దుస్తుల పంపిణీ..



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 20 (నినాదం న్యూస్):** నగరంలోని నాగారం 300 కోటర్స్ లోని ఖలీల్ వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించారు.ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ వాసుదేవరావు. శంకర్ భవన్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు గంగాధర్, మురళి, కిషన్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ భవన్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

### ఇంగ్లీష్ భాష ఉపన్యాసంలో రాణిస్తున్న విద్యార్థినికి ప్రత్యేక బహుమతి అందజేత



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 20 (నినాదం న్యూస్) :** విద్యాశాఖ అధికారుల ఆదేశానుసారం శనివారం కోట గల్లి( శంకర్ భవన్) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్ అధ్యక్షతన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తల్లిదండ్రులు హాజరై సూచనలు సలహాలు అందించారు. ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్ మాట్లాడుతూ జూన్ 27న నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పాఠశాలకు వచ్చిన సందర్భంగా ఐదో తరగతి విద్యార్థిని మనస్విని పాఠశాల సమస్యలను ఇంగ్లీషులో ఇచ్చిన ఉపన్యాసంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా క్రమశిక్షణ నైతిక విలువలపై దృష్టి సారించాలని పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో తల్లిదండ్రుల సమక్షంలో పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు దయానంద్, సుజాత, సరిత, మమత, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై విద్యార్థి సంఘాల సమావేశం




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 20 (నినాదం న్యూస్):** నిజామాబాద్ నగరంలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు నెలకొన్న సమస్యలపై విద్యార్థి సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. శనివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ యూ, ఎఐటియుసి పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు యూసుఫ్ బిన్ అబూద్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్ కల్పించాలని, స్కాలర్ షిప్ త్వరగా చెల్లించాలని, ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు, డ్రెస్ కోడ్ విక్రయాలు నిషేదించాలని అన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో కలెక్టర్ తనిఖీలు



**వెల్గటూర్,జూలై20(నినాదం న్యూస్):** మండలంలో ని కుమ్మరిపల్లిలో కస్తూరిబా పాఠశాలలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు.పాఠశాల,హాస్టల్ నిర్వహణ, ఉపాధ్యాయుల బోధన,ఫలితాలు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు సంబంధిత రికార్డులు ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం అందించాలని,పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ఎక్కువగా ప్రాక్టీస్ చేపించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అంతకుముందు అంభారీ పేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు,సంబంధిత రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఈవో జగన్మోహన్ రెడ్డి డిపిఓ దేవరాజు, తహసిల్దార్ శేఖర్,ఎంపీడీవో రవీందర్ రెడ్డి,సంబంధిత అధికారులు ఇన్చార్జి ప్రిన్సిపల్ దీప,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వ హయాంలో
# మహిళలకు రక్షణ కరువైంది
## జి. ఝాన్సీ పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు



**కోదాడ,జూలై 20(నినాదం న్యూస్):** కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, గృహ హింస మరింత పెరిగాయని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) సూర్యాపేట జిల్లా 7 వ మహాసభలు స్థానిక లాల్ బంగ్లా లో కామ్రేడ్ రామలింగమ్మ పీ. లక్ష్మి, వాణిశ్రీల అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలలో మహిళ హక్కుల కోసం పోరాడి అమరత్వం చెందిన అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మహాసభకు ముందు పిఓడబ్ల్యు జెండాను ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రామలింగమ్మ జెండాను ఎగరవేశారు.పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జి.ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ స్త్రీపురుష సమానత్వం కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమభాగామ్యం కోసం గతఅర్ధశతాబ్దంలో పిఓడబ్ల్యూ అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు.. బిల్కిస్ భానుపై సామూహిక హత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని విడుదల చేసి పరోక్షంగా బిజెపి పార్టీ సన్మానించిందని విమర్శించారు. . సిపిఐ (ఎంబిఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ ముగింపు ఉపన్యాసం చేస్తూ మహిళలు ఐక్యంగా, సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారు. నేడు అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధిలో ఉన్న, పని ప్రదేశాలలో అన్నిరకాల హింసలను, దాడులను ఎదుర్కొంటున్నారని అన్నారు. మహిళా పోరాటాలు బలంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పిఓ డబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, మేకల రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సుజాత, బయ్య జయమ్మ, పోలే బోయిన ఐలమ్మ, పి .లక్ష్మి, శాంతమ్మ, గంట కావ్య, సైదమ్మ, ఖాత లింగమ్మ, సామ ఉపేంద్ర, జయసుధ, సంపూర్ణ, వి సంతోష, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో బాలుడు కిడ్నాప్

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 20 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో మూడు సంవత్సరాల బాలుడు కిడ్నాప్ కు గురయ్యాడు. దీంతో బాలుడు తండ్రి 1వ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగు చూసింది. నిజామాబాద్ నగర శివారులోని మాణిక్ బండారు చెందిన వ్యక్తి తన భార్య డెలివరీ కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తన మూడేళ్ల కుమారుడుతో ఆసుపత్రి ఆవరణలో నిద్రించగా గుర్తించిన వ్యక్తి అతని కొడుకును ఎత్తుకెళ్లాడు. పోలీసులు ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి కేసు నమోదు చేసి బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో దేశంలో మూడోసారి మోడీ ప్రభుత్వం

- ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్
- ఆరు గ్యారంటీలతో ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్.
- ప్రజలకు అండగా నిలబడి ప్రభుత్వ తీరుపై పోరాటాలకు సిద్ధం కండి.
- జిల్లా కార్యవర్గ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి





**జమ్మికుంట, జూలై 20 (నినాదం న్యూస్):** స్వతంత్ర భారతదేశ చరిత్రలో నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ పదవి బాధ్యతలు చేపట్టారని, దేశ ప్రజలంతా బిజెపి ప్రధాని మోడీ పాలనపై విశ్వాసంతో ఉన్నారని , ప్రజల మద్దతు ఆశీర్వాదంతోనే దేశంలో బిజెపి శకం నడుస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ విస్తృత కార్యవర్గ సమావేశం శనివారం హుజురాబాద్ పట్టణం లోజరిగింది. ఇట్టి సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ 7 నెలల కాలంలోనే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్నికోల్పోయిందన్నారు. అధికారం లోకి రావడానికి కాంగ్రెస్ లెక్కలేని హామీలు ఇచ్చిందని, ప్రధానంగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజానీకాన్ని నమ్మించి మోసం చేసిందన్నారు. ఆరు గ్యారంటీలో ఏఒక్క స్కీమ్ ను సక్రమంగా అమలు చేయలేదని, అన్ని పథకాలకు కండిషన్లు పెడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంద న్నారు. ప్రజల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వంచెలగాటమాడుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేయడానికి బిజెపి శ్రేణులంత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పని అయిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి మాత్రమే ఉందన్నారు. రాబోయే రోజుల్లో బిజెపిని మరింత బలోపితం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలంతా సమిష్టి కృషి చేయాలన్నారు. కార్యవర్గ సమావేశానికి ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, బంగారి రాజేంద్రప్రసాద్ ,మాజీ ఎంపీపీ వాసాల రమేష్ లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌లకు అభినందనలు తెలియజేస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.అలాగే బిజెపిని ఎన్నికల్లో ఆదరించి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌ను రెండవసారి భారీ మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, రాజేంద్రప్రసాద్, నాగేశ్వర్ రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వాసాల రమేష్, జిల్లా బాధ్యులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, సాయిని మల్లేశం, సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి, రాపర్తి ప్రసాద్, నరసింహ రాజు, బింగి కరుణాకర్, బొంతల కళ్యాణ్ చంద్ర, కటకం లోకేష్, సమ్మిరెడ్డి, సత్యనారాయణ, జానపట్ల స్వామి, మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి నిర్మల, మైనార్టీ మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండిముజీబ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బీజేవైఎం, కిసాన్, మైనార్టీ మోర్చాల అధ్యక్షులు దుర్శటి సంపత్, అన్నాడి రాజిరెడ్డి, సమీ పర్వేజ్, కార్పొరేటర్లు కొలగనీ శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్, కాసర్ల ఆనంద్, వంగల పవన్,నాగసముద్రం ప్రవీణ్, బండ రమణ రెడ్డి, ఉప్పరపల్లి శ్రీనివాస్, పుప్పాల రఘు, సింగిరాల రామరాజు, శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్, రాము, వినోద్, రాజు, కుమార్, అసెంబ్లీ కన్వీనర్లు గౌతమ్ రెడ్డి, శ్రవణ్, లక్ష్మారెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు,రూరల్ అధ్యక్షులు రాముల కొమురయ్యతోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు వివిధ మండలాల అధ్యక్షులు,మోర్చల బాధ్యులు పాల్గొన్నారు.

## జిల్లాకు ఆరెంజ్ అలర్ట్..

- గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- చెరువులు, వాగుల వద్దకు వెళ్ళద్దు.
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల,జూలై 20(నినాదం న్యూస్):** ప్రస్తుతం కూరుస్తున వర్షాలు దృష్ట్యా వాతావరణ శాఖ వారు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అప్రమత్తం చేశారు. వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరు వులు కుంటలు నిండుకుండలాగా ఉన్నాయని, ప్రమాద కరంగా ఉన్న చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు, యువత ఎవరూ చెరు వుల వైపు వెళ్ళొద్దన్నారు. చెరువుల వద్ద, వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమ త్తంగా ఉంటూ తక్షణ సహాయంకోసంకు డయల్100 సమాచారం ఇవ్వాలని కోరారు.పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని ప్రతిపోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటిప్రవాహం గురించి అన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రత్య క్షంగా వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. వర్షాల దృష్ట కరెం టు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడదు ఎస్పీ సూచించారు.

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**జగిత్యాల,జూలై 20 (నినాదం న్యూస్):** ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రారంభించారు.మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎం.పీ.డీ.ఓ. కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల లోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రా లను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేయించు కోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పనిదినాలలో ఉదయం 10.30 నుండి సాయం త్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపా రు.ఈప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాంబాబు, కలెక్టరేట్ ఏవో డిపిఓ వివిధ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్లో అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, జులై 20(నినాదం న్యూస్):** ప్రపంచంలో చెస్ క్రీడకు ప్రత్యేమైన స్థానం ఉన్నదని ఈక్రీడను ఆడడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారని పాఠశాల నిర్వాహకులు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించినటువంటి చెస్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ, క్రీడల పట్ల యువత చాలా శ్రద్ధ వహిస్తున్నదని చెస్లో నైపుణ్యం పొందడానికై చాలా ఆసక్తి ప్రదర్శిస్తున్నారని చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెస్లో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా ఏకాగ్రత ద్వారా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. చెస్ క్రీడ ద్వారా లభించే లాభాలు మరే ఇతర క్రీడల్లో సాధ్యం కాదని చెప్పారు.ఈక్రీడ ద్వారా ప్రత్యేకంగా విద్యార్థులకు పోటీతత్వంతో పాటు సత్సంబంధాలు ఏర్పరిచే విధంగా ఉంటాయని తెలుపుతూ ప్రతి విద్యార్థి చెస్లో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని వివిధ పోటీలలో పాల్గొనాలని వారు సూచించారు. చెస్ ద్వారా కలిగే విశిష్ట లాభాలవలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ పోటలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాన్ని సునాయాసంగా అందుకోవడానికై ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు. వేడుకలలో భాగంగా 6,7 తరగతి విద్యార్థులకు పోటీలను స్నేహపూర్వకంగా నిర్వహించి అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులతో పాటు పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాం క్షలను తెలిపామని చెప్పారు. ఈ పోటీలలో సుమారు 200 మందికి పైగా పాల్గొని వారి మేధాశక్తిని సృజనాత్మకతను ప్రదర్శించారు. పోటీలు చాలా ఉత్కంటగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పోటీ నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండగట్టు అదనం కలెక్టర్ పూజలు



**మల్యాల ,జులై 20 (నినాదం న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి దంపతులు శనివారం పూజ నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు ప్రత్యేక దర్శనం కల్పించి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

## కోతిరాంపూర్‌లో 'అమ్మ మాట అంగన్వాడీ బాట'

**చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జులై 20(నినాదం న్యూస్):** కరీంనగర్ లోని కోతి రాంపూర్ అన్నమనేని గార్డెన్ లో శనివారం స్త్రీ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మ మాట- అంగన్వాడీ బాట కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ స్వయంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల బోధన పరికరాలను పరిశీలించారు. ఆట వస్తువులు, పుస్తకాలను పర్యవేక్షించారు. చిన్నారులకు గర్భిణీలకు అందించే పోషకాహారం ప్రదర్శనను తిలకించారు. కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టులో అర్బన్ బ్యాంక్ బ్రాంచి ప్రారంభం



**కరీంనగర్, జులై 20(నినాదం న్యూస్):** ఈరోజు గంగాధర లో అర్బన్ బ్యాంక్ నూతన బ్రాంచ్ పనులను పర్యవేక్షించడం జరిగింది.ఆగస్టు మొదటి వారంలో పనులుపూర్తిచేసి ప్రారంభోత్సవం సిద్ధం చేయవలసిందిగా సీఈఓని ఆదేశించడం జరిగినది. ఆగస్టు 15 లోపు గంగాధర బ్రాంచ్ మధురా నాగర్, గంగాధర ఎక్స్‌రోడ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా బీసీ సంక్షేమ శాఖ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అందుబాటులో తేవడానికి ప్రయత్నిస్తున్నాం.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ పిఐసి మెంబర్స్ మడుపు మోహన్ ముక్క భాస్కర్, బ్యాంక్ సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి




**మల్హర్ రావు, జూలై 20 (నినాదం న్యూస్):** మండల వ్యాప్తంగా గడచిన2రోజులుగా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల తహసిల్దార్ రవికుమార్ మరియు ఎంపీడీవో శ్యాంసుందర్ తో కలిసి మానేరు పరివాహక ప్రాంతమైన తాడిచెర్ల , మల్లారం, పీవీనగర్, కుంభంపల్లి తదితర గ్రామాలలో పరిస్థితిని పరిశీలించారు. వారు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో మండలంలో ప్రవహిస్తున్న మానేరు మరియు అరెవాగు, బొగ్గుల వాగు ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ఎవ్వరు వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని, విద్యుత్ స్తంభాలకు, శిథిలావస్థ ఇండ్లకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అదేవిదంగా వివిధ గ్రామాల పరిధిలో ఉన్న చెరువుల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఆమె లక్ష్యం

- సమస్య ఏదైనా పరిష్కారం చేసేవరకు పోరాటం.
- నిరంతరం ప్రజాసేవలో పూదరి రేణుక శివకుమార్ దంపతులు



**జమ్మికుంట, జూలై 20 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే వరకు పోరాటం చేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం ఆమె లక్ష్యం. ప్రతినిత్యం మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తూ పరిష్కారం దిశగా ప్రయత్నం చేయడం ఆమె లక్ష్యం. గతంలో కూడా రైతుల పక్షాన పోరాటం చేసి రైతుల ప్రశంసలు అందుకుంది. పట్టణంలోని డ్రైనేజీ అంతర్గత రోడ్లు పబ్లిక్ టాయిలెట్లపై కూడా పోరాటం చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవరకు తను కార్యక్రమాలను చేసేది. శనివారం డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్ కార్యక్రమంలో పాల్గొన్న రేణుక శివకుమార్ పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్‌లోగల ఐసిఐసిఐ బ్యాంకు వద్ద ఉన్న వాల్వు సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి హుటాహుటిన దానిని బాగు చేసే వరకు వెంట ఉండి అక్కడ పని పూర్తి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడం నాకు మొదటి నుండి అలవాటు అని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా ప్రజా క్షేత్రంలో ఉండి పార్టీ కోసం పని చేశామని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పదవులు ఆశించి పనులు చేయలేదని నేను నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీలో ఉంటూ పార్టీ కోసం ప్రజల కోసం కష్టపడడం నాకు అలవాటుగా మారిందని ఆమె తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ రోడ్లపై నిరసన వ్యక్తం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆమె తెలిపారు. ఇకపై కూడా నా పోరాటం ఆగదని ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూనే ఉంటానని ఆమె తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా కేకే...

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు తుమ్మేటి, పొనగంటి మల్లయ్య**



**జమ్మికుంట, జూలై 20 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన సీనియర్ నాయకులు కే కేశవరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తొమ్మిది సమ్మిరెడ్డి, పొనగంటి మల్లయ్య. శనివారం హైదరాబాద్ లోని కేకే కార్యాలయంలో మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, బీసీ కమిషన్ చైర్మన్ వకులభరణం కృష్ణ మోహన్ రావు తో కలిసి కేశవరావు కు శుభాకాంక్షలు తెలిపినట్లు తుమ్మేటి సమ్మిరెడ్డి పొన్నగంటి మల్లయ్య లు తెలిపారు.

## రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌కు సన్మానం

**శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ ఫిషర్మెన్ అధ్యక్షుడు బండి మల్లేష్**



**జమ్మికుంట, జులై 20 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భం గా వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ బండి మల్లేష్. ఈ సంద ర్భంగా మల్లేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువ నాయకుడు మెట్టు సాయికుమార్ ను రాష్ట్ర ఫిషరీస్ కార్పొ రేషన్ చైర్మన్‌గా నియమించడం సంతోషంగా ఉందని శనివారం వారు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినట్టు మల్లేష్ తెలిపారు. భవిష్యత్తులో సాయికుమార్ రాష్ట్రంలోని మత్స్యకారుల సమస్యలపై స్పందిస్తూ వారికి అండగా నిలవాలని వారిని కోరినట్లు తెలిపారు.

## మొక్కలను నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం

**20వ వార్డులో మొక్కలు పంపిణీ చేసిన కౌన్సిలర్ దేశిని రాధ సదానందం**



**జమ్మికుంట, జూలై 20 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 20 వ వార్డులో వార్డు ప్రజలకు వార్డ్ కౌన్సిలర్ దేశిని రాధ సదానందం మొక్కలు పంపిణీ చేశారు. కౌన్సిలర్ దేశిని రాధా సదానందం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా చెట్లను నాటి వాటిని సంరక్షించాలని వారు కోరారు.చెట్లను పెంచడం ద్వారా వార్డులలో పచ్చదనంతో పాటు పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని ఆమె తెలిపారు. మొక్కలునాటి అవి చెట్లుగా పెరిగిన తర్వాత ప్రకృతి ప్రశాంతంగా ఉల్లాసంగా ఉంటుందని పేర్కొన్నారు.చెట్ల ద్వారా వచ్చే స్వచ్ఛమైన గాలి వలన మనకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని అన్నారు.చెట్లు మానవాళి మనుగడకు ఎంతో దోహదపడతాయని చెట్ల పెంపకంతో అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌పి సృజన, వార్డుప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

**కథలపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ల్**




**జగిత్యాల,జూలై20(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ శనివారం కథలాపూర్ పోలీస్‌స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 గంటల గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడుంబా, గాంజా నివారణకు ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పి ఉమ మహేశ్వర రావు , సి.ఐ సురేష్ ఎస్ఐ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పారమిత విద్యార్థులకు ఇన్నోవేషన్ స్పార్క్ అవార్డు



**కరీంనగర్, జులై 20(నినాదం న్యూస్):** స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎం.చెగువెరా ఎం.రాహుల్ 2023 విద్యాసంవత్సరానికి వారి శాస్త్రీయ ఆవిష్కరణలకు గాను స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్నారని పాఠశాల డైరెక్టర్ హన్మంతరావు తెలిపారు. డాక్టర్ కెవిఆర్ సైంటిఫిక్ సొసైటీ,హైదరాబాద్ వారు హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియంలో 13 జూలై 2024న నిర్వహించిన 24వ వార్షిక సైన్స్ అవార్డుల సందర్భంగా ఈ అవార్డులను అందజేశారు. ముఖ్యఅతిథులుగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, పుణె మాజీ డైరెక్టర్ డాక్టర్ ప్రియా అబ్రహం, జయక ఎంటర్‌ప్రై జెస్, న్యూఢిల్లీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పార్థో ప్రతీమ్‌లు చిన్నారులను సర్టిఫికెట్, మెడల్స్‌తో పాటు రూ. 10,000 నగదు బహుమతితో సత్కరించారు. 3 ఫిబ్రవరి 2023న హైదరాబాద్‌లో డాక్టర్ కె.వి.ఆర్. సైంటిఫిక్ సొసైటీ నిర్వహించిన స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డ్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తమ సైంటిఫిక్ ఇన్నోవేషన్ "మల్టీఫంక్షనల్ సోలార్ పవర్ సీవ్ మెషిన్"ను ప్రదర్శించారు. పారమిత హెరిటేజ్ పాఠశాల దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 200 అత్యుత్తమ ప్రదర్శనలలో సైన్స్ కేటగిరీ కింద ఉత్తమ ప్రాజెక్టుగా నిలిచి ప్రతిష్టాత్మక స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డుకు ఎంపిక చేయబడింది. పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో గత 4 సంవత్సరాల నుండి వరుసగా ఈ స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డును అందుకుంటున్నారు. చెగువెరా రాహుల్ గైడ్ టీచర్ శ్రీ లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంలో ఒక వినూత్నమైన మల్టీ ఫంక్షనల్ పవర్ సీవ్ మెషీన్‌ను రూపొందించ డానికి తమ ప్రయత్నాలను చేసారు. ఈ యంత్రం ఎకో-ఫ్రెండ్లీ, మల్టీఫంక్షనల్, తక్కువ ధర పోర్టబుల్ డిజైన్ కలిగి సోలార్ పవర్ తో పని చేయగలదు. ఈ సౌరశక్తి యంత్రాన్ని వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు మరియు భూసార పరీక్షా కేంద్రాలలో పరిశోధన కార్యకలాపాల కోసం మట్టి ధాన్యాలను వేరు చేయడానికి ఉపయోగించవచ్చు. ఇది హార్టికల్చర్‌లో అలాగే నర్సరీ బెడ్‌లలో కూడా అవసరమైన పరిమాణం లో గల ధాన్యాలను పొందేందుకు ఉపయోగించవచ్చు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వియుయం. ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# పరమ పుణ్యప్రదం...

## సింహాచల గిరి ప్రదక్షిణం




విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై వున్న ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం సింహా చలం దీనిని షిమాద్రి ఆలయం అని కూడా పిలుస్తారు. సింహాచలం సింహం కొండ అని అర్థం. ఇది పద్దెనిమిది "నరసింహ క్షేత్రాలలో" ఒకటి. చందన రూపుడు, సింహాచలేశుడు దేశం లోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమై నది. విశాఖపట్నానికి 11 కిలోమీటర్ల దూరంలో తూర్పు కనుమలలో, సముద్ర మట్టానికి 244 మీటర్ల ఎత్తున వున్న 'సింహగిరి' అనే పర్వతం మీద కొలువై వున్న సింహాచలం తెలుగు రాష్ట్రాల్లోనే సుప్రసిద్ధ నారసింహ క్షేత్రం. ఈ క్షేత్రంలో భక్తులందరూ 'సింహాద్రి అప్పన్న'గా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై వున్నాడు. సింహాచలం క్షేత్రంలో రెండు విష్ణు అవతారాలు కలసిన మూర్తిని పూజిస్తారు. రెండు అవతారాలు ఒకదాని కొకటి సంబంధించి ఉన్నాయిని అర్థం. ఒకటి భూదేవి భర్తయైన వరహావతారం. రెండవది లక్ష్మీదేవి భర్తయైన నరసింహావతారం. వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన నృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ నృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. హిరణ్య కశిపుని వధానంతరం భక్తశ్రేష్టుడైన ప్రహ్లాదునిచేత ప్రతిష్టితమైనదిగా చెప్పుకుంటారు. చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే యాదవ రాజు గగన యానం చేస్తూ విమానం మీద వెళ్ళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. ఆరాజుకు భూమిలో కప్పబడి ఉన్న నరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగే టట్లు చేయమని ఆకాశవాణి పురూరవుడికి వచించి నట్లు కథనం. మూలవి రాట్టు లింగము ఆకారంలో కనిపిస్తుంది. అసలు విగ్రహానికి మంచి గంధం పూత పూయటం వలన ఆ విధంగా కనిపిస్తుంది. విగ్రహం వేడిగా వుంటుందని, ఆ వేడిని ఉపశమింప జేయడానికి నిరంతరం చందనం లేపనంగా పూస్తూ వుంటారని చెబుతారు. దేవాలయపు గర్భగుడికి ఎదురుగా ఉన్న ప్రాకారములో కప్ప స్తంభం ఉంది. ఈ స్తంభం సంతాన గోపాల యంత్రం ప్రతిష్టితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైనది అని భక్తుల నమ్మకం. సంతానం లేనివారు ఈ కప్ప స్తంభమును కౌగిలించుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం/పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పపు స్తంభం అనేవారు. కాలక్రమేణా అది కప్ప స్తంభం అయింది. సింహాచల క్షేత్రానికి సంబంధించి గిరి ప్రదక్షిణ ముఖ్య కార్యక్రమం. ఆషాఢ శుద్ధ చతుర్దశి నాటి రాత్రి సింహగిరి మెట్ల వద్ద ప్రారంభించి, కాలి నడకన సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేసి, కొండపైన స్వామిని దర్శించడం. ఆషాఢ పౌర్ణమి నాడు గిరి పౌర్ణమిని సింహాద్రి అప్పన్న ఉత్సవంగా చేస్తారు. కొండ దిగువన వున్న తొలి పావంచా దగ్గర నుంచి భక్తులు గిరి ప్రదక్షిణ మొదలు పెడతారు. 32 కి.మీ వైశాల్యం కలిగిన అప్పన్న కొండ చుట్టూ భక్తులు ప్రదక్షిణం చేస్తారు. గిరి ప్రదక్షిణం చేసిన భక్తులు, మరునాడు ఆలయంలో అప్పన్నను దర్శించుకుంటారు. కొండ చుట్టూ తిరగలేని భక్తులు, ఆలయంలోనే ప్రదక్షిణం చేస్తారు. గిరిప్రదక్షణ చేస్తే, భూ ప్రదక్షిణ చేసినంత ఫలితం లభించ గలదని భక్తుల నమ్మకం. ఈ ఏడు జులై 20వ తేదీన సాయంత్రం 4.00 గంటలకు కొండ దిగువన తొలి పావంచా (కొండ ఎక్కే మొదటి మెట్టు) వద్ద నుంచి పుష్ప రథం ప్రారంభం అయింది. జులై 21న తుది విడత చందన సమర్పణ జరుగుతుంది. భక్తుల రద్దీ దృష్ట్యా జులై 20న రాత్రి 10.00 గంటల వరకు సింహాద్రి అప్పన్న దర్శనానికి భక్తులకు అనుమతి ఇవ్వ బడింది. జులై 21న విజయోత్సవం పురస్కరించుకొని సాయంత్రం 4.00 గంటల వరకే శ్రీవరాహ లక్ష్మీనరసింహ దర్శనం ఉంటుంది.

అవని

పరబ్రహ్మ స్వరూపుడు

# గురుదేవుడు



**ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురుపౌర్ణమి' లేదా 'వ్యాసపౌర్ణమి' అని అంటారు. గురువును బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపంగా పూజించే ఉత్కృష్టమైన సంస్కృతి మనది. గురువు త్రిమూర్తి స్వరూపుడు. బ్రహ్మల్జ్ఞానాన్ని మనలో పుట్టించి, విష్ణువులా రక్షించి, శివుడిలా అజ్ఞానాన్ని తుంచి మంచి చెడులను విశదీకరించి, మానవతా విలువలు, సద్గుణ సంపన్నతలు ఎలా పొందాలో నేర్పుతాడు. గురు పూర్ణిమను పురస్కరించుకుని గురువులను స్మరించడం వల్ల త్రిమూర్తులను పూజించిన పుణ్యఫలం లభిస్తుంది. ఆది యోగి, ఆది గురువైన మహా శివుడు ఆషాఢ పౌర్ణమి నాడు, సప్తర్షులకు జ్ఞాన బోధ చేశాడని శివపురాణం చెబుతున్నది. ఆషాఢ పౌర్ణమి దత్తాత్రేయుడు తన శిష్యులకు జ్ఞాన బోధ చేసిన రోజుగా దత్త చరిత్ర చెబుతుంది. వ్యాస మహాముని ఈ రోజున సత్యవతీ శంతనులకు జన్మించాడని, కొన్ని సంవత్సరాల తర్వాత ఆయన ఇదే రోజున వేదాలను ఋక్, యజుస్, సామ, అధర్వణ వేదాలుగా విభజించాడనీ ప్రతీతి. ఈ పుణ్య విశేషాలను పురస్కరించుకుని ఆషాఢ పౌర్ణమి నాడు గురు పూర్ణిమగా, వ్యాస పూర్ణిమగా జరుపు కుంటాము. మనం ఏ రంగంలోనైనా రాణించాలంటే, అనుకున్నది సాధించాలంటే ఉన్నతంగా ఎదగాలంటే గురువు మార్గదర్శకత్వంలో శిక్షణ అత్యంత అవసరం. నిత్యానిత్యాలను వివరించి, వివేక జ్యోతిని వెలిగించి, ప్రగతి పథంలో నడిపించేవాడు గురువు. అందుకే "కృష్ణం వందే జగద్గురుం" అన్నారు. గీతాచార్యుడైన శ్రీకృష్ణభగవానుడు మనకు ఎన్నో విషయాలను బోధించాడు.**

> "గురు బ్రహ్మ, గురు విష్ణు
> గురు దేవో మహేశ్వరః
> గురు సాక్షాత్ పరబ్రహ్మ
> తస్మై శ్రీ గురవే నమః"

> "దేవానాంచ ఋషీణాంచ
> గురుంకాంచన సన్నిభం
> బుద్ధిమంతం త్రిలోకేశం తం
> నమామి బృహస్పతిం"

నవగ్రహాలలో గురుగ్రహం ఒకటి. దేవగురువు బృహస్పతి. గురు గ్రహానికి బృహస్పతి అని పేరు. సూర్యుని నుండి 5వ గ్రహం గురు గ్రహం. ఇతర గ్రహాల కంటే దీని బరువు రెండున్నరెట్లు ఎక్కువ. ఆంగ్లంలో గురు గ్రహాన్ని జుపిటర్ అని అంటారు. రోమన్ దేవతైన జుపిటర్ పేరు మీదుగా దీనికి ఆ పేరు వచ్చింది. గురుగ్రహం తన చుట్టూ తాను తిరిగి రావడానికి 9గం.50 ని.ల పడుతుంది. సూర్యుని చుట్టూ తిరిగి రావడానికి 11.86సం.ల కాలం పడుతుంది. గురు గ్రహానికి 16ఉపగ్రహాలు ఉన్నాయి. గురు గ్రహం పసుపు పచ్చగా కనిపిస్తుంటుంది. గురువు అంటే సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపుడు. గురువు శిష్యులలోని అజ్ఞానాంధకారాలను నిర్మూలించి జ్ఞానాన్ని, వెలుగును అందించే వాడు. పురాణాల ప్రకారం దేవతల గురువు బృహస్పతి. సప్త ఋషులలో అంగీరస పుత్రుడు బృహస్పతి. బాల్యంలోనే మహా పండితుడు. బుద్ధిమంతుడైనాడు. వేదాలను కూలంకశంగా అధ్యయనం చేసి, శాస్త్రాలను లోతుగా పరిశీలించి, రూప, గుణ, శీలంతో ప్రకాశించాడు. పరమేశ్వరుడైన శివుని ఆరాధించి అతడిని ప్రసన్నం చేసుకున్నాడు. పరమ పావనమైన కాశిలో శివలింగ ప్రతిష్ఠ చేసి ఘోర తపస్సుచేసి, శివుని అనుగ్రహాన్ని పొందాడు. గురువారం బృహస్పతిని స్మరిస్తూ నామకరణం చేయబడింది. మానవుల ప్రవర్తనను నిర్ధారించే నవగ్రహాలలో బృహస్పతి ఒకటి. ఇతనికి వాచస్పతి అని మరొక పేరు కూడా ఉంది. కొన్ని వేదము ఋక్కులలో బృహస్పతిని అగ్ని అని భావించారు. గురువు - యజమానులకు పురోహితుడు. దేవతలకు గురువు. గురువు గుణాలకు అతీతుడు. ప్రకృతిలో కనిపించే ప్రతి అంశము మనకు గురువు. గురువు లేకుండా ఏ విద్య రాణించదని శాస్త్ర వచనం. అయోమయ స్థితిలో ఉన్న మనకు ఆనందం మన అంతరాత్మలోనే ఉందని గుర్తు చేసే మహాత్ముడే గురువు. మనం ఏ రంగంలోనైనా రాణించాలంటే, అనుకున్నది సాధించాలంటే ఉన్నతంగా ఎదగాలంటే గురువు మార్గ దర్శకత్వంలో శిక్షణ అత్యంత అవసరం. నిత్యానిత్యాలను వివరించి వివేక జ్యోతిని వెలిగించి ప్రగతి పథంలో నడిపించేవాడు గురువు. అందుకే కృష్ణం వందే జగద్గురుం అన్నారు. గీతాచార్యుడైన శ్రీకృష్ణభగవానుడు మనకు ఎన్నో విషయాలను బోధించాడు. భారతీయ సంస్కృతిలో గురువులకు ప్రత్యేకస్థానం ఉంది. యోగ సంప్రదాయంలో పరమ శివుడు ఆదియోగి. గురు సంప్రదాయంలో శివుడే ఆదిగురువు. పరమశివుడు తాండవం చేసే సమయంలో ఆయన చేతి ఢమరుకం నుంచి నాదం(శబ్దం) పుట్టింది. నాదం నుంచి వేదం పుట్టింది. ఈ వేదాన్ని శ్రీ మహా విష్ణువు బ్రహ్మదేవునకు ఉపాదేశించాడు (శివకేశవులకు బేధం లేదు, ఇద్దరూ ఒకే పరమాత్మ యొక్క భిన్న రూపాలు). బ్రహ్మదేవుడు ఈ వేదాన్ని ప్రామాణికంగా తీసుకుని సృష్టి చేశాడు. ఆ తర్వాత ఈ వేదాన్ని బ్రహ్మ దేవుడు తన కుమారుడైన వశిష్ట మహర్షికి, ఆయన తన కూమరుడైన శక్తి మహర్షికి ఉపదేశం చేశాడు. శక్తి మహర్షి తన పుత్రుడైన పరాశర మహర్షికి, ఆయన తన కుమారుడైన వ్యాస మహర్షికి ఉపదేశించాడు. వ్యాస మహర్షి ఆషాఢ పౌర్ణమి రోజున జన్మించాడు కాబట్టి, ఆ రోజుని వ్యాస పౌర్ణమిగా పేర్కొంటారు. వ్యాసుని అసలు పేరు కృష్ణ ద్వైపాయనుడు. నలుపు రంగులో ఉన్నవాడు కాబట్టి కృష్ణ అనీ, ద్వీపం (ద్వైపాయనము) మీద జన్మించినవాడు కాబట్టి ద్వైపాయనుడు అనీ ఆ పేరు వచ్చిందంటారు. అప్పటి వరకూ ఉన్న వేదాలన్నింటినీ ఒక చోటకు చేర్చి, వాటిని నాలుగు భాగాలుగా విభజించాడు కాబట్టి ఈ కృష్ణ ద్వైపాయనుడు 'వేద వ్యాసుడు'గా మారాడు. వేదవ్యాస మహర్షి మానవ జాతికే గురువు. అందుకే ఆయన పేరిట వ్యాస పూర్ణిమ రోజున గురు పూర్ణిమగా పండుగను జరుపుకుంటున్నాం. ఈ రోజున దేశమంతా గురు పూజా మహోత్సవాన్ని జరుపుకుంటారు. వేదవ్యాసుడు అనగానే మహాభారతం కూడా గుర్తుకు వస్తుంది. వ్యాసుడు మహాభారత రచయితే కాదు, అందులో ఒక ముఖ్య పాత్ర కూడా! అసలు వ్యాసుడు లేనిదే భారతం లేదు. వ్యాసుని కారణం గానే దృతరాష్ట్రుడు, పాండురాజు, విదురులు జన్మించారు. అంటే వ్యాసుడు లేకపోతే కౌరవ పాండవులే ఉండేవారు కాదు! వ్యాసుడు భారతాన్నే కాదు, భాగవతం సహా అష్టాదశ పురాణాలన్నీ రాశాడనీ... యోగ సూత్రాలకు భాష్యాన్ని అందించాడనీ అంటారు. ఇక బ్రహ్మ సూత్రాలను రాసింది కూడా వ్యాసుడే అని చెబుతారు. అంటే హిందూ సంస్కృతికి మూలమైన శాస్త్రాలన్నింటికీ వ్యాసుడు మూల పురుషుడన్నమాట. అలాంటి వ్యాసుని గురుపరంపరకు ప్రతినిధిగా భావించి, ఆయన పుట్టిన రోజుని గురువులను ఆరాధించే గురు పౌర్ణమిగా జరుపుకోవడం ఆచారంగా వస్తున్నది. ఏ వ్యక్తికైనా మొదటి గురువు తల్లే. ఆ తర్వాత మనకు జ్ఞానాన్ని అందించి... ఏది మంచో, ఏది చెడో చెప్పే వారు గురువులు. అలాంటి గురువులను పూజించడం కోసం నిర్ణయించిన తిథి గురు పౌర్ణిమ. "గు" అంటే అంధకారం లేదా అజ్ఞానాన్ని, "రు" అంటే నిరోధించుట లేక నశింప చేయుట అని అర్థం. అంటే గురువు అనే పదానికి అజ్ఞానాన్నినశింప చేయువారు అని అర్థం స్ఫురిస్తుంది. హిందూ సంప్రదాయాలు పాటించే భారతదేశం, నేపాల్, ఇంకా బుద్ధ, జైన సంప్రదాయాలు పాటించే చోట్ల గురు పౌర్ణిమను ఘనంగా జరుపు కుంటారు. ఆషాఢ శుద్ధ పూర్ణిమ రోజున విష్ణుమూర్తి, దత్తాత్రేయ, సాయిబాబా పూజతో పాటు ఆదిశంకరాచార్యుల వారిని కూడా పూజించడం ఆచారం. ఈ రోజున ప్రజలు తమ ఆధ్యాత్మిక గురువులను స్మరిస్తారు. పూజిస్తారు. కట్న కానుకలు ఇస్తారు.గుడికి వెళ్లి ప్రార్థిస్తారు, దేవుళ్ల నుంచి ఆశీర్వాదం తీసుకుంటారు. విద్యార్థి... సంఘానికి "దేహం" వంటివాడైతే గురువు... "ఆత్మ". అటువంటి గురువును ప్రతి యేటా సత్కరించుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల మీదే కాదు, సమాజం మీద కూడ ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

నినాదం మార్కెట్

# మైక్రోసాఫ్ట్ ఔటేజ్ ఎఫెక్ట్..

### ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు భారీ నష్టం..!




మైక్రోసాఫ్ట్ ఔటేజ్ ఎఫెక్ట్ ఒక్క అమెరికాలోనే కాకుండా ప్రపంచ దేశాలన్నింటపైనా పడింది. ముఖ్యంగా విమానయాన సంస్థలు బాగా ఎఫెక్ట్ అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా విమానయాన సేవలు నిలిచిపోయాయి. దాంతో పలు విమానయాన సంస్థల షేర్‌లు క్షీణించాయి. ఇక మన దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో షేర్లలో భారీ క్షీణత కనిపించింది. ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు దాదాపు రూ.5300 కోట్ల నష్టం వాటిల్లింది. బీఎస్ఈ డేటా ప్రకారం శుక్రవారం ఇండిగో షేర్లు 3 శాతానికి పైగా పడిపోయాయి. కంపెనీ షేర్లు రూ.137.25 నష్టంతో రూ.4,278.95 వద్ద ముగిశాయి. అయితే ఇంట్రా డే ట్రేడింగ్‌లో కంపెనీ షేర్లు ఒక దశలో రూ.4,251కి దిగజారాయి. షేర్ల పతనం కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ కూడా భారీ నష్టాన్ని చవిచూసింది.

# రూ.50 వేలలోపు ధరకే ఐఫోన్ 13



గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ తన ఐఫోన్ 13పై భారీ డిస్కౌంట్ అందిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన అమెజాన్ ప్రైమ్ డే సేల్-2024లో పాపులర్ స్మార్ట్ ఫోన్లపై పలు డిస్కౌంట్లు లభిస్తున్నాయి. ఐ-ఫోన్ 13 ఏ15 బయోనిక్ ప్రాసెసర్, 12-మెగా పిక్సెల్ డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. అమెజాన్ ప్రైమ్ డే సేల్-2024 డిస్కౌంట్‌తోపాటు సెలెక్టెడ్ బ్యాంకు కార్డులపై ఐ-ఫోన్ 13 ధర మరింత తగ్గుతుంది. 2021 సెప్టెంబర్ లో ఆవిష్కరించిన ఐఫోన్ 13 ఫోన్ ధర రూ.79,900 పలుకుతుంది. అమెజాన్ వెబ్ సైట్ లో రూ.59,900లకు లిస్టయింది. ఇతర డిస్కౌంట్లతో ప్రస్తుత అమెజాన్ ప్రైమ్ డే-2024 సేల్స్ కింద రూ.48,799లకే ఐ-ఫోన్ 13 సొంతం చేసుకోవచ్చు. ఒకవేళ మీరు ఎస్బీఐ క్రెడిట్ కార్డు లేదా ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ లేదా డెబిట్ కార్డులపై కొనుగోలు చేస్తే రూ.1000 ఇన్ స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. దీంతో ఐ-ఫోన్ 13 ధర రూ.47,799 పలుకుతుంది. పాత ఐ-ఫోన్ ఎక్స్ఛేంజ్ ఆఫర్ కింద మారిస్తే రూ.44,050 వరకూ ధర తగ్గుతుంది. 2021లో ఆవిష్కరించిన ఆపిల్ ఐఫోన్ 13 ఫోన్ ఆపిల్ 6-కోర్ ఏ15 బయోనిక్ సీపీయూతో వస్తుంది. 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ గా వస్తోంది. 1200 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, 60 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ తోపాటు 6.1 అంగుళాల ఓలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. డోల్బీ విజన్, హెచ్ఎల్జీ, హెచ్డీఆర్ 10 కంటెంట్‌కు డిస్ ప్లే మద్దతునిస్తుంది. సెన్సర్ షిఫ్ట్ స్టెబిలైజేషన్ తోపాటు 12 మెగాపిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 12 మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 12 మెగా పిక్సెల్స్ కెమెరా ఉంటుంది. ఆపిల్ ఐ-ఫోన్ 13 ఫోన్ 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై, బ్లూ టూత్ కనెక్టివిటీ, డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్ కోసం ఐపీ68 రేటింగ్, బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం ఫేస్ ఐడీ కి మద్దతుగా ఉంటుంది.

# భారీగా పడిపోయిన క్రౌడ్‌స్ట్రైక్ షేర్లు




మైక్రోసాఫ్ట్ సర్వర్‌లలో సమస్య కారణంగా నేడు ప్రపంచవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. మైక్రోసాఫ్ట్ సర్వర్ అంతరాయం బ్యాంకులు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు, వార్తా ఛానెల్‌లు, స్టాక్ మార్కెట్లు మరియు సూపర్ మార్కెట్‌లను ప్రభావితం చేసింది. దీని ప్రభావం భారతదేశంలోని విమానయాన సంస్థలపై ఎక్కువగా పడింది. 10 బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల పనితీరు కూడా దీని వల్ల ప్రభావితమైంది. ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వయంగా ధృవీకరించింది. మైక్రోసాఫ్ట్ సేవల్లో పెద్ద ఎత్తున అంతరాయం ఏర్పడి ప్రపంచవ్యాప్తంగా ఐటీ వ్యవస్థలపై ప్రభావం చూపుతుందని, వివిధ రంగాల్లో అంతరాయం కలుగుతోందని ఆర్బీఐ ప్రకటన పేర్కొంది. చాలా బ్యాంకుల కీలక వ్యవస్థలు క్లౌడ్‌లో లేవని ఆర్‌బీఐ తెలిపింది. తాజాగా ఈ అంతరాయానికి కారణమైన క్రౌడ్‌స్ట్రైక్ షేర్లపై వార్త వెలువడింది. మైక్రోసాఫ్ట్ బ్లూ స్క్రీన్ ఎర్రర్‌కు కారణమైన సైబర్ సెక్యూరిటీ సంస్థ క్రౌడ్‌స్ట్రైక్ షేర్లు నేడు భారీగా పడిపోయాయి (క్రౌడ్‌స్ట్రైక్ షేర్ డౌన్). ఒక్కరోజులోనే దాదాపు 21 శాతం విలువ కోల్పోయింది. అనధికారిక ట్రేడింగ్‌లో కంపెనీ షేర్లు 21 శాతం క్షీణించాయి. దీని కారణంగా.. క్రౌడ్‌స్ట్రైక్ విలువ 16 బిలియన్ డాలర్లు (రూ. 13.39 ట్రిలియన్) తగ్గింది. నేడు.. మైక్రోసాఫ్ట్ సర్వర్‌లలో సాంకేతిక లోపం కారణంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీలు మరియు విమానాశ్రయాలు తీవ్రంగా ప్రభావితమమైన విషయం తెలిసిందే. దీనికి క్రౌడ్‌స్ట్రైక్ కారణమం కావడంతో షేర్లు భారీగా పడిపోయాయి.

# చైనా కంపెనీని వెనక్కి నెట్టిన జియో!

### డేటా వినియోగంలో ప్రపంచంలోనే నంబర్ వన్..





రిలయన్స్ జియో మరో రికార్డు సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా డేటా వినియోగంలో నంబర్ వన్ కంపెనీగా అవతరించింది. చైనా కంపెనీలను వెనక్కు నెట్టేసింది. రిలయన్స్ జియో యొక్క జూన్ త్రైమాసిక గణాంకాలు తాజాగా వెల్లడించింది. అందులో కంపెనీ డేటా వినియోగం 4400 కోట్ల జీబీని మించిపోయింది. గతేడాది గణాంకాలతో పోలిస్తే ఈ సారి 33 శాతం పెరిగింది. దేశంలోని కస్టమర్లు రోజూ సగటున 1జీబీ కంటే ఎక్కువ డేటాను వినియోగిస్తున్న ఏకైక కంపెనీగా జియో అవతరించింది. జియో కస్టమర్లు 5జీ డేటాను విరివిగా ఉపయోగిస్తున్నారు. పెద్ద మొత్తంలో డేటాను ఉపయోగించే 5జీ కస్టమర్ల సంఖ్య దాదాపు 13 కోట్లకు చేరింది. అయితే.. 5జీ ఇప్పటికీ వినియోగదారులకు ఎటువంటి అదనపు ఛార్జీ లేకుండా అందుబాటులో ఉంది. అర్హత కలిగిన కస్టమర్‌లు 4జీ డేటా ప్లాన్‌తో రీఛార్జ్‌పై అపరిమిత 5జీ డేటాను కూడా ఉపయోగించవచ్చు. ప్రస్తుతం జియోకు 49 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారు. గత సంవత్సరంలోనే కంపెనీ 4 కోట్లకు పైగా కస్టమర్లను చేర్చుకుంది. మొబైల్ వినియోగదారులే కాదు.. ఫిక్స్‌డ్ వైర్‌లెస్ ఇంటర్నెట్ పరంగా కూడా కంపెనీ రికార్డులు సృష్టించింది. 10 లక్షలకు పైగా ఇళ్లు మరియు ప్రాంగణాలకు ఎయిర్‌ఫైబర్‌ను అందించిన మొదటి టెలికాం కంపెనీగా జియో అవతరించింది. ఇంటర్నెట్‌తో పాటు, జియో వినియోగదారులు వాయిస్ కాలింగ్‌లో కూడా ముందున్నారు. జూన్ త్రైమాసికంలో వాయిస్ కాలింగ్ విషయంలో కంపెనీ 6 శాతం వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ ఇప్పుడు రికార్డు స్థాయి 1.42 ట్రిలియన్ నిమిషాలకు చేరుకుంది. డిజిటల్ ఇండియాకు వెన్నెముక, అధిక కవరేజీతో సరసమైన ఇంటర్నెట్ అందిస్తున్న సంస్థ జియో అని కంపెనీ ఇన్ఫోకామ్ చైర్మన్ ఆకాష్ ఎం అంబానీ అన్నారు. కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌లు, 5జీ సేవలు, సెక్టార్‌లో ఆవిష్కరణ వృద్ధిని పెంచుతాయన్నారు. రాబోయే కాలంలో జియో మెరుగైన నెట్‌వర్క్, సేవల ఆధారంగా మార్కెట్‌లో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఒకేరోజు రూ.8 లక్షల కోట్లు ఆవిరి..




వరుస లాభాలతో రికార్డు గరిష్టాలకు చేరుకున్న దేశీయ సూచీలకు చాలా పెద్ద దెబ్బ తగిలింది. సెన్సెక్స్ నిఫ్టీ తో పాటు మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు బాగా కరెక్ట్ అయ్యాయి. మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా అంతర్జాతీయంగా విమానయాన, బ్యాంకింగ్ రంగాలు తీవ్ర అంతరాయం ఎదుర్కొన్నాయి. దీంతో ఆయా రంగ స్టాక్‌లు నష్టపోయాయి. అంతర్జాతీయంగా పలు దేశాల స్టాక్ మార్కెట్లు నష్టాలను మూటగట్టుకున్నాయి పై కారణాలతో పాటు బడ్జెట్ రోజు కూడా సమీపిస్తుండడంతో మదుపర్లు అప్రమత్తమయ్యారు. గరిష్టాల వద్ద లాభాల స్వీకరణకు దిగారు. అలాగే రిలయన్స్ వంటి హెవీ వెయిట్ షేర్లలో అమ్మకాలు కూడా సూచీలను కిందకు లాగేశాయి. దీంతో ఈ వారంలోనే జీవన కాల గరిష్టాలకు చేరుకున్న సూచీలు వారాంతంలో కిందకు దిగి రాక తప్పలేదు. దీంతో మదుపర్లు సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల విలువ ఏకంగా రూ.7.9 లక్షల కోట్లు తరిగిపోయింది. బీఎస్‌లో నమోదైన కంపెనీల్లో ఏకంగా 3071 షేర్లు నష్టాల బాటలోనే సాగాయి. వచ్చే వారం దేశీయ సూచీలను పూర్తిగా కేంద్ర బడ్జెట్ నడిపించనుంది. వివిధ రంగాలకు కేంద్రం కేటాయింపులను బట్టి ఆయా రంగాల షేర్లలో కదలిక కనిపించే ఛాన్స్ ఉంది. ఉత్పత్తి, ఇన్‌ఫ్రా, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ, ఇందన, ఎఫ్ఎమ్‌సీజీ రంగాలకు ఆర్థిక మంత్రి గుడ్ న్యూస్ చెప్పే ఛాన్స్ ఉందని వార్తలు వెలువడుతున్నాయి. అలాగే ఇప్పటికే వెలువడిన, త్వరలో వెలువడనున్న త్రైమాసిక ఫలితాలు కూడా సూచీలను నడిపించనున్నాయి. ఐటీ కంపెనీల లాభాలు పెరుగుతుండడం సానుకూలాంశం.

# తగ్గిన బంగారం, వెండి ధరలు.. ఎంతంటే?



రెండు రోజులు స్థిరంగా ఉన్న బంగారం ధరలు కొంత తగ్గుముఖం పట్టాయి. దీంతో నేడు (జులై 15) పసిడి ధరలు గరిష్టంగా రూ. 110 తగ్గింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో.. విజయవాడ, హైదరాబాద్‌లలో మాత్రమే కాకుండా.. బెంగళూరు, ముంబై, గుంటూరు, ప్రొద్దుటూరు, వైజాగ్‌లలో కూడా 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.67500 (22 క్యారెట్స్) కాగా.. 24 క్యారెట్ల తులం గోల్డ్ రేటు రూ.73650 వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే ఈ రోజు ధరలు వరుసగా రూ. 100, రూ. 110 తగ్గినట్లు తెలుస్తోంది. ఢిల్లీలో కూడా బంగారం ధరలు వరుసగా రూ. 100, రూ. 110 తగ్గింది. కాబట్టి ఈ రోజు ఒక తులం 22 క్యారెట్ల బంగారం రేటు రూ. 67650 కాగా.. 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73790 వద్ద ఉంది. హైదరాబాద్, విజయవాడ, ఢిల్లీలలో మాత్రమే కాకుండా చెన్నైలో కూడా ఈ రోజు బంగారం ధరలు తగ్గాయి. కాబట్టి చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 67850 కాగా, 24 క్యారెట్స్ 10 గ్రామ్స్ బంగారం ధర రూ. 74020 వద్ద ఉంది. దీన్ని బట్టి చూస్తే.. నిన్నటి ధరల కంటే ఈ రోజు వరుసగా రూ. 200, రూ. 220 తగ్గినట్లు స్పష్టమవుతోంది.
వెండి ధరలు... బంగారం ధరలు మాత్రమే కాకుండా.. వెండి ధరలు కూడా తగ్గాయి. కేజీ వెండి ధర మునుపటికంటే రూ. 300 తగ్గింది. దీంతో కేజీ వెండి కొనుగోలు చేయాలంటే రూ. 95200 వెచ్చించాల్సి ఉంటుంది. మూడు రోజులు తర్వాత మళ్ళీ వెండి ధర తగ్గింది.

## మహాలక్ష్మి ఆలయంలో ఘనంగా శాకాంబరి ఉత్సవాలు



**మంథని టౌన్ జూలై 20 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ఆదివారం శాకాంబరి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాస పూర్ణిమ ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని శాకంబరి అమ్మవారిగా అన్ని రకాల కూరగాయలతో దేదీప్యమానంగా అలంకరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో అమ్మవారికి ఉదయం 4 గంటలకు వేదోక్తంగా అభిషేకం , అర్చనలు, శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మహిళలు సామూహికంగా శ్రీ లలిత సహస్రనామ పారాయణం చేస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎంసిపిఎఫ్ కమిటీ ఎన్నిక



**మంథని జూలై 20 (నినాదం న్యూస్):**
మంథని పట్టణంలో ఎంసీపీఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో మంథని మండల కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షునిగా దైవ కృపాకర్ ఉపాధ్యక్షుడిగా జోసెఫ్, కార్యదర్శిగా నవీన్ ఉప కార్యదర్శిగా బెంజమిన్ కోశాధికారిగా జోషి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పాస్టర్ నతానియల్ , పాస్టర్ సత్ కీర్తి గౌరవ అధ్యక్షులుగా పాస్టర్ ఎలీషా ఎన్నుకున్నారు.

## 18 లీటర్ల గుడుంబా స్వాధీనం



**మంథని జులై 20( నినాదం న్యూస్):**
రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంపేట్ గ్రామంలో శనివారం18 లీటర్ల గుడుంబా ను రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే కంచర చెరువు ప్రాంతం లో గుడుంబా తయారు చేస్తున్నరని పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు గుడుంబా స్థావరంపై దాడి చేయగా సుమారు 1000 లీటర్లు గుడుంబా తయారీకి సిద్ధం గా ఉన్న బెల్లం పానకం ను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీ చేస్తున్న నిందితుడు బొంతల రమేష్ (40) పోలీసులను చూసి పారిపోయాడు. స్వాధీనం చేసుకున్న 18 లీటర్ల గుడుంబాను రామగిరి పోలీస్ స్టేషన్లో అప్పగించారు.1000 లీటర్లు బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.

## మంథనిలో గంగాదేవి బోనాలు



**మంథని టౌన్ జూలై 20 (నినాదం న్యూస్) :**
గంగపు త్రుల సంఘం ఆధ్వర్యంలో గంగపుత్రుల కులదైవం గంగమ్మ తల్లి బోనాల జాతరను ఆదివారం మంథనిలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం నిర్వాహకులు అంబటి సతీష్, గందం వెంకటస్వామి ,బోయిన నారాయణ ,అంబటి కుమార్, అంకరి శివ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతర సందర్భంగా మంథని పట్టణంలోని బోయినపేట నుండి గోదావరి తీరం వరకు బోనాలు ఎత్తుకొని ర్యాలీగా వెళ్లి గోదావరి తీరంలో బోనాలను సమర్పించుకుంటామని వారు పేర్కొన్నారు. కావున అంగరంగ వైభవంగా జరిగే బోనాల జాతరకు మంథని నియోజకవర్గం లోని గంగపుత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### -సుల్తానాబాద్ ఎస్.ఐ.శ్రావణ్‌కుమార్

**సుల్తానాబాద్, జూలై 20 (నినాదం న్యూస్):**



భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి అని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రజలకు సూచించారు.శని వా రం సుల్తానాబాద్ మండలంలోని మానేరు పరిస ర ప్రాంత గ్రామాలైన గొల్లపల్లి, గర్రేపల్లి,బొంతకుం టపల్లి, నీరుకుల్ల, గట్టేపల్లి,కదంబాపూర్, మంచిరామి, తొగర్రాయి మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు అని చెప్పారు.గత రెండు రోజులుగా ఎడతెరిపి లే కుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని మత్స్యకారులు ఎవరు వేట కు వెళ్ళవద్దని ఎస్సై సూచించారు.అలాగే లోత ట్టు ప్రాంతాలు నిండుగా ప్రవహిస్తున్న మానేరు వాగుతో పాటు చెరువులు, కుంట లను పరిశీలిం చిన అనంతరం మాట్లాడుతూ వర్షాకాలం నేప థ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని,వ ర్షాల వల్ల నీరు నిలిచిన గుంతల వద్ద జాగ్రత్తలు పాటించాలని కోరారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగాఉండాల్సినఅవసరం ఉం దన్నారు.ఇంటి పరిసరాల్లో కరెంట్ వైర్లతో,తడి సిన స్విచ్ బోర్డులతో జాగ్రత్తగా ఉండాలని,తడి సిన గోడల వల్ల ప్రమాదం సంభవించినది ఆ యన అన్నారు.ముఖ్యంగా బర్ల కాపర్లు, జాలర్లు ఎట్టి పరిస్థితుల్లో లోతట్టు ప్రాంతాల్లో పర్యటించ వద్ద ని సూచించారు. రైతులు వ్యవసాయ బా వులు, కుంటలను జాగ్రత్తగా పరిశీలించి వ్యవ హరించాలని సూచించారు.అవసరం ఉంటే త ప్ప వర్షంలో బయటకి వెళ్లొద్దని తెలియజేశారు.

## ముదిరాజులను బిసిఎలో చేర్చాలి

### -ముదిరాజ్ మహాసభ డిమాండ్

**బెల్లంపల్లి జులై 20 (నినాదం న్యూస్):**
ముదిరాజు కులస్తులను బిసి డి గ్రూప్ నుండి బిసి ఎ గ్రూప్ లోకి చేర్చాలని ముదిరాజ్ మహాసభ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ మేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ సంఘం ఆధ్వర్యంలో బెల్లంపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు శనివారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నెల్లి రమేష్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కులస్తులు సుమారు 48లక్షల మంది జనాభా కలిగి ఉన్నారని,వీరి ఆర్థిక స్థితిగతులను విశ్లేషించి వారు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను తెలుసుకొని స్పందించిన ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,నాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు అభయ హస్తం ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజ్ కులాన్ని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బిసి డి గ్రూప్ నుండి బిసి ఎ గ్రూప్ లోకి మారుస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

**• ఎస్పీ శ్రీనివాసరావు**



**కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 20(నినాదం న్యూస్ )**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అప్రమత్తంగా ఉండాలని సూచించారు .జిల్లా ప్రజల సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు .జిల్లా పరిధిలోని వివిధ బ్రిడ్జిలు మరియు వాగుల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . అదేవిధంగా కొన్ని గ్రామాలలో ప్రజలు బయటకు రాకుండా డప్పు చాటింపు చేయడం జరిగిందిని ఆసిఫాబాద్ జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ప్రజలందరూ ప్రత్యేకంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజల అనవసరంగా బయటికి రాకూడదని తెలిపారు . వాగులు వంకలు నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంటుంది కాబట్టి ఎవరు కూడా వాటి దగ్గరికి వెళ్ళవద్దు అన్నారు రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను కానీ వైర్లను కానీ చేతులతో తాకరాదని తెలిపారు.ఆడప్రాజెక్ట్ మరియు ప్రాణహిత పరివాహ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలాశయాలుల, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు , ప్రజలు కానీ ఎవరు కూడా చేపల వేటకు వెళ్ళరాదన్నారు . వర్షం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంటుంది కాబట్టి వాహనాలు ఎవరు కూడా అతివేగంతో నడపరాదు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి.పిల్లలు యువకులు నది దగ్గరకు మరియు ఎత్తైన జలాశయాల వద్దకు సెల్ఫీలు తీసుకోవడానికి కానీ ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలి ఎవరైనా ప్రమాదంలో చిక్కుకుంటే వెంటనే డయల్ 100 కానీ లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించవచ్చు. జిల్లాలో వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి డిజాస్టర్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే పోలీసులను సంప్రదించవచాలని సూచించారు.

## పేదలకు వరం...కళ్యాణ లక్ష్మి పథకం



**సుల్తానాబాద్, జూలై 20 (నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ్ లక్ష్మి షాద్ ముబారక్ పథకం పేదలకు వరంలాంటిదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు దీమా వ్యక్తం చేశారు.అవినీతికి తావులేని స్వచ్ఛమైన పాలనను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.సుల్తానా బాద్ మండల కేంద్రం లోని ఎస్.వి.ఆర్ గార్డెన్ లో శనివారం పట్టణంలోని,మండలంలోని వివి ధ గ్రామాలకు చెందిన 59 మంది కళ్యాణ లక్ష్మి, 9 షాది ముబారక్ 68 లక్షల 07 వేల 888 వం దల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు,స్థా నిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు చె క్కులనుపంపిణీ చేశారు.అనంతరంఆయన మా ట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్విరామంగా ప్రజ ల కోసం పనిచేస్తుందని ఎన్నికల ముందు ఇచ్చి న హామీలను తూచా తప్పకుండా అమలు పరు స్తున్నామని అన్నారు.త్వరలో రాష్ట్ర వ్యాప్తం గా ఐదు లక్షల ఇందిరమ్మ గృహాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అందిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తం గా 31 వేల కోట్ల రూపాయల రుణ మా ఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు.ఐదు సం వత్సరాల కాలంలో ప్రతి పేద వారికి ఇల్లు నిర్మిం చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని గత ప్రభుత్వం తమకార్యకర్తలకే పథకాలనుఅందిం చిందని కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులై న ప్రతి ఒక్కరికి అందిస్తుందనిఅన్నారు.మాట లుచెప్పే ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపిస్తా మని అన్నారు.5సంవత్సరాల కాలంలో అభివృ ద్ధి లక్ష్యం గా పనిచేస్తామని ఎక్కడ ఎవరికి ఏ ఆ పద వచ్చినా తమకు ఫోన్ చేస్తే స్పందిస్తామని, గ్రామాలలో సైతం తమ నాయకులు అందుబా టులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తారని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ శ్రేణులు అం తటి అన్నయ్య గౌడ్,మినుపాల ప్రకాష్ రావు, ధ న్నాయక్ దామోదర్ రావు,చిలుక సతీష్,వేగో లం అబ్బయ్య గౌడ్,సాయిరిమహేందర్,జానీ, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ,వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కౌన్సిలర్లు మమ్మద్ నిషాద్ రఫీక్,చింతల సునీత రాజు,దున్నపోతు ల రాజయ్య,ఆర్డీవో గంగయ్య,తహసీల్దార్ మధు సూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలతో పాటు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.

## ఆగని ఇసుక అక్రమ రవాణా

### - రెండు లారీలు పట్టుకున్న పోలీసులు



**మంథని, జులై 20( నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా మంథని మండలం సోమన్‌పల్లి ప్రాంతం సహజ వనరుల అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారింది. అధికారులు చోద్యం చూడడంతో మొన్నటిదాకా మొరం తవ్వకాలు కొనసాగాయి. మరో వైపు కాసులు కురిపించే ఇసుక ఇక్కడి నుంచి పట్టణ ప్రాంతాలకు అక్రమ రవాణా అవుతోంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి మంథని పోలీసులు ఎక్లాస్పూర్ చెక్ పోస్ట్ వద్ద రెండు ఇసుక లారీలను పట్టుకున్నారు. బూడిద రాజు( నల్గొండ) ,కాసుల జంగయ్య( యాదాద్రి భువనగిరి)లు ఈ లారీల ఓనర్లు గా గుర్తించామని ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన కారెంగు నర్సింహ, నకర్తి ఆంజనేయులు డ్రైవర్లుగా ఉన్నారని తెలిపారు. రెండు లారీలను సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**• కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్**



**సుల్తానాబాద్, జూలై 20 (నినాదం న్యూస్):**
చెట్లను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనదేనని పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ ఎ స్సై ఓంకార్ యాదవ్ విద్యార్థులకు సూచించా రు.శనివారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెం ట్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్,వన మహోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్,క్రిసెంట్ పాఠశాలల సీఈవో స య్యద్ తహభిలాల్ ముఖ్య అతిథులుగాహాజరై చెట్లను నాటారు.ఈ సందర్భంగా ఎస్సై ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ పిల్లలుశ్రద్ధగాచదవాలని తల్లిదండ్రులు ఆకాంక్షలను నెరవేర్చాలనిసూచిం చారు.చరవాణినీ ఉపయోగించడం తగ్గించాల ని,మీకు ఏదైనా సమస్య ఎదురైతే పోలీస్ స్టేషన్ కి, 100కు సమాచారాన్ని అందిస్తే మేము వచ్చి చర్య తీసుకుంటామని విద్యార్థులకు చెప్పారు. అనంతరం సీఈఓ తహబిలాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ ప్రాధాన్యత ను వివరిస్తూ,ప్రతి ఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞా నం ఉండాలి అని అన్నారు.విద్యార్థులకు కం ప్యూటర్ పరిజ్ఞానం అవసరమని కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశామని చెప్పారు.శారీరక, మానసిక ఆరోగ్యానికి స్వచ్ఛమైన చెట్ల గాలి ప్ర ధాన పాత్ర పోషిస్తుంది అని,చెట్లను పెంచి వా టిని సంరక్షించే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన సూచించారు. అనంతరం ఎస్సైని శాలు వాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సి పాల్ సయ్యద్నసీర్,ఎం.డి. జాఫర్, ఉ పాధ్యాయులు రాజవీర్,షరీఫ్,ఆలీ,నాజీమ్,కృ ష్ణ పద్మజ ఫర్జానా ఉపాధ్యాయబృంద%శీ% విద్యా ర్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్ల పై నిలిచిన నీటిని దారి మళ్లింపు


**• నీటితో ఇబ్బందులు ఎదురైతే సమాచారం అందించండి**

**• మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**



**సుల్తానాబాద్, జూలై 20 (నినాదం న్యూస్):**
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డు పైకి చేరి రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో మున్సిపల్ చైన్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు హుటాహుటిన స్థలానికి చేరుకుని వర్షపు నీటిని దారి మార్లించారు.శనివారం మున్సిపల్ పరిధి లోని సుభాష్ నగర్ లో రోడ్లు జలమయం కావ డంతో తక్షణమే చైర్ పర్సన్ చేరుకొని జెసిబి స హాయంతో రోడ్డు పై ఉన్న నీరును ప్రక్కలకు క చ్చా డ్రైన్ తీసి నీరు రోడ్డుపై నీలువకుండా చే శారు. అనంతరం మాట్లాడుతూ వర్షాకాలం దృ ష్ట్యా రహదారులపై అలాగే కాలనీలలో ఇండ్లకు నీరు చేరితే తక్షణమే మున్సిపల్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.వర్షంలో ప్రజలు ఎ వ్వరు ఇబ్బందులు ఎదుర్కోవద్దని ముందస్తు చ ర్యలు చేపడుతున్నామని,ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండా లని వివిధ రకాల రుగ్మతలు దరి చే రకుండాజాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మంచినీరు విషయంలో అధిక జాగ్రత్తలు పాటిం చాలని,శిధిలావస్థకు చేరిన ఇండ్లలో ఎవరు ని వసించవద్దని వర్షాల కారణంగా అవి కూలిపో యే ప్రమాదం ఉంటుందని సూచించారు.వారి వెంట మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తో పాటు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## నాణ్యత లోపంతో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు



**బెల్లంపల్లి జులై 20 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 31వ వార్డులో గత ప్రభుత్వ హయాంలో వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ ల పనులు నాణ్యత లోపంతో ఎక్కడికక్కడ పగిలిపోతున్నాయని 31వ వార్డులోని ప్రజలు శనివారం సోషల్ మీడియా ద్వారా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.కమిషన్ లకు కక్కుర్తి పడి నాణ్యత లోపంతో మిషన్ భగీరథ పైప్ లైన్లను వేశారని అవార్డు ప్రజలు ఆరోపించారు.సంవత్సరాల తరబడి ప్రజలకు మంచినీళ్ళ అందించే పైప్ లైన్ లను కమిషన్ ల కాసులకు కక్కుర్తి పడి సంబంధిత కాంట్రాక్టర్,ప్రభుత్వ అధికారులు,గత పాలకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆరోపించారు.వార్డులోని మైలారపు సత్తయ్య,ఎల్దండి శ్యాం అనే వ్యక్తుల నివాసాల వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లు పగిలిపోయి పెద్ద ఎత్తున నీళ్ళు వారి ఇండ్ల పైకి ఉబికి వచ్చాయి.ఇదే సమయంలో అదృష్టవశాత్తు విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది.అంత పెద్ద ఎత్తున నీళ్లు పైకి వచ్చిన సమయంలో ఆ ఇండ్లలో విద్యుత్ సరఫరా ఉన్నట్లయితే ఎంత పెద్ద ప్రమాదం జరిగి ఉండెనో ఊహించలేకపోతున్నామని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేశారు.ఇదే సమయంలో వారి ఇండ్లలోని విద్యుత్ సరఫరా మీటర్లు కూడా ఆ నీటిలో తడిసాయి,ఒక వేళ విద్యుత్ సరఫరా జరిగి ఉండి ఉంటే జరగరాని నష్టం జరిగితే ఆ నష్టానికి ఎవరు బాధ్యత వహించే వారని ఆ వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ పైప్ లైన్ ల లీకేజీల విషయంలో సంబంధిత మిషన్ భగీరథ కాంట్రాక్టర్,అధికారులపై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక బస్తీవాసులు కోరారు.

## పత్తిపాక గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

### -హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్, జిల్లా వైద్యాధికారి



**ధర్మారం జులై 20 (నినాదం న్యూస్) :**
ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా మేడారం వైద్య బృందం గ్రామంలో ఏడు బృందాలుగా ఏర్పడి ఇంటింటా ఫివర్ సర్వే నిర్వహించి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి విశేషా స్పందన లభించింది. 98 మందిని పరీక్షించగా అందులో 62 మంది పై అనుమానాలు ఉండడంతో వారి రక్త మూత్ర నమహాలను సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగింది సీజనల్ వ్యాధులు ఎక్కువవుతున్న సమయంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్డూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ తో కలిసి సందర్శించి వైద్య అధికారులకు తగు సూచనలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి, పత్తిపాక కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎదుల్ల అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బద్దం గంగారెడ్డి కోలా శ్రీనివాస్, ఎంపీ ఓ రమేష్ డాక్టర్ సుస్మిత, మలేరియా నోడల్ అధికారి దామోదర్ సూపర్వైజర్ జయ ఏఎన్ఎం సుజాత వారి సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీ శిరీష ఎదుల్ల రవికుమార్, వేగోళం భాస్కర్, పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## రసవత్తరంగా సాగుతున్న రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు

**బెల్లంపల్లి జులై 20 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో గల స్థానిక ఆర్ పి గార్డెన్ లో తైక్వాండో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు శనివారం రసవత్తరంగా కొనసాగాయి.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు రాష్ట్రంలోని 33జిల్లాలు నుండి వివిధ విభాగాలకు చెందిన సుమారు740మంది క్రీడాకారులు,అదేవిధంగా100మంది కోచ్ లు క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు.అండర్ 18,21,22 విభాగాల్లో 2వ రోజు క్రీడాకారులు పోటీల్లో తలపడ్డారు.క్రీడా పోటీలకు హాజరైన క్రీడాకారులకు,కోచ్ లకు,అధికారులకు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించారు.ఆదివారం చివరి రోజు పోటీలు ముగియనున్నందున విజేతలకు బహుమతులు అందజేయడానికి బెల్లంపల్లి,చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్,గడ్డం వివేక్ లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

### సీజనల్ వ్యాధులు నియంత్రణపై

# అప్రమత్తంగా ఉండాలి!

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 20(నినాదం న్యూస్):** వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నియంత్రించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్, డి. సి. హెచ్. చెన్నకేశవ లతో కలిసి ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ఫార్మసీ, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాల బాధితులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మందులు, పరీక్ష కిట్లను అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణులకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు అవ్వకుండా అవసరమైనట్లయితే ముందుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్చుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణలో భాగంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వార్డులలో రోగులతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. అశోక్, పి. హెచ్. ఎన్. రత్నకుమారి, హెచ్. ఈ. ఓ. దిలీప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పు తీర్చమంటే హత్య చేశారు

### ముగ్గురు నిందితుల అరెస్ట్ - వివరాలు వెల్లడించిన గోదావరిఖని ఏసీపీ మడత రమేష్



**మంథని, జులై 20( నినాదం న్యూస్) :** ఇచ్చిన అప్పు తీర్చమని అడిగినందుకు ఓ మహిళ హత్యకు గురైంది. ముత్తారం మండలంలో సంచలనం రేపిన ఈ సంఘటనలో నిందితులైన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మధుసూదన్ రావు మంథని సర్కిల్ కార్యాలయంలో శనివారం వివరాలు వెల్లడించారు. ముత్తారంకు చెందిన అమ్ము రజిత అలియస్ లావణ్య తన ఇంటి సమీపంలోని పెరక రాజేశ్వరి (65) వద్ద కొంతకాలం క్రితం రూ.1.5 లక్షలు అప్పు తీసుకుంది. కాగా రాజేశ్వరి తరుచూ అప్పు తీర్చమని లావణ్యను అడిగింది. ఈ నెల 8వ తేదీన అప్పు ఇస్తానని లావణ్య తన ఇంటికి రమ్మని రాజేశ్వరిని పిలిచింది. లావణ్య, ఆమె భర్త రవి అలియాస్ రమేశ్ తోపాటు కుక్కముడి తిరుపతి అనేవ్యక్తి కలిసి రాజేశ్వరిని ఇంట్లో గొంతు నులిమి చంపేశారు. అదే రాత్రి గోనెసంచిలో మూటకట్టి పారుపల్లికి వెళ్లే వ్యవసాయ బావిలో పడేశారు. ఈ సంఘటనలో నిందితులైన ముగ్గురిని శనివారం ఉదయం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మధుసూధన్ రావు లు అరెస్ట్ చేశారు. అప్పు ఇచ్చిన రాజేశ్వరి తమను తరచుగా డబ్బులు ఇవ్వాలని ఇబ్బందులు పెట్టేదని, అందుకే ఆమెను హత్య చేశామని నిందితులు ఒప్పుకున్నట్లు ఏసీపీ రమేష్ తెలిపారు. రాజేశ్వరి ఒంటి పై ఉన్న బంగారం తీసుకున్నట్లు నిందితులు అంగీకరించారని ఏసీపీ తెలిపారు. మహిళ హత్య కేసులో నిందుతులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చమన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ, ఎస్ఐ లతో పాటు కానిస్టేబుల్స్ దుబాసి రమేష్, బాలగాని కిరణ్ లను ఏసీపీ అభినందించారు.










# వరద పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేక రక్షణ చర్యలు!

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 20(నినాదం న్యూస్):** వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండలం అనార్ పల్లి, సంగ్వి గ్రామాలను సందర్శించి గ్రామాలలో వరద పరిస్థితులు, చేపట్టవలసిన చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో నదులు, వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయని, ఈ క్రమంలో పోలీస్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సమన్వయంతో నదులు, కల్వర్టులు, వాగుల వద్దకు ప్రజలు వెళ్లకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వరదల కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే గ్రామాలలో గర్భిణులను గుర్తించి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది తమ పరిధిలో ఇండ్లను సందర్శించి సభ్యులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. ప్రజల సహాయార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వరద పరిస్థితులలో సహాయం కోసం ఫోన్ నం. 08733-279033, మొబైల్ నం. 6304686505 లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి, మండల తహసిల్దార్, ఎస్.ఐ., మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అబార్షన్లకు అడ్డాగా హుజురాబాద్, జమ్మికుంట ప్రైవేట్ హాస్పిటల్స్?

- అక్రమ సంపాదన కోసం ఆర్ఎంపీలకు కమిషన్ల ఏరా ?
- విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న కొంతమంది డాక్టర్లు
- పోలీస్ కేసులు అయితే బలి అయ్యేది ఆర్ఎంపీ లే



**జమ్మికుంట, జూలై 20 (నినాదం న్యూస్) :** జమ్మి కుంట హుజరాబాద్ కేంద్రంగా నడుస్తున్న అబా ర్షన్ల దందాపై ప్రజల నుండి నిరసన వ్యక్తం అవు తుంది. వైద్యులు దేవుళ్ళతో సమానం అలాంటి పవిత్రమైన వైద్య వృత్తిలో ఉంటూ అక్రమ సంపాదనే లక్ష్యంగా కొంతమంది డాక్టర్లు పక్రమా ర్గంగా అబార్షన్లు చేస్తూ అడ్డగోలుగా సంపాది స్తున్న వైనం స్థానికంగా కనబడుతుంది. కొంత మంది డాక్టర్లు వక్రమార్గాన సంపాదన కోసం ఆర్ఎంపీలను బలి పశువులను చేస్తున్నారు. వారికి లేనిపోని ఆశలు కల్పిస్తూ అధిక కమిషన్లు ఇస్తామంటూ కొంతమంది డాక్టర్లు ఇలాంటి తప్పుడు పనులకు ఒడిగడుతున్నారు. కొంతమంది డాక్టర్లు ఎంత సంపాదించినా ఇంకా కావాలనే దురుద్దేశంతో 30 నుండి 40 శాతం కమిషన్లు ఆర్ఎంపీలకు ఇస్తామంటూ ఆఫర్లు ఇస్తూ రోగుల దగ్గర అడ్డగోలు బిల్లులు వేసి టెస్టుల పేరుతో వేలాది రూపాయలు లాగుతున్నారు . అవసరం ఉన్న లేకపోయినా అనవసరమైన టెస్టులు చేస్తూ కొంతమంది డాక్టర్లు డాక్టర్ వృత్తికి కళంకం తెస్తున్నారు. ఆర్ఎంపీలకు కానుకల పేరుతో వారికి ఎర వేస్తూ అధిక కమిషన్లను ఆశ చూపుతూ ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన వైద్యశాఖ అధికా రులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒకసారి ఇలాంటి పాపపు పనులు చేసి దొరికిన డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటే మరొకరు ఎలాంటి పనులు చేయడానికి డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటే మరొకరు ఎలాంటి పనులు చేయడానికి సాహ సించరని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆర్ఎం పీలు సైతం డాక్టర్లు ఇచ్చే కమిషన్లకు ఆశపడి తమ ఊరిలోని వ్యక్తులను మోసం చేస్తూ ఇలాంటి హాస్పిటల్స్‌కు తీసుకువచ్చి వాళ్ళ రక్తాన్ని పీలు స్తున్నారు. గ్రామంలో వైద్య సేవలు అందించే ఆర్ఎంపీలను ఆ గ్రామ ప్రజలు దేవుడితో కొలు స్తారు అలాంటి వైద్యవృత్తిని కమిషన్ కోసం కక్కు ర్తి పడి ఇలాంటి దిక్కుమాలిన పని చేసే డాక్టర్ల వద్దకు రోగులను తీసుకు వెళ్లకుండా మీ నిజాయితీని చాటుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.


## నేషనల్ క్రష్..అభిమానులు ఇచ్చిన ట్యాగ్



'యానిమల్'తో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్నారు బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రి. ఈ సినిమా తర్వాత యూత్‌లో ఆమెకు ఫాలో యింగ్ విపరీతంగా పెరిగింది. దీంతో ఆమె నేషనల్ క్రష్‌గా గుర్తింపు సొంతం చేసుకున్నారు. అభిమానులు తనని 'నేషనల్ క్రష్' అని పిలవడంపై తాజాగా త్రిప్తి స్పందించారు. ఆ ట్యాగ్ విషయంలో తాను ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదా పు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీన టులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. ఎందుకంటే, యాక్టింగ్‌ను నేను సీరియస్‌గా తీసుకోలేదు. మొదటి సినిమా పూర్తైన తర్వాత కెరీర్‌ను విధికే వదిలేశా. 'ఒక సినిమా పూర్తి చేశా. అదృష్టం ఉంటే రెండో సినిమా రావొచ్చు' అనుకున్నా. అలాంటి సమయంలో 'లైలా మజ్ను' కోసం ఆడిషన్‌లో పాల్గొన్నా. ఆనాటి నుంచి యాక్టింగ్‌పై దృష్టిపెట్టా. నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారు. నేషనల్ క్రష్ అనేది నా దృష్టిలో ట్యాగ్ మాత్రమే కాదు. అభిమానుల ప్రేమ. వాళ్లు నన్ను అలా పిలుస్తున్నందుకు ఆనందంగా ఉన్నా. ఇది నాపై మరింత బాధ్యత పెంచింది. ప్రేక్షకులను అలరించే చిత్రాల్లో నటించాలని తెలియజేసింది' అని తెలిపారు. త్రిప్తి నటించిన సరికొత్త చిత్రం 'బ్యాడ్‌న్యూస్'. ఆనంద్ తివారీ దర్శకుడు. విక్కీ కౌశల్, అమీ విర్క్ కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య శుక్రవారం ఈసినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. మంచి టాక్ సొంతం చేసుకుంది.

## పారితోషికం కన్నా... పాత్ర ముఖ్యం

### కరీనా కపూర్ స్పందన



బాలీవుడ్ నటి కరీనాకపూర్ అత్యధిక పారితోషికం తీసుకుంటున్న నటీమణుల జాబితాలో భాగం కావడంపై స్పందించారు. డబ్బు కంటే పాత్రకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. 'దాదాపు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల వరకూ సంపాదిస్తున్న తారల్లో నేనూ ఒకదాన్ని. ఈ స్థాయికి రావడానికి ఎంతో శ్రమించా. కేవలం పారితోషికాన్ని దృష్టిలో ఉంచుకుని సినిమాలు అంగీకరించను. పాత్ర నచ్చితే తక్కువ రెమ్యూనరేషన్‌కూ యాక్ట్ చేస్తా. అది పూర్తిగా నా అభిప్రాయం మీద ఆధారపడి ఉంటుంది. సినిమా ఎలాంటిది? అందులో నా పాత్ర ఏమిటి? అది సమాజంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది? అనే విషయాలను పరిగణలోకి తీసుకుంటా' అని చెప్పారు. అనంతరం తన భర్త సైఫ్ అలీఖాన్ గురించి మాట్లాడారు. 'పెళ్లి తర్వాత ఎంతో మారా. ఒకరికొకరు తోడుగా ఉండటం అర్థం చేసుకున్నాం. షూటింగ్స్ కారణంగా కలిసి టైమ్ స్పెండ్ చేయడానికి వీలు ఉండదు. ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ కొన్నిసార్లు ఒకరినొకరు చూసుకోవడానికి కూడా సమయం దొరకదు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను బ్యాలెన్స్ చేయడం అంత సులభం కాదు. అందుకే వీలు దొరికినప్పుడు కలిసి సరదాగా గడపాలనుకుంటాం' అని తెలిపారు.'క్రూ'తో ఇటీవల విజయాన్ని అందుకున్నారు కరీనాకపూర్. బంగారం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో జాస్మిన్ కోహ్లిగా కనిపించారు. ప్రస్తుతం ఈమె 'సింగం అగైన్' కోసం వర్క్ చేస్తున్నారు.

## నినాదం సినిమా

## వెబ్ సీరిస్‌లపై దృష్టి పెట్టిన సమంత



ఒకప్పుడు వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద అలరించిన సమంత ఇప్పుడు ఓటీటీ వేదికగానూ సత్తా చాటుతు న్నారు. ఇప్పటికే 'ఫ్యామిలీమెన్ 2'లో ఆమె నటనకు అందరూ ఫిదా అయ్యారు. ఇప్పుడు మరో సరికొత్త సిరీస్‌లోనూ సమంత నటించడానికి సిద్ధమయ్యారు. రాజ్ అండ్ డీకే సార థ్యంలో రూపొందబోయే పీరియాడిక్ ఫాంటసీ సిరీస్‌లో సమంత నటించబోతున్నారట. ఆదిత్య రాయ్‌కపూర్, వామికా గబ్బీ తది తరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'తుంబాద్' వంటి మిస్టరి యస్ థ్రిల్లర్ తీసిన రాహి అనిల్ బార్వే దీనికి దర్శకత్వం వహిం చనున్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన వివరాలను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వెల్లడించనుంది. ఇప్పటివరకూ భారతీయ సినిమా తెరపై రాని సరి కొత్త కథాంశంతో ఈ సిరీస్‌ను తీయబోతున్నట్లు సినీ వర్గాలు చెబుతు న్నాయి. సిరీస్ చూస్తున్న ప్రేక్ష కుడిని మరో సరికొత్త ఊహా ప్రపంచంలోకి తీసుకెళ్తుందట. మోసం, నమ్మకద్రోహం, ప్రేమ, త్యాగం ఇలా అన్ని అంశాలను మేళవించిన కథతో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. తొలుత దీన్ని సినిమాగా తీయాలను కున్నా, తెరపై ఆవిష్కరించే అంశాలు ఎక్కువగా ఉండటంతో వెబ్‌సిరీ స్‌గా మలిచారు. ఆదిత్యరాయ్ కపూర్‌కు ఇది రెండో వెబ్‌సిరీస్ ఆయన నటించిన 'ది నైట్ మేనేజర్' డిస్నీ?హాట్‌స్టార్ వేదికగా మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఇక సమంత రాజ్ డీకే దర్శకత్వంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో నటిస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సిరీస్ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకొంటోంది. వామీ గబ్బీకి ఇది ఐదో వెబ్‌సిరీస్. రాజ్ అండ్ డీకేల విషయానికొస్తే నెట్‌ఫ్లిక్స్ కోసం వాళ్లు చేసిన 'గన్స్ అండ్ గులాబ్స్' పర్వాలేదనిపించింది. ప్రస్తుతం 'ఫ్యామిలీమెన్ 3' చేస్తు న్నారు. ఇది అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.

# వైవిధ్యంగా' క 'మూవీ నిర్మాణం



కిరణ్ అబ్బవరం నటించిన 'క' సినిమా నుండి కొన్ని రోజుల క్రితం టీజర్ విడుదలైంది. ఆసక్తికరంగా వున్న ఈ టీజర్ చూశాక, సినిమా వైవిధ్యంగా ఉంటుందని తెలుస్తోంది. సుజిత్, సందీప్‌లు ఇద్దరూ ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. సాయంత్రం మూడు గంటలు అవగానే ఆ గ్రామంలో చీకట్లు ముసురుకోవటం టీజర్ లో చూసాం. అలాగే కిరణ్ అబ్బవరం ఇందులో పోస్ట్ మేన్ గా కనిపిస్తాడు. ఒక వైవిధ్యమైన లుక్స్ తో ఈ సినిమా అతను వుండబోతున్నట్టుగా అర్థం అవుతోంది. అయితే ఈ టీజర్ లోనే ఒక డాగ్ ని కూడా చూస్తాము. ఆ డాగ్ సినిమాలో ఒక భాగం అని చెపుతున్నాడు కిరణ్ అబ్బవరం. మామూలుగా అయితే సినిమాలో కుక్కలు కావాలంటే ట్రైనింగ్ పొందిన డాగ్స్ ని తీసుకువస్తూ వుంటారు. కానీ ఈ సినిమాలో నటించిన డాగ్ మాత్రం అలా వచ్చింది కాదు. 'అది ఒక స్ట్రీట్ డాగ్, దాన్ని తెచ్చి సుమారు 8 నెలలు నేనే ట్రైనింగ్ ఇచ్చాను. నా దగ్గర ఉండేట్టు చేసుకున్నాను, ఆ తరువాత కొన్ని నెలలు దానికి సరైన ఆహారం అది ఇచ్చి నా దగ్గర అది పూర్తిగా మచ్చిక అయ్యాక, పూర్తి ట్రైనింగ్ ఇచ్చి అప్పుడు సినిమా చిత్రీకరణ కోసం దానితో పని చేశాం,' అని చెప్పారు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతం ఈ డాగ్ కిరణ్ అబ్బవరం ఇంట్లో వుంది. ఈ సినిమాలో సెకండ్ హైయెస్ట్ పైడ్ యాక్టర్ ఎవరైనా వున్నారు అంటే అది ఈ డాగ్ మాత్రమే అని సరదాగా చిత్ర యూనిట్ సభ్యులు అనుకుంటూ వుంటారు. ఎందుకంటే స్ట్రీట్ డాగ్ అయినా, దానికి మంచి ఆహారం, దాని బాగోగులు చూసేందుకు గాను చాలా ఖర్చు పెట్టినట్టుగా తెలుస్తోంది. ఆ డాగ్ రోజూ మాంసాహారం లేకపోతే ముద్ద ముట్టదు అని తెలిసింది. అందుకని ఈ డాగ్ సెకండ్ హైయెస్ట్ పెయిడ్ యాక్టర్ ఈ సినిమాలో అని అంటూ వుంటారు చిత్ర యూనిట్. సినిమాలో ఈ డాగ్ ఒక ప్రముఖ పాత్ర పోషిస్తుంది అని కూడా తెలిసింది.

# నాని సరిపోదా శనివారంపై ఉత్కంఠ



స్టార్ హీరో నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం'. నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బ్జడెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే నేడు ఎస్‌జే సూర్య పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. స్పెషల్ వీడియో విడుదల చేశారు. అప్పట్లో నరకాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడు. అతడు ప్రజల్ని బాగా హింసించేవాడు. అందుకే వాడిని వధించడానికి శ్రీ కృష్ణు డు సత్యభామతో కలిసి వెళతాడు. అంటూ హ్యాపి బర్త్ డే సర్ అంటూ విషెస్ తెలిపారు. ఇక ఈ సినిమాలో ఎస్‌జే సూర్య ఓ క్రూరమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. తన అరాచకాల్ని హీరో(నాని) హీరోయిన్‌తో కలిసి ఎలా ఎదిరించాడన్నది సినిమా కాన్సెప్ట్. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయికుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక 'అంటే సుందరానికి' సినిమా తర్వాత నాని – వివేక్ కాంబో రిపీట్ అవుతుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741